అనుదినం... జనస్వరం


www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 01-06-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 10 సంచిక: 152 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల: 6.50

పాలన వదిలి.. ధ్యానం



మోడీ జీ.. దేశం సంగతేంటీ?

ఏడు దశల లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. ఎన్నికల ప్రచారపర్వంలో తలమునకలైన బీజేపీ, కాంగ్రెస్ సహా ప్రధానపార్టీల నాయకులు ఇప్పుడు ఎవరికి తోచిన విధంగా వారు ఉపశమనం పొందుతున్నారు. ప్రధాని మోడీ మాత్రం కన్యాకుమారిలో ఏకాంత ధ్యానం చేయటానికి వెళ్లారు. తన పదేండ్ల పదవీ కాలంలో ఎన్నికల ప్రచారంలో ఆయన రికార్డు సమయాన్ని వెచ్చించారనీ, భద్రతా కారణాల దృష్ట్యా ప్రభుత్వ ధనం కూడా విపరీతంగా ఖర్చైందన్న విమర్శలూ వచ్చాయి. అంతేకాదు, ప్రభుత్వ వ్యవహారాలపై శ్రద్ధ చూపటం లేదనే వాదనలూ వచ్చాయి. అయితే, ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి. దీంతో, కన్యాకుమారిలోని వివేకానంద శిలా స్మారకం వద్ద "ధ్యానం చేయటానికి" వెళ్లాలని మోడీ నిర్ణయించుకోవటం చర్చనీయాంశంగా మారింది. ప్రధానిగా ఆయన బాధ్యతలు ఎవరు చూస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

అత్యవసర పరిస్థితుల్లో దేశ వ్యవహారాలు చూసేదెవరు?

బాధ్యతలను చూడటానికి తాత్కాలికంగా ఓ మంత్రి పేరు సూచించని పీఎంఓ

యూఎస్ పర్యటనకు ప్రధాని వెళ్లినపుడు రాజ్‌నాథ్‌సింగ్‌కు బాధ్యతలు

ఇన్‌చార్జిని నియమించకపోవటం బాధ్యతారాహిత్యం

ప్రధాని వ్యవహార శైలిపై విమర్శల వెల్లువ

న్యూఢిల్లీ: మోడీ ధ్యాన ముద్రలో వెళ్లడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జులై 6, 2022న జారీ చేసిన మంత్రి మండలి జాబితా ప్రకారం.. సీనియారిటీ పరంగా ప్రధాని తర్వాత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముందు స్థానంలో ఉన్నారు. మోడీ ధ్యానం చేస్తున్నందున ఆయన తన విధులను నిర్వర్తించలేకపోతే, రాజ్‌నాథ్‌సింగ్ బాధ్యత వహించాలి. ఇప్పటి వరకూ మోడీ..ఉప ప్రధానిగా ఎవరినీ నియమించలేదు. తన మొదటి దఫా పాలనలో 2014 సెప్టెంబరులో యూఎస్‌లో పర్యటించినప్పుడు.. అప్పుడు హోం మంత్రిగా ఉన్న రాజ్‌నాథ్ సింగ్‌ను "అత్యవసర ప్రభుత్వ వ్యవహారాలను" నిర్వహించటానికి మోడీ అధికారికంగా నియమించారు. ఈ మేరకు ఒక నోట్ కూడా విడుదలైంది. అయితే, మోడీ తన రెండు రోజుల (45 గంటల నిడివి) ధ్యానం కోసం బయలుదేరిన రోజు మే 30న ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) నుంచి ఎటువంటి పత్రికా ప్రకటనా వెలువడకపోవటం గమనార్హం. ప్రధాని బాధ్యతలు చూడటానికి ఇన్‌చార్జిగా ఎవరినీ నియమించకపోవటం పట్ల మాజీ ఉన్నతాధికారులు సైతం మోడీ తీరును తప్పుబడుతున్నారు.ఓ మాజీ ...13లో

వివేకానంద ప్రసంగం తెలుసా ?



మోడీని ప్రశ్నించిన ఏచూరి

న్యూఢిల్లీ : స్వామి వివేకానంద చికాగో ప్రసంగపు ముగింపు మాటలు ప్రధాని మోడీకి తెలుసా అని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రశ్నించారు. తమ స్వంత మతమే ప్రత్యేకించి మనుగడ సాగించాలని కలలు కనే వారిని చూసి తాను జాలి పడతానని స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 1893 సెప్టెంబరు 11-17 మధ్య చికాగోలో జరిగిన ప్రపంచ మతాల మహా సమ్మేళనంలో వివేకానంద చారిత్రక ప్రసంగం చేశారు. ప్రఖ్యాతి చెందిన ఆయన ప్రసంగంలోని ఒక కొటేషన్‌ను ఆ పోస్ట్‌లో ఏచూరి పంచుకున్నారు. "తమ మతం ప్రత్యేకంగా మనుగడ సాగించాలని, ఇతరుల మతాలు నాశనమై పోవాలని ఎవరైనా కలలు కన్నట్లైతే నేను వారిని చూసి జాలి పడతా. ప్రతిఘటన ఎదురైనప్పటికీ 'ఘర్షణ కాదు సాయపడాలి', సమీకరణ కావాలి, విధ్వంసం కాదు, శాంతి సామరస్యతలు కావాలి, కలహాలు కాదు." అని ప్రతి మతం బ్యానర్‌పై త్వరలో రాయబడుతుందని ఆ వ్యక్తికి చూపిస్తా" అని వివేకానంద ఆనాటి ప్రసంగంలో పేర్కొన్నారు.

ఇందులో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మోడీ ఇతర బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, వివేదానందుడి స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయని విమర్శించారు.

మీ ఇంట్లో చేయండి..

మోడీ ధ్యానంపై మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు




'దేవుడిపై నమ్మకం ఉంటే ధ్యానం మీ ఇంట్లో చేయండి' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ సుదీర్ఘ ధ్యానం చేసేందుకు కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో ...13లో

మోడీ ధ్యానంపై భిన్న వాదనలు

ప్రధాని మోడీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద చేపట్టిన 45గంటల ధ్యానంపై రామకృష్ణ మిషన్ అనుబంధ విద్యా సంస్థలు, విద్యావేత్తల మధ్య భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చవకబారు ఎత్తుగడ అంటూ కొంతమంది మోడీని విమర్శిస్తుండగా, మరికొంతమంది ఇటువంటి దానికి సంకల్ప బలం అవసరమని వాదిస్తూ మోడీని సమర్థిస్తున్నారు. స్వామి వివేకానంద 1897లో స్థాపించిన రామకృష్ణ మిషన్ అనుబంధ సంస్థల విద్యావేత్తలు ఈ విషయమై చీలిపోయారు.

మీడియా దృష్టిని ఆకర్షించేందుకే..

మోడీ మౌన ముద్రపై శత్రుఘ్న సిన్హా



మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల అనంతరం కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తున్నారని సీనియర్ నటుడు, అసన్‌సోల్ టీఎంసీ అభ్యర్థి శత్రుఘ్న సిన్హా అన్నారు. గతంలో 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనూ ఆయన కేదార్‌నాథ్ వెళ్లారని గుర్తుచేశారు. ఈ ...13లో

నేడే తుది సార్వత్రిక సమరం

ఎనిమిది రాష్ట్రాల్లో 57 లోక్‌సభ స్థానాలు

ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలు

బరిలో 904 మంది అభ్యర్థులు

10.06 కోట్ల ఓటర్లు..

1.09 లక్షల పోలింగ్ కేంద్రాలు



...11లో

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల చివరి (ఏడో) దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 57 లోక్‌సభ స్థానాలకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అలాగే ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకూ పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 10.06 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1.09 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 57 లోక్‌సభ స్థానాల్లో 41 జనరల్, 3 ఎస్టీ, 13 ఎస్సీ స్థానాలు ఉన్నాయి. ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలలో 27 జనరల్, 6 ఎస్టీ, 9 ఎస్సీ స్థానాలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 10.06 కోట్ల మంది ఓటర్లుండగా, అందులో 5.24 కోట్ల మంది పురుషులు, 4.82 కోట్ల మహిళల ఓటర్లు, 3,574 మంది ట్రాన్స్ జండర్ ఓటర్లు ఉన్నారు. 1.09 లక్షల పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 10.9 లక్షల పోలింగ్ అధికారులు బాధ్యతలు ...13లో

రూ.1,100 కోట్లు సీజ్

గత ఎన్నికలతో పోల్చితే 182 శాతం అధికం





నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్ (ఏడో దశ) రేపటితో ముగియనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి మే 30 వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఐటీ సోదాల్లో రూ.1,100 కోట్లను ఐటీ (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్) శాఖ సీజ్ చేసింది. భారీ మొత్తంలో బంగారాన్ని కూడా అధికారులు సీజ్ చేశారు. అయితే గత లోక్‌సభ (2019) ఎన్నికల్లో ఐటీ శాఖ రూ.390 కోట్ల నగదును సీజ్ చేసింది. 2019 ఎన్నికలతో పోల్చితే ఈ ఏడాది 2024 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు విలువ దాదాపు 182 శాతం అధికమని అధికారులు చెప్పారు.కాగా, మార్చి 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఐటీ శాఖ అధికారులు అన్ని రాష్ట్రాల్లోనూ సోదాలు, తనిఖీలు చేశారు. నగదు, ఆభరణాల స్వాధీనంలో ఢిల్లీ, కర్ణాటక అగ్రస్థానంలో నిలిచాయి. ఒక్కో రాష్ట్రం రూ.200 కోట్లకుపైగా జప్తు చేసింది. రూ.150 కోట్లతో తమిళనాడు రెండో అత్యధిక జప్తు చేసిన రాష్ట్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో కలిపి దాదాపు రూ.వంద కోట్ల వరకు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఎంసీసీని అమలు చేసింది. నగదు, మద్యం, ఉచితాలు, డ్రగ్స్, ఆభరణాలు, ఓటర్లను మభ్యపెట్టే ఇతర వస్తువుల అక్రమ తరలింపును నిరోధించేందుకు కేంద్ర యంత్రాంగం అప్రమత్తమైంది.

ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు

ఆరు రోజులు సిట్ కస్టడీకి



బెంగళూరు : మహిళలపై అఘాయిత్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను ఆరు రోజుల పాటు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కస్టడీకి అప్పగిస్తూ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం తెల్లవారు జామున జర్మనీలోని మ్యునిచ్ నగరం నుంచి బెంగళూరుకు చేరుకున్న ఆయనను సిట్ మహిళా బృందం అదుపులోకి తీసుకుని నగరంలోని సీఐడీ ప్రధాన కార్యాలయానికి తరలించింది. తర్వాత బెంగళూరులోని బౌరింగ్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయ స్థానం ముందు హాజరుపరిచారు. మాజీ ప్రధాని దేవగౌడ మనుమడు, హసన్ నుండి పోటీ చేస్తున్న బీజేపీ-జేడీఎస్ కూటమి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ (33) అనేకమంది మహిళలపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడ్డాడని ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు ఆయనపై మూడు లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి.

హసన్‌లో పోలింగ్ ముగిసిన వెంటనే ఏప్రిల్ 27న ప్రజ్వల్ జర్మనీ వెళ్లిపోయారు. తర్వాత సీబీఐ ద్వారా సిట్ అభ్యర్థించడంతో ఆయన ఆచూకీ తెలియచేయాలని కోరుతూ ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు జారీ చేసింది. కాగా తనపై వస్తున్న ఆరోపణలు, నమోదైన కేసుల వెనుక రాజకీయ కుట్ర వుందని ప్రజ్వల్ ఆరోపించారు. తాను డిప్రెషన్‌లోకి వెళ్ళినట్లు ఈ వారం ఒక వీడియో ప్రకటన జారీ చేశారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు వున్న సెషన్స్ కోర్టులో 29న ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై అభ్యంతరాలు ఏమైనా వుంటనే తెలియచేయాల్సిందిగా సిట్‌కు సెషన్స్ కోర్టు నోటీసులు జారీ చేసింది.

నియంతృత్వం నుంచి రక్షించేందుకే జైలుకెళ్తున్నా



నేటితో ముగియనున్న కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ గడువు

2న తీహార్ జైలులో లొంగిపోనున్న ఢిల్లీ సీఎం

వివరాలు 3లో



ఆర్చ్ బిషప్ తుమ్మబాలకు నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఖజానాకు లక్ష కిలోల పసిడి

బ్రిటన్ నుంచి భారత్‌కు ఆర్‌బిఐలో జమ

1991 తర్వాత ఇంత భారీ స్థాయిలో తరలించడం ఇదే తొలిసారి



ముంబయి : బ్రిటన్ నుంచి దాదాపు 100 టన్నుల (లక్ష కిలోల) బంగారాన్ని భారత్‌లోని ఆర్‌బీఐ ఖజానాకు తరలించారు. ఆర్‌బీఐ వద్ద ఉన్న బంగారం నిల్వల్లో సగానికి పైగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉన్నాయి. దేశీయంగా ముంబయి మింట్ రోడ్డు సహా నాగ్‌పూర్‌లోని పాత కార్యాలయాల్లో ఆర్‌బీఐ బంగారాన్ని నిల్వ చేస్తుంది. కాగా.. 1991 తర్వాత ఇంత భారీ స్థాయిలో పసిడిని తరలించడం ఇదే తొలిసారి. పటిష్ఠ భద్రతతో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ...13లో

ఇజ్రాయిల్ దారుణాలను వ్యతిరేకిద్దాం

నేడు హైదరాబాద్‌లో వామపక్షాల నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇజ్రాయిల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై అత్యంత అమానుషమైన రీతిలో దాడులను కొనసాగిస్తున్నదని వామపక్ష పార్టీలు విమర్శించాయి. ఈ దారుణాలను నిరసిస్తూ శనివారం ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లోని ఆర్టీసీ ...13లో

బడిబాటను ప్రారంభించనున్న సీఎం?

షెడ్యూల్‌ను సవరించనున్న విద్యాశాఖ

6 తర్వాత నిర్వహించే అవకాశం 13లో

ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరిన ప్రతిపాదనలు : రేవంత్‌రెడ్డి ఆమోదించగానే అధికారికంగా వెల్లడి

పెండింగ్...పెండింగ్...

వైద్యారోగ్యశాఖలో వేతనాల గోస 20 వేల మందికి రెండు నుంచి ఆరునెలలుగా బంద్

తగ్గని పనుల భారం

సమయానికి అందని వేతనాలు

ఇబ్బందుల్లో కుటుంబాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా...మరోవైపు వైద్యారోగ్యశాఖలో దాదాపు 20 వేల మందికిపైగా సిబ్బంది రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో ఆ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారు. ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను పదే పదే కలుస్తూ తమ గోడు వెళ్లబోసు కుంటున్నారు. కరోనా సమయంలో వారి సేవలను గుర్తించి అధికారులు చప్పట్లు కొట్టించారు. పూలవర్షం కురిపించారు. ప్రత్యక్ష దేవుళ్లు, దేవతలంటూ పొగడ్తలతో ముంచెత్తారు. కాలం గడిచింది. ఇప్పుడు రోజు రోజుకు వారికి కేటాయిస్తున్న పనిభారం పెరుగుతోంది. అదే సమయంలో ఏ నెలకానెల జీతం చెల్లించకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.

వైద్యారోగ్యశాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ (నేషనల్ హెల్త్ మిషన్) కీలకంగా ఉన్నది. దీని ద్వారా రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తాధ్వర్యంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. నాలుగో తరగతి సిబ్బంది, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, డాక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, జిల్లా కేంద్రాలు , రాష్ట్ర కేంద్రంలోని ప్రధాన కార్యాలయాల్లో పనిచేసే అన్ని క్యాడర్ల ఉద్యోగులు కలిపి దాదాపు 17 వేల మంది ఉన్నారు. గత రెండు నెలలుగా వీరికి చెల్లించాల్సిన వేతనాలు బకాయి పెట్టారు. 104 ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇందులో డ్రైవర్లు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, వాచ్ మెన్‌లు 1,156 మంది పని చేస్తున్నారు. వీరికి ఆరు నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సబ్ సెంటర్లలో 854 మంది యూరోపియన్ ఏఎన్ఎంలు సేవలందిస్తున్నారు. వీరికి 4 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆరోగ్యశ్రీకి సంబంధించి రోగులకు సేవలందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య మిత్రలను నియమించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో కలిపి మొత్తం వెయ్యి మంది ఆరోగ్య మిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. వీరికీ రెండు నెలలుగా జీతాలు అందటం లేదు. జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో పని చేస్తున్న వారికి సైతం మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని గతంలో ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఉద్యోగులకు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ తదితర రూపాల్లో చాలీచాలనీ జీతాలను చెల్లిస్తుండడం గమనార్హం. వాటితో ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, ...5లో

నిప్పుల వర్షం

వడగాల్పులతో పిట్టల్లారాలుతున్న జనం

బీహార్‌లో 10 మంది పోలింగ్ సిబ్బందితో సహా 14 మంది మృతి

జార్ఖండ్‌లో నలుగురి మృతి, 1,300 మందికిపైగా ఆస్పత్రుల్లో చేరిక

ఉత్తరప్రదేశ్‌లో రెండు రోజుల్లో 166 మంది మృతి, కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు



న్యూఢిల్లీ : దేశంలో నిప్పుల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా గత వారం రోజుల నుంచి ఉత్తరభారతంలో 50 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాల్పులకు జనం పిట్టల్లారాలుతున్నారు. బీహార్‌లో శుక్రవారం మధ్యాహ్నానికి గత 24 గంటల్లో 14 మంది మృతి చెందారు. వీరిలో 10 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. ఈ విషయాన్ని బీహార్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. భోజ్‌పూర్‌లో అధిక మరణాలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ ఐదుగురు ఎన్నికల సిబ్బంది మరణించారు. రోహతస్‌లో ముగ్గురు ఎన్నికల సిబ్బంది మరణించారు. కైమూర్, ఔరంగాబాద్ జిల్లాల్లో ఒకొక్కరు మృతి చెందారు. మరో నలుగురు బీహార్‌లోని వివిధ ప్రాంతాల్లో మరణించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బక్సర్‌లో అత్యధికంగా 47.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జూన్ 8 వరకూ అన్ని పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించారు. బీహార్‌లో శనివారం చివరి దశలో భాగంగా 8 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జార్ఖండ్‌లోనూ భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో వడదెబ్బ శుక్రవారం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నలుగురు మృతి చెందారు. 1,326 మంది వివిధ ఆస్పత్రుల్లో చేరారు. పాలములో ముగ్గురు, జంషెడ్‌పూర్‌లో ...13లో

రాష్ట్రంలో రెండు రోజులు మోస్తరు వర్షాలు

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ
- పగటి పూట తగ్గని ఎండలు
- అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నైరుతి రుతు పవనాలు కేరళలో చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాగల రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికి పగటి పూట ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండలకు ఉక్కపోత తీవ్రంగా ఉండటంతలో ప్రజలు మధ్యాహ్నం బయటకెళ్లేందుకు భయపడుతున్నారు. శుక్రవారం నల్లగొండ, కొత్తగూడెం, జగిత్యాలలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. వచ్చే రెండు రోజులు పగటి పూట ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

రాష్ట్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

45.6 డిగ్రీలు నమోదైన ప్రాంతాలు
1).నల్లగొండ, 2).కొత్తగూడెం, 3) జగిత్యాల
45.5 డిగ్రీలు నమోదైన ప్రాంతాలు
1).చిట్యాల, 2) చిగురుమామిడి, 3) జమ్మికుంట, 4).నకిరెకల్ 5).కాగజ్‌నగర్,
45.4 డిగ్రీలు నమోదైన ప్రాంతాలు
1). దర్మారం, 2) కామారెడ్డిగూడెం, 3).ఆసిఫాబాద్ 4).మంచిర్యాల,
45.3 డిగ్రీలు నమోదైన ప్రాంతాలు
1).భద్రాచలం, 2). చెన్నూర్, 3). అంతర్గాం, 4).కొణిజెర్ల, 5). కర్కగూడెం.

గొర్రెల స్కామ్ కేసులో...

పశు సంవర్ధకశాఖ సీఈఓ, ఓఎస్డీల అరెస్ట్

- మాజీ మంత్రి తలసాని వద్ద ఓఎస్డీగా పని చేసిన కల్యాణ్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెలుగు చూసిన కోట్ల రూపాయల గొర్రెల స్కామ్ కేసులో మరో ఇద్దరు అధికారులను ఏసీబీ శుక్రవారం అరెస్ట్ చేసింది. అరెస్టయినవారిలో పశుసంవర్ధక శాఖకు చెందిన సీఈఓ రామచందర్, అప్పటి ఈ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్ద ఓఎస్డీగా పని చేసిన కల్యాణ్‌లు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను ఆర్థికంగా పరిపుష్టం చేయటానికి వారికి భారీ సబ్సిడీతో గొర్రెల పెంపకం పథకాన్ని అమలు చేసింది.

అయితే, ఈ స్కీంలో అసలు లబ్ధిదారులకు బదులు బినామీలు భారీ మొత్తంలో లబ్ధి పొందేలా కోట్ల రూపాయల స్కామ్ చోటు చేసుకున్న వైనం గతేడాది నవంబర్‌లో వెలుగు చూసింది. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఆ సమయంలోనే నలుగురు పశుసంవర్ధక శాఖకు చెందిన అధికారులను అరెస్ట్ చేశారు. ఈ దర్యాప్తును ముందుకు కొనసాగించిన ఏసీబీ.. ఈ కేసులో ఇదే శాఖకు చెందిన సీఈఓ రాంచందర్, కల్యాణ్‌ల పాత్ర కూడా ఉన్నట్టు తెలిసింది. దాదాపు రూ.2 కోట్లకు పైగా జరిగిన స్కామ్‌లో వీరిద్దరి పాత్ర కూడా ఉన్నట్టు తేల్చి ఏసీబీ అధికారులు.. కేసులో నిందితులుగా పేర్కొంటూ అరెస్ట్ చేశారు. వీరిద్దరిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నదని ఏసీబీ డైరెక్టర్ జనరల్ సి.వి ఆనంద్ తెలిపారు.

కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక

- సానుకూలంగా స్పందన : ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు ఆహ్వానించినట్టు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ చెప్పారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో శుక్రవారం ఆయన్ను కలిసి ఆహ్వాన పత్రికతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసిన లేఖను కూడా అందజేసినట్టు పేర్కొన్నారు. మాజీ సీఎంగా, ప్రతిపక్ష నేతగా ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరామన్నారు. తమ ఆహ్వానానికి కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్టు వేణుగోపాల్ చెప్పారు.



మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- టీడీఎఫ్ అధ్యక్షురాలు వాణి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వనితా చేయూత ప్రాజెక్టులో గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో మహిళా శక్తి సంఘా లకు తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్(టీడీఎఫ్) ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్టు టీడీఎఫ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత సంఘాలకు ఇవ్వటంతో, వాటి విజ్ఞప్తి మేరకు వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా టీడీఎఫ్ జాతీయ అధ్యక్షులు మట్టా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాలు వారికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడితో పాటు వీఓఏ సుజాత, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పద్మ,కో ఆర్డినేటర్ సుధాకర్, భీమయ్య, అనంతయ్య, అశోక్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎవరిది పై చేయి!

- విమర్శలు.. ప్రతివిమర్శలు
- ఎన్నికల సంగ్రామంలో పార్టీల ప్రచారాల తీరు
- ఓటర్లను ఆకట్టుకోవటానికి అనేక పాట్లు
- ఆరు దశల్లో పలు అంశాల కేంద్రంగా చర్చలు
- ఇందులో రామమందిరం నుంచి అంబానీ-అదానీ వరకు
- తుది అంకానికి ఎన్నికల పండుగ
- నేడు ఏడో దశ.. 57 సీట్లకు పోలింగ్
- ఇక అందరి కండ్లూ జూన్ 4 మీదే!

భారత్‌లో లోక్‌సభ ఎన్నికల సంగ్రామానికి కౌంట్‌డౌన్ షురూ అయ్యింది. శనివారం జరగనున్న ఓటింగ్‌కు కేవలం 57 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల పైనే అందరి చూపు ఉన్నది. అయితే, ఇప్పటి వరకు ఆరు దశల్లో జరిగిన ఎన్నికల్లో గెలవటం కోసం పార్టీలు అనేక వ్యూహాలతో ముందు కెళ్లాయి. ఇందులో పార్టీల విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, దూషణలు... ఉన్నాయి. మోడీ 172 ప్రచార సభలు నిర్వహిస్తే రాహుల్ గాంధీ 107 సభలు, ర్యాలీలకు హాజరయ్యారు. ఈ రెండు పార్టీల వారీగా ప్రచార తీరును పరిశీలిస్తే...ముఖ్యంగా, కుటుంబ పాలన, హిందూ-ముస్లిం విభజన, రామ మందిరం, అంబానీ- అదానీ వంటి వ్యాపార దిగ్గజాల ప్రభావం నుంచి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నాయకులు తమ ప్రయత్నంలో తీవ్ర ప్రచారం చేశారు.



న్యూఢిల్లీ : భారత్‌లో లోక్‌సభ ఎన్నికల సంగ్రామానికి కౌంట్‌డౌన్ షురూ అయ్యింది. శనివారం జరగనున్న ఓటింగ్‌కు కేవలం 57 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల పైనే అందరి చూపు ఉన్నది. అయితే, ఇప్పటి వరకు ఆరు దశల్లో జరిగిన ఎన్నికల్లో గెలవటం కోసం పార్టీలు అనేక వ్యూహాలతో ముందుకెళ్లాయి. ఇందులో పార్టీల విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, దూషణలు... ఉన్నాయి. మోడీ 172 ప్రచార సభలు నిర్వహిస్తే రాహుల్ గాంధీ 107 సభలు, ర్యాలీలకు హాజరయ్యారు. ఈ రెండు పార్టీల వారీగా ప్రచార తీరును పరిశీలిస్తే...ముఖ్యంగా, కుటుంబ పాలన, హిందూ-ముస్లిం విభజన, రామమందిరం, అంబానీ-అదానీ వంటి వ్యాపార దిగ్గజాల ప్రభావం నుంచి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నాయకులు తమ ప్రయత్నంలో తీవ్ర ప్రచారం చేశారు.

మూడోసారి గెలుస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ.. గత పదేండ్లు కేవలం ట్రైలర్ మాత్రమేనని, ఇంకా మరింత రావాల్సి ఉన్నదని ప్రధాని మోడీ ఒక కార్యక్రమంలో తెలిపారు. గత రెండు పర్యాయాలు తాము సాధించిన విజయాలను మోడీ ప్రచారం చేసుకున్నారు. తన ప్రసంగాల్లో రామమందిర ప్రతిష్ఠ, ఆర్టికల్ 370 రద్దు, ఉజ్వల పథకాన్ని ప్రవేశపెట్టడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఈసీ నోటీసులు

ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. మతపరమైన ప్రసంగాలు చేయవద్దని బీజేపీ స్టార్ క్యాంపెయినర్లను ఈసీ ఆదేశించింది. అలాగే, రాజ్యాంగాన్ని రద్దు చేయవచ్చని చెప్పటం మానుకోవాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను కోరింది.

లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభంలో, బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లు రావటమే లక్ష్యంగా మోడీ "చార్ సౌ పార్" నినాదాన్ని ప్రతీసారి వినిపించారు. అయితే, కాంగ్రెస్ దానిని తీవ్రంగా వ్యతిరేకించింది. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని భావిస్తున్నదని ఆరోపించింది. ఇక కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న వారసత్వ పన్ను అంశాన్ని మోడీ ఆయుధంగా వాడుకున్నారు.

రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ముస్లింలను ఉద్దేశించి..'చొరబాటుదారులు' అనే పదాన్ని ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపించింది. అలాగే, హిందూ మహిళల నగలను కాంగ్రెస్ తీసుకెళ్తుందని తన ప్రచారంలో మోడీ వినిపించారు. అయితే, ముస్లిలంను ఎక్కువ మంది పిల్లలు కనేవారిగా, చొరబాటుదారులుగా వర్ణించారన్న మోడీ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. అయితే, మోడీ తన వ్యాఖ్యలపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. తాను హిందూ ముస్లిం రాజకీయాలు చేయననీ, అలా చేస్తే ప్రజాజీవితానికి అనర్హుడనవుతానని తన వివాదాస్పద వ్యాఖ్యల నష్టాన్ని తగ్గించుకునే ప్రయత్నాన్ని మోడీ చేశాడు.

ఇక ఎలక్టోరల్ బాండ్లపై ప్రతిపక్షాలు బీజేపీని తీవ్రంగా విమర్శించాయి. మరోపక్క, రాహుల్ గాంధీని కాంగ్రెస్ షెహజాదా (యువరాజు)గా అభివర్ణించిన మోడీ.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి అంబానీ, అదానీలపై విమర్శలు చేయడం మానేశారని ఆరోపించారు. ఈ ఇద్దరు పారిశ్రామికవేత్తల నుంచి పార్టీకి ఎంత ముట్టిందో ప్రకటించాలని రాహుల్ గాంధీని మోడీ కోరారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాలు స్థిరపడటం, రాష్ట్రంలోని జనాభాను మార్చటానికి ప్రయత్నించటం చేశారని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని మోడీ విమర్శించాడు. లోక్‌సభ ఎన్నికల ఐదో దశకు ముందు పశ్చిమ బెంగాల్‌లో మోడీ మాట్లాడుతూ.. "పశ్చిమ బెంగాల్ సీఎం.. ముస్లిం ఛాందసవాదుల ఒత్తిడితో ఓట్లు పొందటానికి మా సాధువులు, సంస్థల పరువు తీస్తున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు" అని అన్నారు. భారత్ సేవాశ్రమ్ సంఘ, రామకృష్ణ మిషన్, ఇస్కాన్‌పై బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.

బీజేపీపై ప్రతిపక్షాల విమర్శల వెల్లువ

'ఇండియా' బ్లాక్ ప్రధానంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల ఆదాయం, మైనారిటీ సమస్యలు, ఎన్నికల బాండ్లపై బీజేపీని తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టో న్యాయ పత్రంలో పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) కోసం చట్టపరమైన హామీ, ప్రయివేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లతో పాటుగా అగ్నివీర్ పథకాన్ని రద్దు చేయటం, ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీల కోటాపై 50 శాతం పరిమితిని ఎత్తివేయటం వంటి వాగ్దానాలను చేసింది. ఆర్థిక సర్వేతో పాటు కుల గణన కూడా నిర్వహిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేదలకు ప్రతి నెలా ఉచిత రేషన్ ఇస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ పేద మహిళల బ్యాంకు ఖాతాలలో ప్రతి నెలా రూ.8,000 జమ చేస్తానని హామీ ఇచ్చారు. సీఏఏ అంశంపై మౌనం వహించటంపై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం.. లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్లమెంటు మొదటి సెషన్‌లో సీఏఏ రద్దు చేయబడుతుందన్నారు.

ఇక లక్నోలో ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీ కాంగ్రెస్ తప్పులు చేసిందని ఒప్పుకున్నారు. అయితే, తన రాజకీయాలను మార్చుకోవాల్సిన అవసరం ఉన్నదని అంగీకరించారు. అంతకు ముందు, కర్నాటకలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్ గాంధీ.. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో మోడీపై దాడి చేశారు. "ఎలక్టోరల్ బాండ్లను సమర్థించినప్పుడు ప్రధాని మోడీ చేతులు వణుకుతున్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం" అని అన్నారు.

ఆరు దశల పోలింగ్ సరళి ఇలా..

ఎన్నికల సంఘం (ఈసీ) డేటా ప్రకారం.. ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 65.63 శాతం ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో జరిగిన తొలి దశ పోలింగ్‌లో దాదాపు 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో విడతలో 88 స్థానాలకు ఓటు వేయగా, 66.71 శాతం ఓటింగ్ నమోదైంది. మూడో దశ (93 స్థానాలు)లో 65.58 శాతం పోలింగ్, మే 13న జరిగిన నాలుగో దశ (96 సీట్లు)లో 67.25 శాతం ఓటింగ్ రికార్డైంది. మే 20న జరిగిన ఐదో దశలో 62.15 శాతం, మే 25న 58 నియోజకవర్గాల్లో జరిగిన ఆరో విడత పోలింగ్‌లో 61.01 శాతం ఓటింగ్ నమోదైంది.

బెయిల్‌పై వచ్చి బీజేపీని ప్రశ్నించిన కేజ్రీవాల్

మార్చి 21న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అర్ధరాత్రి అరెస్టు చేయటంతో ఆప్‌కు ఎదురుదెబ్బ తగిలినప్పటికీ.. ఆప్ అధినేత మధ్యంతర బెయిల్‌పై విడుదల కావటంతో ప్రచారానికి కొత్త ఊపు వచ్చింది. అప్పటి నుంచి కేజ్రీవాల్ కఠినమైన ప్రచారానికి నాయకత్వం వహించి, మోడీపై విమర్శల దాడికి దిగారు. "ఆయన (మోడీ) వచ్చే సెప్టెంబర్‌లో 75 ఏండ్లు పూర్తి చేసుకుంటున్నారు. 75 ఏండ్లు నిండిన వారు పదవీ విరమణ చేయాల్సిందేనని బీజేపీలో రూల్ చేసింది ఆయనే. ఆయన వచ్చే ఏడాది పదవీ విరమణ చేయాల్సి ఉన్నది. 'మీ ప్రధాని ఎవరు?' అని నేను బీజేపీని అడుగుతున్నాను" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. జేఎంఎం నాయకుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేయటంతో ఇండియా బ్లాక్ రాజకీయంగా ఎదురు దెబ్బలను చూసిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఇక టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. తమ పార్టీ ఇండియా బ్లాక్‌కు బయటి నుంచి మద్దతిస్తుందనీ, అయితే ఆ సంకీర్ణం తన ఆలోచనని, దానిలో తాను చాలా భాగమని తన వైఖరిని మార్చుకున్నారు.

నియంతృత్వం నుంచి రక్షించేందుకే జైలుకెళ్తున్నా

- నేటితో ముగియనున్న కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ గడువు
- 2న తీహార్ జైలులో లొంగిపోనున్న ఢిల్లీ సీఎం

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు నేటి (శనివారం)తో ముగియనుంది. రేపు (ఆదివారం) జూన్ 2న ఆయన తీహార్ జైల్లో పోలీసులకు తిరిగి లొంగిపోనున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి పార్టీ అధినేతగా తనకు బెయిల్ ఇవ్వాలని ఆయన సుప్రీం తలుపుతట్టిన విషయం తెలిసిందే. విచారించిన ధర్మాసనం ఆయనకు 21 రోజులపాటు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. గడువు ముగియనుండటంతో రేపు ఆయన తిరిగి తీహార్ జైల్‌కి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ "నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది. ధర్మాసనం ఇచ్చిన బెయిల్ గడువు నేటితో ముగిసిపోతుంది. తిరిగి పోలీసులకు లొంగిపోతున్నా. ఈసారి నన్ను ఎన్ని రోజులు జైల్లో ఉంచుతారో తెలియదు. నన్ను మాట్లాడనివ్వకుండా భయపెట్టడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. 20ఏండ్లుగా డయాబెటిక్ సమస్యతో బాధపడుతున్నా. 10 ఏండ్లుగా ఇన్సులిన్ తీసుకుంటున్నా. రోజు నాలుగు ఇంజక్షన్లు తీసుకుంటా. జైల్లో నాకు ఇన్సులిన్ ఇవ్వలేదు. దీంతో షుగర్ లెవల్స్ 300-325 వరకు వెళ్లాయి. వీళ్లు నా నుంచి ఏం కోరుకుంటున్నారో అర్థం కావడం లేదు. జైల్లో 50 రోజులు ఉన్నాను. ఆరు కేజీల బరువు తగ్గా. శరీరంలో ఇతర ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చి ఉండొచ్చు. పరీక్షలు చేయాలని వైద్యులు చెబుతున్నారు. యూరిన్‌లో కీటోన్ లెవల్స్ ఎక్కువగా ఉన్నాయి. అందుకే బెయిల్ గడువు పొడిగించాలని రిక్వెస్ట్ చేశా. ఢిల్లీ ప్రజలు సంతోషంగా ఉంటే కేజ్రీవాల్ సంతోషంగా ఉంటాడు. నేను మీ మధ్య లేకపోయినా అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయి" అని కేజ్రీ భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు.

హస్తానికి ఊపు

- రాహుల్ 107, ప్రియాంక 108 ర్యాలీలు, రోడ్ షోలు
- జూన్ 4 ఫలితాల కోసం ఎదురుచూపులు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో గత ఎన్నికలకు భిన్నంగా హస్తానికి ఊపు కనిపించింది. ప్రధాని మోడీ, క్యాబినేట్ మంత్రులు, బీజేపీ బృందాలు సహా అందరూ కదిలినా కాంగ్రెస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాలు 107, 108 ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించారు. ప్రచారం చివరి రోజున రాహుల్ గాంధీ పంజాబ్‌లో ప్రచారం చేయగా, ప్రియాంక హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో రోడ్‌షో నిర్వహించారు. ప్రచారం ముగిసే నాటికి రాహుల్ 10 ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రియాంక 108 పబ్లిక్ మీటింగ్‌లు, రోడ్‌షోలలో ఉత్సాహభరిత ప్రచారం చేశారు. వందకు పైగా మీడియా బైట్‌లు, ఒక టీవీ ఇంటర్వ్యూ, ఐదు పేపర్ ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆమె 16 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఆమె రెండు వారాల పాటు అమేథీలోనే ఉంటూ, రాయ్‌బరేలిలో ప్రచారం కొనసాగించారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తుండగా, గాంధీ ఫ్యామిలీకి సన్నిహితుడైన కె.ఎల్.శర్మ అమేథీ నుంచి బరిలో ఉన్నారు. ప్రధాని మోడీపై ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, బీహార్ లో రాష్ట్రీయ జనతా దళ నాయకుడు తేజస్వి యాదవ్‌లతో కలిసి రాహుల్ గాంధీ కొన్ని బహిరంగ సభల్లో ప్రసంగించారు.


జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం.


ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎంఎస్.రెడ్డి.


నివాళులు అర్పిస్తున్న నాయకులు


మాట్లాడుతున్న చుక్కా రాములు

పర్సా పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

- కార్మిక పోరాటాలకు పర్సా మార్గదర్శి : ఎం.సాయిబాబు
- జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి: పోతినేని
- బీజేపీని ఓడిస్తాం : బి.వెంకట్
- ఘనంగా ప్రారంభమైన పర్సా సత్యనారాయణ శత జయంతి ముగింపు ఉత్సవాలు

నవతెలంగాణ-కొత్తగూడెం

అమరజీవి పర్సా సత్యనారాయణ గొప్ప పోరాట యోధుడని, ఆయన పోరాట స్ఫూర్తిని సీఐటీయూ రాష్ట్ర కమిటీ కొనసాగిస్తోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో పర్సా శతజయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ప్రారంభించారు. తొలుత సీఐటీయూ జెండాను సంఘం సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించారు. పర్సా సత్యనారాయణ జీవిత విశేషాలు తెలిపే ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను సీనియర్ నాయకులు ఎంఎస్.రెడ్డి ప్రారంభించారు. శాసన సభ్యుడుగా ఉన్న నాటి ఫొటోలు, చివరి అంకంలో ఆయన పాల్గొన్న పలు కార్యక్రమాలతో పాటు ఆయన మరణాంతరం కొత్తగూడెంలో జరిగిన అంతిమ యాత్ర ఫొటో ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకుంది. అనంతరం పర్సా శత జయంతి ఉత్సవాల వేదిక వద్ద ఏర్పాటు చేసిన పోరాట యోధులు, అమరజీవులు పర్సా సత్యనారాయణ, అనంత రెడ్డి, శేషగిరిరావు, జార్జి, మంచికంటి రామకిషన్‌రావు, ఏలూరి లక్ష్మీనారాయణ, కంగాల బుచ్చయ్య, కెఎల్.లక్ష్మీనర్సింహారావు చిత్ర పటాలకు అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన సభలో చుక్క రాములు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్మిక నిర్మాతల్లో పర్సా సత్యనారాయణ ముఖ్యులని తెలిపారు. కార్మిక ఉద్యమంలో పనిచేసే ప్రతి కార్యకర్తా పర్సా జీవితాన్ని అధ్యయనం చేయాలని కోరారు. నేడు కార్మిక ఉద్యమం ఎదుర్కొంటున్న లేబర్ కోడ్‌లు, ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయటమే పర్సాకి మనమిచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. గని కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించిన పర్సా.. పోరాట పటిమతో జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. సీఐటీయూ అభివృద్ధి, ఐక్య ఉద్యమాలకు ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. పర్సా శత జయంతి ముగింపు ఉత్సవాలు కార్మికోద్యం ప్రారంభించిన సింగరేణి గని ప్రాంతం కొత్తగూడెంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.

పోరాటాలకు మార్గదర్శి పర్సా: ఎం.సాయిబాబు




కార్మిక పోరాటాలకు పర్సా మార్గదర్శి అని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. నిజాం సర్కార్ కాలంలో కార్మిక సంఘాన్ని నిర్మించి.. వందలాది మంది కార్యకర్తలకు ఉద్యమ గురువుగా పనిచేశారని తెలిపారు. ఉమ్మడి ఏపీలో సీఐటీయూకి 32 ఏండ్ల పాటు అధ్యక్షులుగా పనిచేశారని గుర్తుచేశారు. పాల్వంచ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో విశాఖ ఉక్కు. ఆంధ్ర హక్కు ఉద్యమం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన తన ఎమ్మెల్యే పదవికీ రాజీనామా చేసిన గొప్ప ఉద్యమయోధుడన్నారు.

కార్యకర్తల తయారీకి పెద్దపీట వేశారు : పి.రాజారావు



పర్సా సత్యనారాయణ కార్యకర్తల తయారీకి పెద్దపీట వేశారని సీఐటీయూ సీనియర్ నేత పి.రాజారావు గుర్తుచేశారు. వ్యక్తిగత శ్రద్ధతో కార్యకర్తలకు రాజకీయ క్లాసులు బోధించేవారని, రాజకీయ విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి క్యాడర్‌ని అభివృద్ధి చేశారని తెలిపారు.

త్యాగశీలి పర్సా పోతినేని సుదర్శన్



పర్సా త్యాగశీలిని, ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని వారి యోగక్షేమాలు, వారి ప్రాంతంలో జరుగుతున్న ఉద్యమాలను ఉత్తరం ద్వారా తెలుసుకునే అలవాటు ఉన్న మహోన్నత వ్యక్తి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ గుర్తుచేశారు. తన జీవితమే ఉద్యమంగా.. ఉద్యమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పర్సా అని కొనియాడారు.

నమ్మిన ఆశయమే పర్సా ఆస్తి : మంతెన సీతారాం



పర్సాకి ఉన్న ఏకైక ఆస్తి తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం మాత్రమేనని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పర్సా సత్య నారాయణ అల్లుడు మంతెన సీతారాం అన్నారు. ప్రజా ప్రతినిధిగా, కార్మిక నాయకునిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. ఏనాడూ డబ్బు కోసం, ఆస్తి కోసం ఆలోచన చేయలేదని తెలిపారు. జీవితంలో కటిక పేదరికం, దారిద్ర్యాన్ని అనుభవించినా.. నిర్బంధాన్ని, జైలు జీవితాన్ని అనుభవించినా.. ఎక్కడా అవినీతికి, అవకాశవాదానికి చోటు ఇవ్వలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పెన్షన్ సైతం పార్టీ అకౌంట్‌కి జమ చేసి తన క్రమశిక్షణను నిరూపించుకున్నారని కొనియాడారు. ప్రజల కోసం.. కార్మిక వర్గ రాజ్యం కోసం.. పోరాడే ప్రతి కార్మిక నాయకుడు, కమ్యూనిస్టు కార్యకర్తకు పర్సా జీవితం మార్గదర్శిగా ఉంటుందని అన్నారు.

పర్సా పోరాటాలకు వారసులుగా పని చేస్తాం : పాలడుగు భాస్కర్



పర్సా పోరాటాలకు, త్యాగాలకు, ఆదర్శాలకు వారసులుగా తాము పని చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. కార్మిక, కర్షక ఐక్యతను బలోపేతం చేసి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని అన్నారు. 54 సంవత్సరాల సీఐటీయూ ఉద్యమ ప్రస్థానంలో పర్సా వేసిన పునాదుల పైనే సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

సరళీకరణ విధానాలపై పోరాటమే పర్సాకి ఇచ్చే నివాళి : సిహెచ్. నర్సింగరావు



నిర్బంధాలు అణిచివేత ఉన్న కాలంలో పర్సా కార్మిక ఉద్యమాన్ని నిర్మించారని సీఐటీయూ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు తెలిపారు. నేడు సరళీకరణ విధానాలు కార్మిక ఉద్యమాలను బలహీన పరుస్తూ.. ప్రజలపై భారాలు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సరళీకరణ విధానాలను ప్రతిఘటించడమే పర్సాకు ఇచ్చే అసలైన నివాళి అని తెలిపారు.

కార్మిక కర్షక ఐక్యతకు పర్సా పునాదులు వేశారు - బి.వెంకట్



కార్మిక, కర్షక, ఐక్యతకు పర్సా పునాదులు వేశారని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఉత్పత్తి వర్గాలైన కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు కలిసి పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీలు రూ.400 నుంచి నేడు రూ.10వేల వరకు వేతనాలు పొందుతున్నారంటే పోరాటాల ఫలితమే అన్నారు. ఇప్పుడు దేశానికి కావల్సింది.. గుజరాత్ మోడల్ కాదని, వామపక్ష కేరళ మోడల్ కావాలని అన్నారు. అనంతరం 'మతోన్మాదం కార్మిక వర్గం ప్రభావం' అంశంపై జరిగిన పర్సా స్మారక ఉపన్యాసంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, మందా నరసింహారావు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ఏవైనా పోరాటాలు ఆగవు

- పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల ముగింపు సభలో.. : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం



ప్రభుత్వాలు ఏవైనా పోరాటాలు ఆగవని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల ముగింపు సభలో "మతోన్మాదం-కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మళ్ళీ మోడీ ప్రధాని అయితే ఆందోళనలు, పోరాటాలకు అడ్డంకిగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా కార్మిక వర్గ సమస్యల కోసం, కార్పొరేట్ శక్తుల కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మిక వర్గంపై మతం ప్రభావం పడుతున్నప్పటికీ వాటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ సేవకుడిని అని, చౌకీదారునని చెప్పుకున్నారని, ఇప్పుడు ఏకంగా దేవుడునని చెప్పుకుని ఎన్నికల్లో ప్రచారం చేసుకోవడాన్ని బట్టి చూస్తే దేశానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు. పరిశ్రమల్లో కార్మిక ఉద్యమాలు తగ్గాయని, అంత బలంగా లేవని అభిప్రాయపడ్డారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం సరైంది కాదని, దాని ప్రభావం నుంచి కార్మిక వర్గం దూరంగా ఉండాలని సూచించారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవడానికి వెనకాడేవారు కానీ, నేడు పేరు పక్కన కులం తోక పెట్టుకుని దర్జాగా తిరుగుతున్నారని తెలిపారు. మతం ఒకప్పుడు కొంత మందికే పరిమితం కాగా, నేడు దాన్ని ఫ్యాషన్‌గా చెప్పుకుని తిరగడం కనిపిస్తుందని విమర్శించారు. దేశంలో కార్మిక శక్తికి మించిన బలమైన శక్తి మరొకటి లేదని, దానికి జరిగే అన్యాయానికి ఎర్రజెండా ముందు బాగాన నిలబడి ఉద్యమాలు చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎర్రజెండా ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, రైతు కూలీలు ఐక్యమై.. పెద్దఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు.

నీవు విజయం సాధించడానికి అవసరమైన శక్తి నీలోనే ఉంది.
అందుకే నీ భవిష్యత్తును నీవే తీర్చిదిద్దుకో -నేతాజి సుభాష్ చంద్రబోస్

సంపాదకీయం

జనం..బతుకులు ముఖ్యం...

మొన్నటిదాకా ఎన్నికల వేడితో హీటెక్కిన రాష్ట్ర రాజకీయాలు... ఇప్పుడు 'చిహ్నాలు, గీతాల' పేరిట మరింత రంజుగా మారాయి. రాష్ట్ర అధికార చిహ్నాన్ని వీలైనంత తొందరగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తోంటే... దాన్ని ఎలా మారుస్తారో చూస్తామంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సవాళ్లు విసురుతోంది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వంతో ఆమోదించబడిన 'జయ జయహే తెలంగాణ...' స్వరకల్పనపై కూడా పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతోంది. దానికి స్వరాలు సమకూర్చేందుకు కీరవాణి కాకుండా తెలంగాణకు చెందిన సంగీత దర్శకులను ఎంపిక చేయొచ్చు కదా...? అంటూ కొందరు మండి పడుతున్నారు. ఈ రకంగా ఇటు అధికార పక్షం, అటు ప్రధాన ప్రతిపక్షం భావోద్వేగాలతో కూడిన సున్నిత అంశాలకు రాజకీయ రంగు పులిమాయి. మరోవైపు ప్రజల్ని ఏమార్చటంలో సిద్ధహస్తులైన కాషాయ దళపతులు రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. 'హైదరాబాద్ అంటేనే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం...' అనేది బండి సంజయ్ ఉవాచ. అయితే చార్మినార్ వయసెంతో, సంజయ్ చెప్పే ఆలయం వయసెంతో తెలిసిన మనుషులు, ఫొటోలున్నాయనే విషయాన్ని ఇక్కడ గుర్తెరగాలి.

> దీర్ఘకాలంలో రాష్ట్రానికి, ఇక్కడి ప్రజలకు అవసరమైన ఇలాంటి విషయాలను పక్కనబెట్టి చిహ్నాలు, గేయాల చుట్టూ రాజకీయాలను తిప్పటం, ఆ విధంగా తిప్పాలనుకోవటం బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకే చెల్లింది. బాంచన్ కాల్మొక్త దొరా.. అన్న మట్టి మనుషులకు బందూకునిచ్చి, వారిలో పోరాటతత్వాన్ని, చైతన్యాన్ని రగిలించిన 'వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని' ఈ రెండు పార్టీలూ చిన్నదిగా చూడటం శోచనీయం. వాస్తవానికి ఆ పోరాటం జరిగుండకపోతే తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఇంకెన్నేండ్లపాటు ఇంకెంత దారుణంగా ఉండేదో...?

వాస్తవానికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముంగిట ఉన్న మనం ఆలోచించాల్సిందేమిటి..? పరిశీలించాల్సిదేమిటి...? అన్న ప్రశ్న తలెత్తినప్పుడు కమ్యూనిస్టు అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన మాటలు గుర్తుకురాక మానవు. 'తినటానికి తిండి, కట్టుకోవటానికి బట్ట, తలదాచుకోవటానికి ఓ గూడు... ఈ మూడింటినీ ప్రజలకు, ముఖ్యంగా పేదలకు అందించామా..? లేదా...? అన్నది పరిశీలించుకోవాలి...' దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిన చాలా ఏండ్ల తర్వాత అప్పటి పాలకులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలివి. ఇప్పుడు తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తయిన క్రమంలో రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా..? వాటిని నెరవేర్చటంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ మేరకు



చిత్తశుద్ధిని ప్రదర్శించాయన్నది గమనించాల్సిన అంశం. ఉమ్మడి రాష్ట్రంలో అనేక రంగాలు, శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ కొనసాగింది. నాటి పాలకులు దాన్ని పెంచి పోషించారు. రాష్ట్రాభివృద్ధిలో, ఉత్పత్తిలో కీలకంగా ఉండే కార్మికులకు కనీస వేతనాలు ఆనాడు అమలు కాలేదు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వస్తే ఉండబోదంటూ సెలవిచ్చిన గులాబీ దళపతి... తర్వాత ఆ మాటే మరిచారు. కనీస వేతనాల జీవోపై మాట్లాడేందుకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి మనసొప్పలేదు. దళితుల ఆర్థిక స్వావలంబనకు ఊతమిచ్చే మూడెకరాల పంపిణీ, నిరుద్యోగులకు భరోసానిచ్చే నిరుద్యోగ భృతి ఎప్పుడో అటకెక్కాయి.

ఇవన్నీ కారు పార్టీ పాలనలోని వైఫల్యాలయితే... ఇప్పుడు కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత రాష్ట్రంలో కరువు ఛాయలు అలుముకున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి, తాగు, సాగు నీటికి కొరత ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేతీరుగా లేకపోయినా అప్పుడప్పుడు కరెంటు కోతలు వెక్కిరిస్తున్నాయి. అకాల వర్షాల వల్ల రైతు పరిస్థితి దైన్యంగా మారింది. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. నాయకుల 'ఉపన్యాసాల్లో' మాత్రమే పంటలకు మద్దతు ధరలు లభిస్తున్నాయి. ఈ యాసంగి నుంచే వరికి రూ.500 బోనస్ అనేది బోగస్‌గా మారింది. అనేక డిపార్టుమెంట్లలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలంది ఐదారు నెలలైంది. నైరుతి రుతు పవనాలొస్తున్నాయనే చల్లటి కబుర్లు వినొస్తున్నా... అందుకనుగుణంగా వ్యవసాయ శాఖ ప్రణాళికను సిద్ధం చేయలేదు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు ప్రజలు, ప్రజా సమస్యల పట్ల అనుసరించిన, అనుసరిస్తున్న తీరుకు, ఆయా పార్టీ విధానాలకు ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే.

దీర్ఘకాలంలో రాష్ట్రానికి, ఇక్కడి ప్రజలకు అవసరమైన ఇలాంటి విషయాలను పక్కనబెట్టి చిహ్నాలు, గేయాల చుట్టూ రాజకీయాలను తిప్పటం, ఆ విధంగా తిప్పాలనుకోవటం బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకే చెల్లింది. బాంచన్ కాల్మొక్త దొరా.. అన్న మట్టి మనుషులకు బందూకునిచ్చి, వారిలో పోరాటతత్వాన్ని, చైతన్యాన్ని రగిలించిన 'వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని' ఈ రెండు పార్టీలూ చిన్నదిగా చూడటం శోచనీయం. వాస్తవానికి ఆ పోరాటం జరిగుండకపోతే తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఇంకెన్నేండ్లపాటు ఇంకెంత దారుణంగా ఉండేదో..? రాష్ట్ర గీతంలో ఆ మహత్తర పోరాటానికి చోటుకల్పించటం పాలకుల కనీస ధర్మం. దీంతోపాటు పదేండ్ల మోడీ సర్కారు రాష్ట్ర విభజన హామీలను ఉల్లంఘించిన తీరును, తెలంగాణ పట్ల కేంద్రం వివక్షను ఎండగట్టేందుకు దశాబ్ది ఉత్సవాలు చక్కని వేదిక. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, అర్థవంతమైన చర్చలకు ఆస్కారమివ్వాలి. తద్వారా సహేతుకమైన నిర్ణయాలు తీసుకోవాలి. అంతేతప్ప కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు తదితర వాటి జోలికెళితే అవి అనవసర వివాదాలకు దారితీస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాష్ట్ర చిహ్నం విషయంలో ప్రభుత్వం తొందరపడొద్దు. అలాగాక రాజముద్రల చుట్టే కథ నడిపితే అది రేవంత్ సర్కారుకు శోభనివ్వదుగాక ఇవ్వదు.

నిజమే! పంక్చర్ల
వాహనంపై పరిగెత్తుతూ
యుద్ధం గెలవాలంటే
సొంతం చతికిల పడతాం
ఇప్పటికి అది
తప్పని సరైనా
రేపటికి గెలుపు
గుర్రమేదో గుర్తించాలిగా
అడుగు పరుగు
కావాలంటే దారిదేగా

పంక్చర్ల వాస్తవికతలో
నడవాల్సిందే
ఆ నడక నవలోకపు
సాధకుల శోధనకూ దిగాలి

గెలవాలంటే..



పురిటినెప్పులు పడకుండా
కొత్త శిశువు పుట్టదు
పంక్చర్లు .. కొత్త శిశువు ..
సాధకుడు
నవలోక స్వప్నం
కదలికల గమనమేగా

ప్రతి వ్యక్తీ చరిత్రలో
ఒక పోగే
కొందరే చరిత్ర
మలుపు దారులు చూస్తారు
నా కర్రల బతుకు
నన్ను కుదేసినా
నా మిత్రులు
కొత్త చరిత్ర శోధకులవ్వాలనీ
రేపటి తరానికి మలుపు
దివిటీలవ్వాలన్నదే ఆశ
ఇది కమ్యూనిస్టుగా
నా మెలుకువ స్వప్నం

- ఉన్నం వెంకటేశ్వర్లు
8790068814

రాష్ట్ర విభజన అభివృద్ధికా? అసమానతలు పెంచడానికా?




జూలకంటి రంగారెడ్డి
9490098349

రాష్ట్ర విభజన జరిగి 2024 జూన్ 2 నాటికి పది వసంతాలు గడిచాయి. పాలకుల వైఫల్యం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల మధ్య ఏర్పడిన అసమాన అభివృద్ధి విధానాలు విభజన తర్వాత కూడా కొనసాగుతున్నాయి. దశాబ్దాలుగా జరిగిన పోరాటాలు, ఉద్యమాలు, అమరవీరుల త్యాగాల నెత్తుటి మరకల్ని పాలకుల తిరోగమన విధానాలు తుడిపేస్తున్నాయి. కేంద్రంలోని ఈ పదేండ్ల మోడీ పాలన రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీశాయి. రాష్ట్రాల హక్కులకు గండికొట్టాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, కోవిడ్ లాక్‌డౌన్, పెట్రోల్, డీజిల్ రేట్లు, నిత్యావసరాల ధరలపై నియంత్రణ లేకపోవడం లాంటి విధానాలు సామాన్యులపై మరిన్ని భారాలు మోపాయి. ఒక రకంగా చెప్పాలంటే పేదల్ని నిరుపేదలుగా మార్చాయి. ఉమ్మడి రాష్ట్రాన్ని విడదీసిన తర్వాత ఏర్పడే రెండు తెలుగు రాష్ట్రాలకు పార్లమెంటు సాక్షిగా కేంద్ర పాలకులు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని హ్యాండిచ్చారు. తెలంగాణకు స్పెషల్ ప్యాకేజీ ప్రకటిస్తామని మొండిచేయి చూపారు. ఇక, విభజన చట్టంలో పేర్కొన్న హామీలను కూడా పాక్షికంగానే అమలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని పూర్తి కావడానికి సహకరించలేదు. రాష్ట్రాలనైతే విడదీశారు కానీ కేంద్రం చేయాల్సిన పనులు, నిర్వహించాల్సిన బాధ్యతల్ని పూర్తిగా పక్కకు నెట్టేశారు.

మరి ఈ పదేండ్లు ఏం చేశారంటే? వారి స్వార్థ రాజకీయాలకు మతాన్ని అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుకున్నారు. కార్పొరేట్లకు రాయితీలిచ్చి వారిని కుబేరులను చేశారు. అటు ఏపీ, ఇటు తెలంగాణ ప్రభుత్వాలను బెదిరించి మరీ కేంద్రం తెచ్చే అడ్డగోలు, అక్రమ చట్టాలకు మద్దతు పలికించుకున్నారు. అలా మద్దతిచ్చినా తెలుగు ప్రజలకు ప్రయోజనం లేదు కదా ఒనగూర్చింది కూడా ఏమీ లేదు. ఇదంతా చూస్తే 'నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్టు' తెలుగు రాష్ట్రాలతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంది. ఈ రెండు ప్రభుత్వాలు కూడా పోరాడి సాధించుకోకుండా కేంద్రంతో రాజీ ధోరణితోనే వెళ్లి ప్రజలకు అన్యాయం చేశాయి. పైగా రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్, 2020-నూతన విద్యా విధానం, పెద్దనోట్ల రద్దు, జమ్మూకాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, కారుచౌకగా ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి పలు అంశాలలో పార్లమెంటులో మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీల వ్యక్తిగత స్వార్థం రాష్ట్రాల హక్కుల్ని, హామీల్ని కూడా తాకట్టు పెట్టాయి.

సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించలేదు. ఆ రంగానికి ఉపయోగపడే ఆర్థిక వనరుల్ని కూడా సమకూర్చలేదు. పైగా కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యను పరిష్కరించాల్సింది పోయి స్వయంగా రెండు రాష్ట్రాల మధ్య పెట్టిన నీటి యుద్ధం నేటికీ కొనసాగుతూనే ఉన్నది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీకి నీటిని క్రమబద్ధీకరించటం, రివర్‌బోర్డు ఏర్పాటు, ద్రవ్యలోటు పూడ్చటం, ఉద్యోగుల సొంత రాష్ట్రాలకు పంపటం, ఆంధ్రాలో కలిపిన ఏడు తెలంగాణ గ్రామాల ఉమ్మడి సమస్యలు పరిష్కారమే కాలేదు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో మిగిలివున్న మూడు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి ముఖ్యమైన హామీలు అమలు చేయలేదు. 9, 10 షెడ్యూల్‌లో ఉన్న 91 ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లలో 71 సంస్థలను విభజించినట్టు ప్రకటించి, నేటికీ ఉమ్మడిగానే కొసాగిస్తున్నారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం తెలుగు రాష్ట్రాలను ఉపయోగించుకోవడమే తప్ప ఎనిమిది కోట్ల మంది ప్రజల్ని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే ఈ విభజన హామీల్ని కేంద్రం అమలు చేయకపోయినా, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరించడం శోచనీయం.



> సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించలేదు. ఆ రంగానికి ఉపయోగపడే ఆర్థిక వనరుల్ని కూడా సమకూర్చలేదు. పైగా కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యను పరిష్కరించాల్సింది పోయి స్వయంగా రెండు రాష్ట్రాల మధ్య పెట్టిన నీటి యుద్ధం నేటికీ కొనసాగుతూనే ఉన్నది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీకి నీటిని క్రమబద్ధీకరించటం, రివర్‌బోర్డు ఏర్పాటు, ద్రవ్యలోటు పూడ్చటం, ఉద్యోగుల సొంత రాష్ట్రాలకు పంపటం, ఆంధ్రాలో కలిపిన ఏడు తెలంగాణ గ్రామాల ఉమ్మడి సమస్యలు పరిష్కారమే కాలేదు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో మిగిలివున్న మూడు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి ముఖ్యమైన హామీలు అమలు చేయలేదు. 9, 10 షెడ్యూల్‌లో ఉన్న 91 ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లలో 71 సంస్థలను విభజించినట్లు ప్రకటించి, నేటికీ ఉమ్మడిగానే కొసాగిస్తున్నారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం తెలుగు రాష్ట్రాలను ఉపయోగించుకోవడమే తప్ప ఎనిమిది కోట్ల మంది ప్రజల్ని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.

ఇక మన రాష్ట్రం విషయానికొస్తే మలివిడత ఉద్యమంలో పాల్గొన్న వారెవరూ నాటి టీ(బీ)ఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రాతినిధ్యంలోకి రాలేదు. చివరికి ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని కేసీఆర్ కుటుంబ కృషిగానే మలిచే ప్రయత్నం జరుగుతున్నది. దీని ఫలితమే బీఆర్ఎస్ గడిచిన పదేండ్ల పాలన ఏకచత్రాధిపత్యంగా సాగడానికి కారణమైంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా సాగింది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ కేసీఆర్ నయా నిజాంలా వ్యవహరించింది మాత్రం వాస్తవం. నాడు పార్లమెంటులో విభజన చట్టంపై చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ విభజన హామీలలో ప్రధానమైనది రెండు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా అని చెప్పారు. పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించి పూర్తి చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా ప్రధాన బాధ్యతలు చేపట్టారు. కానీ అధికారంలోకి రాకముందు తను డిమాండ్ చేసిన ప్రత్యేక హోదాల అమలును మాత్రం గాలికొదిలేశారు. ఏపీకి నామమాత్రపు ప్రత్యేక ప్యాకేజి పేరుతో సరిపెట్టారు. తెలంగాణకు కనీసం ప్యాకేజీ ఊసైనా ఎత్తలేదు. పార్లమెంటులో ఆయన మాటల చమత్కారాలు అధికారం కోసం చేసిన అవకాశవాదాన్ని బహిర్గతం చేశాయి.

రాష్ట్రం ఏర్పడక ముందు పాలకుల విధానాల వల్ల ప్రాంతాలు, ప్రజల మధ్య ఏర్పడిన ఆర్థిక, సామాజిక అంతరాలు యదావిధిగా కొనసాగుతున్నాయి. ప్రజలకు దీర్ఘకాలిక అభివృద్ధికి ఉపకరించే భూమి, ఉపాధి, నీటి వనరులు, ఉద్యోగాలు, వేతనాలు వంటి అంశాలను పట్టించుకోలేదు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, విద్యా, వైద్య రంగాలను మాఫియాలకు అప్పగించి సామాన్య, మధ్యతరగతి వర్గాలకు వాటిని అందుబాటులో లేకుండా చేశారు. ఉత్పత్తి వర్గాలైన కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ఇతర చేతి వృత్తిదారులకు ఆర్థిక స్వయం పోషకత్వాన్ని కల్పించకుండా ఆయా రంగాలను నిర్వీర్యం చేసే విధానాల్ని అమలు చేశారు. ప్రజలను ఎదిగీ, ఎదగని సంక్షేమ పథకాలకు పరిమితం చేశారు. ఈ రకమైన పరిపాలన రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెరగకుండా ఆటంకంగా మారింది. అంతేకాదు, ఎన్నికలు వచ్చినప్పుడు సమయానుకూలంగా సంక్షేమ పథకాల ఆశ చూపడం, అడ్డగోలుగా డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టడం, అధికార పీఠాన్ని దక్కించుకోవడం, పొద్దున ఒక పార్టీ, రాత్రి మరోపార్టీ కండువాలు మార్చుకోవడం పాలకులకు సులభమైంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం గడిచినా ప్రజల జీవితాల్లో అభివృద్ధి భూమిక ఏర్పడలేదు. భూములు పంచుతామన్న పాలకులు ఉన్న భూములను బినామీ పేర్లతో ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా మారారు. పరిశ్రమల పేరుతో కంపెనీలకు వందల ఎకరాలు అడ్డగోలుగా కట్టబెడుతున్నారు. వ్యవసాయానికి ప్రోత్సాహం లేక చిన్న, మధ్యతరగతి రైతులు వ్యవసాయాన్ని వదులుకొని కార్పొరేట్ సంస్థల వద్ద అతితక్కువ వేతనాలకు వాచ్‌మెన్లుగా, గార్డెన్లలో పనిచేసే కూలీలుగా మారారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు ప్రధానంగా పట్టణాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఈప్రాంతాల్లో ఎలాంటి వసతి సౌకర్యాలు లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల చదువులకు ప్రాధాన్యతనిచ్చి ఏరోజుకారోజు పూట గడిస్తే చాలనే దీనస్థితికి వచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులకు ఒక భరోసా ఉంటుందని ప్రజలు భావించారు. కానీ ఇలాంటి దుర్భర పరిస్థితుల్ని ఊహించలేదు. ఉద్యోగాలు వస్తాయని, ఉపాధి సౌకర్యాలు మెరుగుపడుతాయని, అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి అయితే స్థానికంగా ఉపాధి పొందుతామని ఆశించారు. ఆభావనతోనే పదేండ్లు మలిదశ పోరాటంలో పాల్గొన్నారు. కానీ, వారి ఆశలు అడియాశలైనవి. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య తీవ్రమైన అంతరాలు పెరుగుతూనే వున్నాయి. ఇది సామాజిక దోపిడీ, వివక్షకు దారితీసింది. దీని ఫలితమే బీఆర్ఎస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెదించి, ప్రత్యామ్నా యంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టంగట్టారు. అధికార మార్పిడిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ ప్రతి చిన్న విషయాన్ని అవకాశంగా తీసుకొని కుప్పిగంతులేయడం చూస్తున్నాము. ఆ పార్టీకి జరిగిన భంగపాటును దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజారంజక పాలన కొనసాగించడమే ఏకైక మార్గం.

> రాష్ట్రంలో, దేశంలో అస్తిత్వ రాజకీయాల ప్రభావం పెరుగుతున్నది.బీజేపీ మతోన్మాద ప్రమాదం, రాష్ట్ర ప్రయోజనాలను ఆశించిన ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టిన పర్యవసానాన్ని గమనంలో పెట్టుకొని ముందుకు సాగాలి. ప్రజల ప్రధాన సమస్యలైన భూమి, కూలి, ఉద్యోగం, ఉపాధి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సమర్థవంతంగా అమలు చేయాలి. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఏ ప్రయోజనాల కోసమైతే రాష్ట్రం ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని నెరవేర్చాలి. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల మధ్య అంతరాలు తగ్గించే విధంగా ప్రతిపక్షాలను పరిగణలోకి తీసుకోవాలి. తెలంగాణ అభివృద్ధికి తగిన సూచనలు, సలహాలతో పరిపాలన సాగించాలి. గతపాలనా వైఫల్యాల్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాన్ని అన్నిరంగాల్ని అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్న సంగతి మరవకూడదు.

రాష్ట్రంలో, దేశంలో అస్తిత్వ రాజకీయాల ప్రభావం పెరుగుతున్నది.బీజేపీ మతోన్మాద ప్రమాదం, రాష్ట్ర ప్రయోజనాలను ఆశించిన ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టిన పర్యవసానాన్ని గమనంలో పెట్టుకొని ముందుకు సాగాలి. ప్రజల ప్రధాన సమస్యలైన భూమి, కూలి, ఉద్యోగం, ఉపాధి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సమర్థవంతంగా అమలు చేయాలి. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఏ ప్రయోజనాల కోసమైతే రాష్ట్రం ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని నెరవేర్చాలి. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల మధ్య అంతరాలు తగ్గించే విధంగా ప్రతిపక్షాలను పరిగణలోకి తీసుకోవాలి. తెలంగాణ అభివృద్ధికి తగిన సూచనలు, సలహాలతో పరిపాలన సాగించాలి. గతపాలనా వైఫల్యాల్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాన్ని అన్నిరంగాల్ని అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్న సంగతి మరవకూడదు. రెండు రాష్ట్రాల ప్రజలు ఆశించినట్టు ఇప్పటి నుంచైనా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏపీలో ఏర్పడబోయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాలి. అందుకు కేంద్రంలో నూతనంగా గెలిచే సర్కార్ చిత్తశుద్ధిని ప్రదర్శించాలి.

ఆరెస్సెస్, దాని రాజకీయ సంతతి



రామ్ పునియానీ

భారతీయ జనతా పార్టీకి ఓటర్లను సమీకరించే విషయంలో ఆరెస్సెస్ వాలంటీర్లు గానీ, స్వయం సేవకుల సహాయ సహకారాలు గానీ లేకపోవడం అనేది 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోని ప్రత్యేక లక్షణాలలో ఒకటి. ఇప్పటివరకు ఒక్క 1984 ఎన్నికల్ని మినహాయిస్తే, సిక్కు వ్యతిరేక మారణకాండ తరువాత జరిగిన అన్ని ఎన్నికల్లో ఆరెస్సెస్, బీజేపీకి పాద సైనికులను సమకూర్చింది. ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో ఆరెస్సెస్ కూటమి పోషించే పాత్రల గురించి చాలా అంచనాలే ఉన్నాయి. ఈ సందర్భంగా, ఇటీవలే జరిగిన ఒక ఇంటర్వ్యూలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ, ఆరెస్సెస్ అనేది ఒక సాంస్కృతిక, సామాజిక సంస్థ కాగా, బీజేపీ ఒక రాజకీయపార్టీ అని అన్నాడు.

"ఇప్పుడు బీజేపీ తన వ్యవహారాలను తానే నిర్వహించుకోగలిగే సామర్థ్యాన్ని, స్వతంత్రతను కలిగి ఉంది. అటల్ బిహారీ వాజ్ పేయి కాలంలో వలె ఆరెస్సెస్‌పై ఆధారపడినట్లు కాక పార్టీ ఇప్పుడు కొంత కాలంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఇప్పుడు బీజేపీ పరిస్థితి వేరుగా ఉందని" నడ్డా అన్నాడు. ముఖ్యంగా నరేంద్ర మోడీ ఎదుగుదల వెలుగులో ఈ వ్యాఖ్యానం చేయడం జరిగింది. ఆయన చాలా వరకు తన నిర్ణయాలను తానే తీసుకున్నాడు. 'గోదీ మీడియా'గా పిలువబడే దానితో సహ అనేక యంత్రాంగాల ద్వారా ప్రజల్ని ఆకర్షించే శక్తివంతమైన లక్షణం ఆయన చుట్టూ సృష్టించబడింది. ఇతర పార్టీల వలె బీజేపీ కూడా ఒక స్వతంత్రత కలిగిన పార్టీ అని విశ్వసించే వాతావరణం ఉన్నా అది నిజంగా వాస్తవమేనా? స్వాతంత్య్ర పోరాటకాలంలో "భారతీయ చైతన్యం" పెరుగుతున్న సందర్భంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) స్థాపించబడింది. బహుళత్వం, వైవిధ్యం లేక భిన్నత్వాలపై ఆధారపడి భారత దేశ వలసవాద వ్యతిరేక స్వాతంత్య్రపోరాటం ఏర్పడింది. సామాజిక సమానత్వం కోసం ఉధృతమవుతున్న దళిత పోరాటమే ఆరెస్సెస్ స్థాపనకు ప్రధానమైన కారణం. ఈ హిందూ జాతీయవాద సంస్థ ఏర్పాటు ముస్సోలినీ, హిట్లర్ జాతీయవాదం నుండి కూడా ప్రేరణ పొందింది. హిందూ జాతీయవాదానికి అంకితమైన మరొక సంస్థ అయిన హిందూ మహాసభ వలె కాక, ఆరెస్సెస్ ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దూకడం కంటే కూడా హిందూ జాతీయవాదం భావజాలంలో స్వయం సేవకులకు, ప్రచారక్‌లకు శిక్షణ ఇవ్వడం పైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించింది. ఈ క్రమంలోనే ఆరెస్సెస్ వివిధ సంస్థల్ని స్థాపించడం ప్రారంభించింది. వాటిలో చాలా సంస్థలు ఆరెస్సెస్‌లో శిక్షణ పొందిన వాలంటీర్లే స్థాపించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, వాటిలో మహిళల కోసం స్థాపించబడిన అధీన సంస్థ 'రాష్ట్ర సేవికా సమితి' ఒకటి. ఈ సంస్థకు, ఆరెస్సెస్ మొదటి సర్సంగ్ చాలక్ అయిన కే.బీ. హెడ్గేవార్ మార్గనిర్దేశం చేశాడు. ఆరెస్సెస్‌లోకి మహిళలకు అనుమతి ఉండదు కాబట్టి ఆరెస్సెస్ ప్రచారక్‌లకు బాగా దగ్గరగా ఉండే మహిళలే రాష్ట్ర సేవికా సమితిని ఏర్పాటు చేశారు. అదే విధంగా, విద్యార్థుల కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, గిరిజనుల కోసం వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్, కార్మికుల కోసం భారతీయ మజ్దూర్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, ఆ తరువాత కొద్దికాలానికి హిందుత్వ భావజాల వ్యాప్తి కోసం బజరంగ్ దళ్ లాంటి సంస్థలను ప్రచారక్‌లే స్థాపించారు. నేడు హిందూ రాజ్యం ఎజెండా కోసం పని చేసేందుకు ఆరెస్సెస్ దాదాపు 60కి పైగా సంస్థల్ని కలిగి ఉంది.



మన జాతిపిత మహాత్మా గాంధీని, ఆరెస్సెస్‌లో శిక్షణ పొందిన ప్రచారక్ అయిన నాథూరాం గాడ్సే హత్య చేసిన నేపథ్యంలోనే ఆరెస్సెస్ రాజకీయ విభాగం ఏర్పాటు రూపుదిద్దుకుంది. రాజకీయ రంగంలో తన భావజాలాన్ని స్పష్టంగా వ్యక్తీకరించే ఒక రాజకీయ పార్టీ కూడా అవసరమని ఆరెస్సెస్ భావించింది. ముఖ్యంగా ఆర్య సమాజ్ సహాయసహకారాలతో హిందూ మహాసభకు చెందిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, భారతీయ జనసంఘ్ స్థాపనలో ప్రముఖమైన పాత్రను పోషించాడు. అప్పుడు ఆరెస్సెస్, ముఖ్యంగా తన ముగ్గురు ప్రచారక్ లైన అటల్ బిహారీ వాజ్ పేయి, లాల్ కృష్ణ అద్వానీ, దీనదయాళ్ ఉపాధ్యాయలను జనసంఘ్‌కు కేటాయించింది. దీనదయాళ్ ఉపాధ్యాయ జనసంఘ్‌కు అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆరెస్సెస్‌కు జనసంఘ్‌పై పూర్తి నియంత్రణ ఏర్పడింది.

అదే సమయంలో ముస్లింల పట్ల ద్వేషం, పురాతన భారతదేశ గత వైభవం ఆధారంగా ఆరెస్సెస్ శాఖలు హిందూ జాతీయవాద భావజాలంలో యువకులకు శిక్షణను అందిస్తున్నాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్ చెప్పిన దాని ప్రకారం, ఆరెస్సెస్ వ్యాపింపజేసిన ద్వేషపూరిత వాతావరణం వల్లనే గాంధీజీ హత్య సాధ్యమైంది. జనసంఘ్-ఆరెస్సెస్‌ల సమ్మేళనం జయప్రకాష్ నారాయణ్ 1975లో ప్రారంభించిన ఉద్యమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నది. త్వరలోనే వారు ఆ ఉద్యమాన్ని నియంత్రణ చేయగలిగే స్థితికి చేరుకొని, అంతకు ముందు గాంధీజీ హత్య కారణంగా వారు కోల్పోయిన గౌరవాన్ని పొందగలిగారు. తరువాత జనసంఘ్ కూడా జయప్రకాష్ నారాయణ్‌తో ప్రేరణ పొందిన జనతాపార్టీలో విలీనం అయ్యింది. ఆ వెంటనే జనతా పార్టీలోని భాగస్వామ్య పక్షాలు, ఆరెస్సెస్‌తో ఉన్న అనుబంధాన్ని వదిలివేయాలని జనసంఘ్ నాయకులకు చెప్పారు. అంటే (జనతాపార్టీతో పాటు ఆరెస్సెస్‌లో కూడా సభ్యత్వాన్ని కలిగి ఉండే) ద్వంద్వ సభ్యత్వాన్ని వదిలి వేయాలని చెప్పారు. జనసంఘ్ నాయకులు ప్రాథమికంగా వారి విధేయతను ఆరెస్సెస్ కు చూపించారు కాబట్టి వారు జనతాపార్టీని వీడి 1980లో భారతీయ జనతాపార్టీని ఏర్పాటు చేసుకున్నారు.

హిందూ జాతీయవాద భావజాలంలో పెంపొంది, శిక్షణ పొందినప్పటికీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ "గాంధేయ సోషలిజం" తన లక్ష్యంగా ఆ నినాదాన్ని ముందుకు తీసుకొని వచ్చింది. కానీ ఎన్నికల రంగంలో బీజేపీకి రావాల్సినంత ఊపు రాక పోవడంతో వెంటనే అది బాబ్రీ మసీదు, రామ మందిరం సమస్యల్ని ప్రధాన అంశాలుగా చేపట్టింది. అది ముస్లిం వ్యతిరేక హింస, ప్రజల్ని మతాల వారిగా విభజించడానికి దారి తీసింది, ఆ రకంగా జాతీయ రాజకీయాల్లో బీజేపీ స్థానం క్రమంగా కొనసాగింది.

బీజేపీ భాగస్వామిగా ఉన్న ఆరెస్సెస్ సమ్మేళనం ప్రధానమైన విధానాల్ని, సంవత్సరానికి ఒకసారి ఆరెస్సెస్ సర్సంగ్ చాలక్ అధ్యక్షతన జరిగే 'అఖిల భారతీయ ప్రతినిధి సభ' (అఖిల భారత ప్రతినిధుల సమావేశం) సమన్వయం చేస్తుంది. బీజేపీ మరింత శక్తివంతంగా మారిపోవడంతో ఆరెస్సెస్‌కు ప్రభుత్వ యంత్రాంగంలోకి చొరబడేందుకు, పని చేసేందుకు మరికొంత స్థలం లభించింది. 2014 నుండి ఆరెస్సెస్ శాఖల సంఖ్య భారీస్థాయిలో పెరిగింది. 2022-23 అఖిల భారతీయ ప్రతినిధి సభ నివేదిక ప్రకారం, ఆరెస్సెస్ దేశంలో 8500 కొత్త శాఖలను (ప్రతిరోజు సమావేశం జరిగే) ప్రారంభించింది. మొత్తం శాఖల సంఖ్య గత సంవత్సరం 60,117 ఉంటే, నేడు అవి 68,651 శాఖలకు అంటే 12శాతం పెరిగాయి. ప్రస్తుత బీజేపీ పాలనా కాలంలో ఆరెస్సెస్ పని ఎంత వేగంతో విస్తరిస్తుందో శాఖల సంఖ్యలోని పెరుగుదల తెలియజేస్తుంది. పని విభజన అనేది ఆరెస్సెస్, బీజేపీ పనిలో ఉండే ముఖ్యమైన లక్షణం. ఒక మాతృ సంస్థగా ఉన్న ఆరెస్సెస్, హిందూ రాజ్య స్థాపన దిశగా సాగేందుకు మార్గాలను వేస్తుంది.

> స్వాతంత్య్ర పోరాటకాలంలో "భారతీయ చైతన్యం" పెరుగుతున్న సందర్భంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) స్థాపించబడింది. బహుళత్వం, వైవిధ్యం లేక భిన్నత్వాలపై ఆధారపడి భారత దేశ వలసవాద వ్యతిరేక స్వాతంత్య్రపోరాటం ఏర్పడింది. సామాజిక సమానత్వం కోసం ఉధృతమవుతున్న దళిత పోరాటమే ఆరెస్సెస్ స్థాపనకు ప్రధానమైన కారణం. ఈ హిందూ జాతీయవాద సంస్థ ఏర్పాటు ముస్సోలినీ, హిట్లర్ జాతీయవాదం నుండి కూడా ప్రేరణ పొందింది. హిందూ జాతీయవాదానికి అంకితమైన మరొక సంస్థ అయిన హిందూ మహాసభ వలె కాక, ఆరెస్సెస్ ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దూకడం కంటే కూడా హిందూ జాతీయవాదం భావజాలంలో స్వయం సేవకులకు, ప్రచారక్‌లకు శిక్షణ ఇవ్వడం పైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించింది. ఈ క్రమంలోనే ఆరెస్సెస్ వివిధ సంస్థల్ని స్థాపించడం ప్రారంభించింది.

నడ్డా ప్రస్తావించిన ప్రస్తుత విషయాన్ని బీజేపీ ఎన్నికల వ్యూహం, ఆరెస్సెస్‌తో దానికున్న సంబంధాల సందర్భంలోనే అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇది ఏ రకంగా కూడా మాతృ సంస్థకు, దాని రాజకీయ సంతతికి మధ్య విభజన మార్గాల గానం కాదు. స్థిరమైన నియంతృత్వం చెలాయించే అనేక ఏకపక్ష జాతీయ వాదాలకు ప్రజాస్వామిక స్వేచ్ఛలను బలహీనపరిచి, తుడిచి పెట్టేందుకు మహోన్నతమైన ప్రతిష్ట ఉండాల్సిన అవసరం ఉంది. హిందూ రాజ్యం ఎజెండాను ముందుకు తీసుకొని పోవాలంటే మోడీ జీవితానికంటే మించిన ప్రతిష్ట అవసరం. ఇంకోమాటలో చెప్పాలంటే, మోడీ ప్రతిష్ట, వ్యక్తిత్వ ఆరాధన ఏ రకంగా కూడా ఆరెస్సెస్ సమ్మేళనం ఎజెండాకు విరుద్ధంగా లేదు. ఒకవేళ ఏదైనా ఉంటే, అది వారి లక్ష్యాలకు అపరిమితమైన మార్గాల్లో సహాయపడుతుంది.

("ద వైర్" సౌజన్యంతో)
అనువాదం: బోడపట్ల రవీందర్,
9848412451



విద్యాసంస్థల్లో ఫీజుల దందా

- నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలి
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే రూపకల్పన చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- విద్యారంగంలో వ్యాపార ధోరణి ప్రమాదకరం : జస్టిస్ బి చంద్రకుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దందా రోజురోజుకు పెరిగిపోతోంది. వాటి నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తేవాలి. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ఆ చట్టం రూపుదిద్దుకోవాలి'. అని శాసన మండలి సభ్యులు ఎ నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన 'తెలంగాణ రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ-ఆవశ్యకత' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో చాలా చోట్ల అనుమతులు లేకుండా సీబీఎస్ఇ, ఐబీసీఎస్ఇ, ఐజీసీఎస్ఇ లాంటి పేర్లతో నూతన కర్యూలమ్ పేరుతో విద్యాసంస్థలు లక్షలాది రూపాయల ఫీజులు దండుకుంటున్నాయన్నారు. కనీస ప్రమాణాలు పాటించకుండా, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ట్రెనింగ్ ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులిచ్చి బాగుచేస్తే.. ప్రభుత్వ విద్యాసంస్థల ముందు ఎంత పెద్ద కార్పొరేటైనా నిలబడవని చెప్పారు. ప్రయివేట్ వర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలకున్న ఫీ రెగ్యులేషన్, పాఠశాల విద్యలో ఎందుకుండవని ప్రశ్నించారు. పాఠశాల విద్యలో కూడా ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీలో ఈ చట్టం ప్రవేశ పెట్టి అమలు పర్చాలని విజ్ఞప్తి చేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ విద్యలో వ్యాపార ధోరణి ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యావిధానం అసమానతలు పెంచుతుందని వివరించారు. ఆ సంస్థలు సామాజిక స్పృహతో కాకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. చట్టాలెన్నొచ్చినా అమలు చేసే వాళ్లలో చిత్తశుద్ధి లేదని చెప్పారు. విద్యాసంస్థలు లాభాలు లేకుండా సేవాధకృధంతో పని చేయాలని సుప్రీంకోర్టు ఒక కేసులో తెలిపిందని గుర్తు చేశారు. అందుకే సామాన్యులకు విద్య అందుబాటులో ఉండాలంటే రాష్ట్రంలో ఫీజులను నియంత్రణ చేసే వ్యవస్థ ఉండాలన్నారు. విద్యార్థి సంఘాలు చేసే పోరాటంలో కలిసి నడుస్తామని తెలిపారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్ కార్యచరణ తీర్మానాన్ని ఈ సందర్భంగా ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఫీజులు నియంత్రణ కోసం గత ప్రభుత్వం మంత్రుల ఉపసంఘం, ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ వేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ సంస్థల్లో భాగస్తులుగా ఉన్న బీఆర్ఎస్ లీడర్లే కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తీవాచీ పరిచి స్వాగతం చెప్పారని గుర్తు చేశారు. దేశంలో 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ కోసం ఆయా ప్రభుత్వాలు చట్టాలు తీసుకొచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నూతన ప్రభుత్వం ఆ దిశగా చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్‌ను ప్రభుత్వ నియంత్రణ చట్టంలో ప్రత్యేక కేటగిరీగా చేర్చాలని సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ మాట్లాడుతూ ఫీజులను దండుకుంటున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని, విద్యా కేంద్రాలను అక్షరాలు అమ్మే దుకాణాల కింద మార్చిన కార్పొరేట్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని చెప్పారు. వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, పీడీయస్‌యూ, ఐఎస్‌యూ సంఘాల నేతలు పుట్టా లక్ష్మణ్, మణికంఠ రెడ్డి, రామకృష్ణ, ఆజాద్,పాపని నాగరాజు, నితీష్(ఎఐడీఎస్ఓ), సాంబ(పీడీఎస్‌యూ), ఎ.విజయ్ (పీడీఎస్‌యూ విజృంభణ) మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టసాధనకు ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి వందన సమర్పణ చేయగా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎం.మమత, డి.కిరణ్, బి.శంకర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్ ,రమ్య, చౌహాన్ ,నగర ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్, ప్రశాంత్, శ్రీమాన్, సహాన, సుష్మ, విఘ్నేష్, చరణ్ శ్రీ, సుమశ్రీ, అజయ్, సాత్విక్, ఎన్పీఆర్డీ రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకట్, హైదరాబాద్ జిందాబాద్ నాయకులు వీరన్న, తల్లిదండ్రులు సంఘం నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్...పెండింగ్...

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ ఆరోగ్య ఖర్చులు, ప్రతి నెలవారీ చెల్లింపులు ముడిపడి ఉంటాయి. దీనికి తోడు నెల వారీగా జీతాలు రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీలకు అప్పులు చేసి కాలం వెళ్లదీయాల్సి వస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు. వైద్యారోగ్యశాఖ అత్యవసర సేవల కారణంగా రోజు వారీ టార్గెట్లను పూర్తి చేసేందుకు విధుల నిర్వహణలో పరుగులు తీయిస్తూ, జీతాలను మాత్రం సమయానికి ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులను కలిసినా ప్రయోజనం ఉండటం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా సర్కారు స్పందించాలని కోరుతున్నారు.

నిర్లక్ష్యం వీడకుంటే నిరవధిక సమ్మె : కె.యాదానాయక్

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడకుంటే అవసరమైతే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ హెచ్చరించారు. నిత్యం రోగులకు సేవలందిస్తున్న ఉద్యోగుల యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. సిబ్బంది బాగోగులను ప్రభుత్వం సరిగ్గా చూసుకుంటే రోగులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ ఉంచడం సరికాదనీ, దీంతో ఉద్యోగులు కుటుంబాలు గడవక, అప్పులు పుట్టక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యారోగ్యశాఖలో ఎన్ హెచ్ఎం, 104 తదితర విభాగాల్లో పని చేస్తున్న వారి సేవలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారీ ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్ర అవతరణ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సీఎస్ శాంతి కుమారి
- పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్, డీజీపీ
- పోలీసుల రిహార్సల్ కవాతు



నవతెలంగాణ-బేగంపేట

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2న అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. ఈ వేడుకలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ ముస్తాబవుతున్న నేపథ్యంలో శుక్రవారం సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా ఏర్పాట్లను పరిశీలించారు. స్టేజీ నిర్మాణం, వీవీఐపీ, సాధారణ పబ్లిక్ గ్యాలరీలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా చర్యలపై అధికారులతో చర్చించారు. ఎంతో మంది వీవీఐపీలు రానున్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. పరేడ్ మైదానంలో పోలీసుల కవాతు, తెలంగాణ సంస్కృతి ప్రతిభను వెల్లడించేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా స్టేజీ నిర్మాణాన్ని చేస్తున్నట్టు వివరించారు.

రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు, కీలక వ్యక్తులకు సన్మాన కార్యక్రమం ఉన్న నేపథ్యంలో సుమారు 2000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఉంటుందన్నారు. రిహార్సల్స్‌లో భాగంగా పోలీసులు నిర్వహించిన కవాతును సీఎస్, డీజీపీలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐజీ సంజయ్ కుమార్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

- మృతదేహానికి ఎస్పీ నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

అప్పుల బాధ తాళలేక హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాధితుని గృహం వద్ద జరిగింది. మహబూబాబాద్ పట్టణంలోని పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బత్తిని మనోహర్.. భార్య ఇద్దరు కుమారులతో జీవనం సాగిస్తున్నాడు. కాగా, కొద్దిరోజులుగా అప్పులతో ఆర్థికంగా చితికిపోవడంతో మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మానుకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మానుకోట ప్రభుత్వ ఆస్పత్రిలో బత్తిని మనోహర్ మృతదేహానికి ఎస్పీ రామ్నాథ్ కేకన్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణించిన వ్యక్తి చివరి కార్యానికి పోలీస్ వెల్ఫేర్ తరపున ఫ్యూనరల్ చార్జెస్ కింద రూ.20 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కాగా, హెడ్ కానిస్టేబుల్ పెద్ద కుమారుడు మధుకర్ ఇటీవల పోలీస్ ఉద్యోగం పొంది ట్రెనింగ్‌లో ఉన్నారు. రెండో కుమారుడిని ఆస్ట్రేలియాకు పంపించేందుకు ఈ అప్పులు చేసినట్టు తెలుస్తోంది.

స్కూళ్లలో పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ అమ్మకాలపై నిషేధం

- నిరంతర పర్యవేక్షణ : హైదరాబాద్ డీఈవో రోహిణి సర్క్యులర్ జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఇక నుంచి యూనిఫాం, పుస్తకాలు, ఇతర స్టేషనరీ అమ్మకుండా నిషేధం విధిస్తూ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా పరిధిలోని మండల ఉప విద్యాధికారులు, ఇన్‌స్పెక్టర్లకు ఈనెల 27న ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిధిలోని స్టేట్ సిలబస్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ బోధించే అన్ని ప్రయివేట్ స్కూళ్లలో యూనిఫామ్, షూస్, బెల్ట్‌ల అమ్మకాలు జరగకుండా చూడాలని మండల విద్యాధికారులను ఆదేశించారు. పాఠశాలల ఆవరణలో విక్రయాలు జరగకుండా పర్యవేక్షించేందుకు మండలాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నిబంధనలను అతిక్రమించిన పాఠశాలలు, యాజమాన్యంపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడకూడదని చెప్పారు. దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లను ఆదేశించారు. అయితే, కోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాల కౌంటర్‌లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే.. అవి వాణిజ్యేతరంగా, లాభాపేక్ష లేకుండా ఉండాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డీఈవో హెచ్చరించారు.

ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల పట్ల చిన్నచూపు తగదు

- ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల పట్ల పాఠశాల విద్యాశాఖ చిన్నచూపు చూడడం తగదని ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం తెలిపింది. ఈ మేరకు ఆ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు టి అజయ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్, కోశాధికారి టి శ్రీనివాసాచారి, నాయకులు జగదీశ్, శ్రీకాంత్‌రెడ్డి, మధు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆరు, ఏడో తరగతి గణితం సబ్జెక్టును బోధించాలంటూ ఇటీవల విద్యాశాఖ ఇచ్చిన 11143 మెమోను సవరించాలని డిమాండ్ చేశారు. తమకు బలవంతంగా బోధించాలని చెప్పడం సమంజసం కాదని తెలిపారు. ఈ విషయాలను సమగ్రంగా పరిశీలించి ఆ ఉత్తర్వులను సవరించాలని కోరారు.

గురుకులాల్లో అన్నీ సమస్యలే...

మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం
రోగాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు



- బడ్జెట్ విడుదలలో సర్కారు నిర్లక్ష్యం
- పేరుకు పోయిన బకాయిలు
- పలచబడుతున్న మెనూ
- పౌష్టికాహారం ఉత్తమాటే..
- ఈ ఏడాదైనా పరిష్కారం అయ్యేనా?
- విద్యార్థుల్లో ఆందోళన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పేదోళ్ల పిల్లలే పెద్ద ఎత్తున చదువుకుంటున్నారు. వారి సంక్షేమం, విద్యాభివృద్ధికి గురుకులాలు ఎంతగానో తోడ్పాటునందిస్తున్నాయని ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. కానీ..వాటిని అభివృద్ధి చేయటంలో ప్రభుత్వాలు తగిన రీతిలో ఆసక్తి కనపర్చటం లేదు. 'నాసి రకం ఆహారంతో విద్యార్థులకు అనారోగ్యం', 'గురుకులం..రోగాల కలకలం', ' గురుకుల విద్యార్థులకు అస్వస్థత', 'బాత్రూంలు లేక అవస్థలు', 'తిరగని ఫ్యాన్లు..నీళ్లరాని నల్లాలు' ఇత్యాది శీర్షికలతో బ్యానరు వార్తలు రాష్ట్రంలోని ఏదో ఒక గురుకులం నుంచి అచ్చువుతున్న తీరు సాధారణంగా మారింది.

కొత్త సర్కారు..సమస్యలు తీర్చేనా?

కొత్త సర్కారు కొలువుదీరింది. ఈ ప్రభుత్వమైనా గురుకులాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పూనుకుంటుందా? పాత సర్కార్ తోవలోనే పయనిస్తుందా? అనే చర్చ విద్యార్థుల్లో సాగుతోంది. నాసిరకం భోజనంతో విద్యార్థులు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. చలి వణికిస్తున్న తరుణంలోనూ చన్నీటి స్నానాలే చేయాల్సి వస్తోంది. అరకొర సౌకర్యాలతో విద్యార్థులు జబ్బుల బారిన పడుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణ సరిగా లేకపోవడంతో పాటు పూర్తి స్థాయిలో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆహారం సరిగా లేక..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గురుకుల హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో ఆందోళన ఉంది. సీజనల్ వ్యాధులతో విద్యార్థులు భయంభయంగా ఉంటున్నారు. నెలల తరబడి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆహార నాణ్యతపై ప్రభావం పడుతోంది. ఫలితంగా సాయంత్రం స్నాక్స్, అరటిపండ్లు, గుడ్లు, చికెన్ అందించాల్సిన దానికంటే తక్కువగా అందిస్తున్నారు. గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామనే ఉత్తిమాటలు కట్టిపెట్టి, వారికి తగినవిధంగా మెనూను కేటాయించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

పేరుకుపోయిన బకాయిలు.. విడుదలలో నిర్లక్ష్యం

సంక్షేమ హాస్టళ్ల మౌలిక వసతులకోసం విడుదల చేయాల్సిన బడ్జెట్‌ను ప్రభుత్వం సకాలంలో రిలీజు చేయటం లేదు. దీంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణ కోసం గడిచిన విద్యాసంవత్సరంలో సుమారు రూ. 5,480కోట్లు, ఒక్క గురుకులాలకే రూ.35కోట్లకు పైగా బకాయిలున్నాయని తెలుస్తున్నది. నిత్యావసర ధరలు పెరుగుతున్నాయి. అందుకనుగుణంగా మెనూ చార్జీలు పెరగటం లేదు. మరో పక్క అద్దె భవనాల్లో హాస్టళ్ల నిర్వాహణ కొనసాగుతున్నది. సరైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని పరిష్కరించాల్సింది సర్కారే.. కానీ కేటాయించిన బడ్జెట్‌ను విడుదల చేయటంలో నిర్లక్ష్యమే కొనసాగుతున్నది.

ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలి

- పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి
- పోడు పట్టాల పంపిణీ ప్రారంభించాలి
- తునికాకు బోనస్ వెంటనే కూలీల ఖాతాలో వేయాలి : మాజీ ఎంపీ, టీఏజీఎస్ అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలనీ, పెండింగ్‌లో ఉన్న పోడు పట్టాల పంపిణీ ప్రారంభించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పోడు సాగు చేస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి భూముల గుంజుకుంటున్నారని తెలిపారు.

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తపాలాపూర్‌లో కొలం ఆదివాసీ ఆత్రం రాజుపై దాడి చేసి జైలుకు పంపారని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఖండిస్తున్నామని తెలిపారు.

ఏజెన్సీలో పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను వెంటనే కూలీల ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. టీఏసీ ఏర్పాటు చేసి ప్రతి మూడు నెల్లకోసారి సమావేశాలను జరపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తొడసం భీంరావు, రవికుమార్, సహాయ కార్యదర్శులు ఎర్మ పున్నం, ఆత్రం తనుష్, బైరి సోమేష్, తొడసం శంబు, కమిటీ సభ్యులు మడవి నాగోరావ్, ఊకే విష్ణు, మాలశ్రీ, అశోక్, కోట శ్రీనివాస్, అశోక్, నాగేశ్వరావు, మడవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాష్‌నగర్‌లో లో ప్రెషర్‌ను నివారించాలి

- ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ-బేగంపేట్

మంచినీటి సరఫరాలో లో ప్రెషర్ సమస్యను నివారించాలంటూ శుక్రవారం పలువురు మహిళలు హైదరాబాద్‌లోని ప్రకాష్‌నగర్‌లో సెక్షన్ వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల రోజులుగా మంచి నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. లో ప్రెషర్ సమస్య కారణంగా నీళ్ళు సరిగ్గా రావడం లేదన్నారు. ఈ విషయం గురించి వాటర్ వర్క్స్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై సిబ్బందిని అడిగితే తమ ప్రాంతంలో మోటార్లు ఏర్పాటు చేస్తున్నారని చెబుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

లంచావతారులు



- భూవివాదంలో మూడు లక్షలు తీసుకుంటూ చిక్కిన సీఐ, ఎస్ఐ
- ఎల్‌వోసీ కోసం లంచం.. ముగ్గురు ఇంజినీర్లు, సర్వేయర్ అరెస్ట్
- వరుసగా ఏసీబీ దాడులు

నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

రాష్ట్రంలో ఏసీబీ అధికారులు విస్తృత దాడులు నిర్వహిస్తూ అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. నాలుగు రోజుల కిందట రవాణా శాఖలో పెద్దఎత్తున తనిఖీలు నిర్వహించిన అధికారులు పలువురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖకు చెందిన ముగ్గురు ఇంజినీర్లు, ఓ సర్వేయర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం రాచకొండ పోలీసు కమిషనరేట్ కుషాయిగూడ పోలీసు స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు.. సీఐ, ఎస్ఐతోపాటు మరో వ్యక్తి లంచం తీసుకుంటుండగా అరెస్టు చేశారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడకు చెందిన భరత్ రెడ్డికి.. మరో వ్యక్తితో భూమి తగాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు ఇరువురిపై రెండు కేసులు నమోదు చేశారు. అయితే ఆ కేసులపై భరత్ రెడ్డి హైకోర్టుకు వెళ్లడంతో అతనిపై ఉన్న కేసుల్లో మార్పులు చేయాలని కోర్టు ఆదేశించింది. భరత్ రెడ్డిపై ఉన్న కేసును పూర్తిగా తొలగించడానికి కుషాయిగూడ పోలీసు స్టేషన్ ఎస్ఐ షఫీ, సీఐ వీరాస్వామి డబ్బులు డిమాండ్ చేశారు. దాంతో ఉపేందర్ అనే మధ్యవర్తి ద్వారా మూడు లక్షల రూపాయలకు ఒప్పందం చేసుకున్నారు. ఈ విషయాన్ని బాధితుడు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. వారి సూచనల మేరకు ఒప్పందం ప్రకారం శుక్రవారం భరత్ రెడ్డి నుంచి మధ్యవర్తి ద్వారా మూడు లక్షల రూపాయలు తీసుకుంటుండగా అక్కడే నిఘా వేసిన ఏసీబీ అధికారులు ఎస్ఐ షఫీ, సీఐ వీరాస్వామితోపాటు ఉపేందర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

భవన నిర్మాణానికి ఎల్‌వోసీ కోసం రూ.2.50లక్షల డిమాండ్

రంగారెడ్డి జిల్లా నెక్నాంపూర్‌లో భవన నిర్మాణానికి ఎల్‌వోసీ కోసమని మణికొండకు చెందిన బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారులను ఆశ్రయించాడు. ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ కుమార్ ముగ్గురూ రూ.2.50లక్షల లంచం ఇస్తేనే పనవుతుందని చెప్పారు. అదేవిధంగా, సర్వే చేయాలంటే రూ.40వేలు లంచం ఇవ్వాలని సర్వేయర్ గణేష్ డిమాండ్ చేశాడు. అందుకు అంగీకరించిన బాధితుడు తొలుత రూ.1.50 లక్షలను అప్పగించాడు. మిగిలిన రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. ఆ డబ్బులను గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని చెప్పడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష ఇస్తుండగా అక్కడే నిఘా వేసిన ఏసీబీ అధికారులు.. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భన్సీలాల్, అసిస్టెంట్ ఇంజినీర్స్ కార్తీక్, నిఖేష్‌కుమార్ ముగ్గురిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న సర్వేయర్ గణేష్ (గండిపేట్ ఎమ్మార్వో కార్యాలయంలో పని చేస్తున్నాడు) అక్కడి నుంచి జారుకున్నాడు. అతని ఆచూకీ కోసం ఏసీబీ అధికారులు సుమారు 4గంటల పాటు గాలించి అరెస్టు చేశారు. నలుగురిని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో అప్పగించారు.

18 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

- టోల్గేట్ వద్ద అధికారుల తనిఖీ



నవతెలంగాణ- ఉండవల్లి

సుమారు రూ. 9 లక్షల విలువ చేసే 18 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడినట్టు వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు. జాతీయ రహదారి(44) మీదుగా బొలేరో వాహనంలో తరలిస్తుండగా టోల్గేట్ వద్ద తనిఖీల్లో దొరికినట్టు చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున గద్వాల సమీపంలోని టోల్‌గేట్ వద్ద వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బొలేరో వాహనంలో తరలిస్తున్న 18 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. డ్రైవర్ కోటేశ్వరరావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. నంద్యాల నుంచి ఆర్మూరుకు విత్తనాలు తరలిస్తున్నట్టు తెలిసింది. నకిలీ విత్తనాలను ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు దర్యాప్తు చేశారు. అలాగే పట్టుబడిన విత్తనాలను సీజ్ చేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపించామని వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు.

ఆర్థిక అవసరాలకే శిశువు కిడ్నాప్

- నిందితుల అరెస్టు, రిమాండ్
- తల్లి చెంతకు చేరిన శిశువు : శంషాబాద్ జోన్ డీసీపీ కే.నారాయణరెడ్డి



నవతెలంగాణ-శంషాబాద్


ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసమే నెలలు నిండని ఓ పసికందును అపహరించిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కె.నారాయణరెడ్డి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. శంషాబాద్‌లో ఒక మహిళ కాగితాలు ఏరుకుని జీవనం సాగిస్తూ జాతీయ రహదారి ఫ్లైఓవర్ కింద కుటుంబ సభ్యులతో కలిసి ఉంటోంది. ఈ నెల 27వ తేదీన తన పెద్ద కూతురు అంజలితో పాటు నెల వయస్సున్న చిన్న కూతురు అమ్ములుతో కలిసి పడుకుంది. శంషాబాద్ సిద్ధాంతి గ్రామంలో నివాసం ఉంటున్న నిందితులు దండు హనుమంతు, దండు చందన, బొంగపాటి స్వాతి కల్లు కాంపౌండ్లు, ఇతర చోట్ల మద్యానికి అలవాటుపడ్డారు. సక్రమంగా పనులు దొరకక ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మద్యం తాగే సమయంలో వారు ఎలాగైనా డబ్బులు సంపాదించాలని ఆలోచించారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలు దొరికితే అమ్ముకుని డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. వారి ఆలోచన ప్రకారం శంషాబాద్ జాతీయ రహదారి - 44 కింద నివసిస్తున్న వ్యక్తుల దగ్గరికి వెళ్లి రాత్రి 8.45 గంటల సమయంలో ఆ ముగ్గురు నిందితులు కలిసి సుమారు నెలరోజులు ఉన్న శిశువును అపహరించారు. తన కూతురు కనిపించడం లేదని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో అప్రమత్తమైన పోలీసులు వాళ్లు నివసిస్తున్న ప్రదేశంతో పాటు వివిధ ప్రదేశాల్లో 22 సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉదయం 8 గంటల సమయంలో సిద్ధాంతిలో పిల్లలను అపహరించిన వారిని పట్టుకొని వారి వద్ద నుంచి శిశువును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న శిశువును తన తల్లి వద్దకు చేర్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.రామ్‌కుమార్, ఏసీపీ కేఎస్ రావు, సీఐ బాలరాజు, ఎస్‌ఓటీ పోలీసులు ఈ కేసులో ప్రత్యేక చొరవ తీసుకొని చాకచక్యంగా నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసులకు రివార్డులు అందజేస్తామని డీసీపీ తెలిపారు. చిన్నపిల్లలను ఎత్తుకెళ్లడానికి ఇటీవల కొంతమంది ఆయా ఏరియాల్లో సంచరిస్తున్న కారణంగా అనుమానితులు ఎవరైనా తారసపడితే చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యార్థినిపై కామాంధుడి కన్ను

గర్భవతి అయిన విద్యార్థిని

- అబార్షన్ చేయించడంతో పరిస్థితి విషమం
- నిందితుడి అరెస్టు, రిమాండ్
- రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘటన

నవతెలంగాణ-చేవెళ్ల


ఫైల్

పదో తరగతి విద్యార్థినిపై కన్నేసిన ఓ కామాంధుడు.. ఆమెను గర్భవతిని చేశాడు. అనంతరం అబార్షన్ చేయించడంతో ఆమె ఆరోగ్యం విషమించింది. దాంతో బాలికను గాంధీ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్లకు చెందిన కోజ్జంకి సుదర్శన్ అదే గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని(17)పై కన్నేశాడు. ఆమెతో పరిచయం పెంచుకుని బాలికను స్కూల్‌లో దింపుతానని చెప్పి తన కారులో ఎక్కించుకుని పాఠశాలలో దింపాడు. దాంతో అతన్ని నమ్మిన బాలిక పలుమార్లు అతనితో వెళ్లింది. ఒక రోజు చేవెళ్ల పరిధిలోని నిర్మానుష ప్రదేశానికి బాలికను తీసుకెళ్లిన నిందితుడు.. ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. ఇలా పలుమార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చింది. విషయం ఎవరికీ తెలియకుండా ఉండేందుకు ఓ ఆస్పత్రిలో అబార్షన్ చేయించడంతో ఆమె అనారోగ్యానికి గురైంది. దాంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఆ విద్యార్థిని గాంధీ ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. బాలిక తండ్రి బుచ్చయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా.. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతడు ఉపయోగించిన కారునూ సీజ్ చేశారు. ఇదిలా ఉండగా నిందితుడు సుదర్శన్‌కు గతంలోనే పెండ్లి కాగా ఒక కుమారుడు ఉన్నాడు.

టీశాక్స్‌లో ఆగని అవకతవకలు

- నియామకాల్లో నిబంధనలకు తూట్లు?
- మెరిట్ అభ్యర్థులకు అన్యాయం
- అనర్హులకు పోస్టింగ్‌లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో చోటు చేసుకుంటున్న అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి.. రాష్ట్రంలో సర్కారు మారినా... టీశాక్స్ లో మాత్రం పాత పోకడలే కనిపిస్తున్నాయి.

తమకు నచ్చిన వారికి పోస్టింగ్ ఇప్పించుకునేందుకు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఉద్యోగుల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. అధికారుల పక్షపాత ధోరణి కారణంగా ప్రతిభావంతులైన అభ్యర్థులకు అన్యాయం జరిగి, అనర్హులు పోస్టింగ్‌లు దక్కించుకుంటున్నారు.

ఇటీవల నియమించిన ఏఆర్టీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ నియామకంలో నిబంధనలు పాటించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనగామ జిల్లా ఆస్పత్రి ఏఆర్టీ సెంటర్‌లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఈ పోస్టును భర్తీ చేసినట్టు తెలుస్తున్నది. గతేడాది ఆగస్టు నెలలో ఈ పోస్టు భర్తీ కోసం శాక్స్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను నియమించారు. అయితే ఇతర కారణాలతో వారు రాజీనామాలు చేయడంతో మళ్లీ భర్తీ చేయాల్సి వచ్చింది.

దీంతో నియామక ప్రక్రియ ప్రకారం... ఆ తర్వాత మెరిట్ స్థానంలో ఉన్న వారిని పిలవాల్సి ఉంటుంది. ఒకవేళ వారు ఫోన్ కాల్స్‌లో అందుబాటులో లేకపోయినా...ఈమెయిల్ ద్వారా సమాచారం ఇవ్వాలని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిబంధనలు చెబుతున్నాయి.

అయితే ఇవేమి పాటించకుండా మెరిట్‌లో లేని డాక్టర్‌ని తీసుకువచ్చి హడావుడీగా రాటిఫికేషన్ ఫైల్‌ను శాక్స్ డైరెక్టర్‌కు పంపించి మెరిట్‌లో లేని డాక్టర్‌ను నియమించినట్టు తెలుస్తున్నది. దీనిపై నియామక ప్రక్రియలో మెరిట్ కనబరిచిన ఇద్దరు అభ్యర్థులు హైదరాబాద్‌లో టీశాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై ఇప్పటికే ప్రాజెక్ట్ డైరెక్టర్ జేడీ (సీఎస్టీ)ని వివరణ కోరినట్టు విశ్వసనీయ సమాచారం. తరచూ వివాదాస్పద నిర్ణయాలతో అసలు లక్ష్యం మరుగున పడుతున్నది. హెచ్ఐవి ప్రబలకుండా చూడటం, ఆ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలందించాలనే ఉదాత్తమైన లక్ష్యంతో ఏర్పడిన టీశాక్స్ మెరుగ్గా పని చేయాలంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. టీశాక్స్‌ను ప్రక్షాళన చేస్తే తప్ప పూర్వ వైభవం వచ్చే అవకాశం కనిపించడం లేదు.

వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

సీతారాంపల్లి గ్రామాన్ని కలెక్టర్, సీపీ సందర్శించాలి : కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి గ్రామంలో దళిత స్వాములు మాలాధారణ చేసి గుడిలోకి ప్రవేశిస్తే కుల దురహంకారంతో వారిని గుడినుంచి గెంటేసి వివక్ష పాటించిన దొంగల శ్రీకాంత్ రెడ్డి, గుర్రం భూమిరెడ్డి, చింతల మహేష్ గౌడ్ లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. తక్షణమే వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలన్నారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలో జరిగిన ఘటనపై తమ సంఘం జిల్లా నాయకత్వం వివరాలు సేకరించిందని తెలిపారు. మిట్టపల్లి కిషన్, సందీప్ , ఆంజనేయులు, సుమన్, శ్రీకాంత్ హనుమాన్ మాలాదరణ ధరించారనీ, వీరిని గుడిలో నుంచి పెత్తందారులు వెళ్లగొట్టారని పేర్కొన్నారు. దేవుని మాల వేసుకుంటే కూడా దళితులు అపవిత్రులౌతారా? అని ప్రశ్నించారు.

బీజేపీ నేత బండి సంజయ్ పదే పదే హిందూ ధర్మం గురించి గప్పాలు కొడుతున్నారు కదా? దళితులను గుడి నుంచి ఎందుక గెంటివేశారో చెప్పాలని నిలదీశారు. మాదిగలను గుడిలోకి రానివ్వకుండా గెంటేసిన ఘటనపై మంద కృష్ణ మాదిగ స్పందించాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి చెప్పినట్టు...

- వేలమంది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?: కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా వేలాది మంది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. ఎవరనేది నెటిజన్లు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఆ పోస్టుకు అమరవీరుల స్థూపం ఫొటోను జతచేశారు. తెలంగాణ సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు దారుణంగా వ్యవహరించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో వేలమంది ఎవరివల్ల అమరులయ్యారు..? అమరువీరుల స్థూపం ఎవరివల్ల నిర్మించాల్సి వచ్చింది..? అంటూ ప్రశ్నలు ప్రశ్నల సంధించారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని వేరుగానే ఉంచాలని,

ఆంధ్రాతో కలుపవద్దని పోరాడిన విద్యార్థులపై సిటీ కాలేజీ దగ్గర కాల్పులు జరిపింది ఎవరు..? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది ఎవరు..? 1971 పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లలో తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) పార్టీని గెలిపిస్తే.. ఆ పార్టీని మాయం చేసింది ఎవరు..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

BANKA BIOLOO LIMITED

R/o: A-109 Express Apartments, Lakdi ka Pool, Hyderabad - 500004
C/o: Prestige Phoenix, 5 th floor, 1405, Uma Nagar, Begumpet, Hyderabad - 500016
+91 8688825013 • info@bankabio.com • www.bankabio.com • CIN: L90001TG2012PLC082811

31.03.2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ రెండింటి) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	1675.46	5074.11	4295.56	1643.30	5049.06	4305.09
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	15.50	41.42	414.78	(9.39)	(56.33)	362.41
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	15.50	41.42	414.78	(9.39)	(56.33)	362.41
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	2.29	32.65	307.64	(24.68)	(67.11)	253.89
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	17.89	48.25	313.44	(9.07)	(51.50)	259.70
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు 10/- చొప్పున)	1084.66	1084.66	1084.66	1084.66	1084.66	1084.66
రిజర్వులు (బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	3035.06	3035.06	2974.28	2887.33	2887.33	2925.24
వాటా ఒక్కింటికి రాబడి (త్రైమాసికం కొరకు వార్షికం కానిది) ఎ) బేసిక్	0.02	0.30	2.84	(0.22)	(0.60)	2.39
బి) డైల్యూటెడ్	0.02	0.30	2.84	(0.22)	(0.59)	2.39

గమనికలు:
1) పై పేర్కొన్న స్టాండ్‌అలోన్ మరియుకన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 30 మే, 2024నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక మరియు వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bankabio.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.nseindia.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Banka BioLoo Limited
సం/-
నమితా సంజయ్ బంక
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05017358

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-05-2024

Southern Online Bio Technologies Limited

(CIN: L72900TG1998PLC030463)

RegdOffice :A3, 3rd Floor, Office Block Samrat Complex, Saifabad, Hyderabad-500 004, Telangana, India.Phone : +91 40 2324 1999, +91 40 4434 1999, Fax : +91 40 2324 1444, E-Mail: info@sol.net.in
Corporate Office:Flat No. 602, 6th Floor, Swarna Jayanthi Complex, Beside Maitrivanam,Ameerpet, Hyderabad, 500038, Telangana, India.Phone: 040-23746600

Extract of Audited Financial Results for the Quarter and Financial Year ended 31st March, 2024

Particulars	Standalone (Rs. Lakhs) Quarter Ended 31.03.2024 (Audited)	31.12.2023 (Unaudited)	31.03.2023 (Audited)	Year Ended 31.03.2024 (Audited)	31.03.2023 (Audited)
Total Income from Operations	1,599.92	1,408.47	496.28	6,732.85	1,497.86
Net Profit / (Loss) for the period (Before Tax, Exceptional and/or extraordinary items)	(130.68)	(212.71)	(330.41)	(724.30)	(515.48)
Net Profit / (Loss) for the period before tax (After Exceptional and/or extraordinary items)	(130.68)	(212.71)	(330.41)	(724.30)	(515.48)
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items)	(130.68)	(212.71)	(330.41)	(724.30)	(515.48)
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(131.67)	(212.71)	(329.13)	(725.49)	(515.59)
Paid up Equity Share Capital	4,500.00	4,500.00	4,500.00	4,500.00	4,500.00
Reserves (excluding Revaluation Reserve)	(727.48)	595.82	(1.99)	(727.48)	(1.99)
Net worth	3,772.52	5,095.82	4,498.01	3,772.52	4,498.01
Earnings Per Share (of Rs. /- each) (for continuing and discontinued operations)					
Basic (Rs)	(0.29)	(0.47)	(0.73)	(1.61)	(1.15)
Diluted (Rs)	(0.29)	(0.47)	(0.73)	(1.61)	(1.15)

Notes:
The above is an extract of the detailed format of Quarterly / Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the LODR Regulations. The Full format of the Quarterly / Annual Financial Results are available on the websites of the BSE Ltd (www.bseindia.com) and the Company. (www.sol.net.in)

Date: May 31, 2024
Place: Hyderabad

For Southern Online Bio Technologies Limited
Sd/-
Dr Devaiah Pagidipati
Managing Director
(DIN: 05147621)

RAVILEELA GRANITES LIMITED

Address: H. No. 6-3-668/10/35, Durganagar Colony, Punjagutta, Hyderabad - 500082
CIN # L14102AP1990PLC011909 Website: www.ravileelagranites.co

31.03.2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన 3 నెలలకు 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన 3 నెలలకు 31.03.2023. ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం మరియు ఇతర ఆదాయం	807.15	825.22	3393.29	3114.05
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(199.04)	(153.30)	12.74	40.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(199.04)	(153.30)	12.74	40.72
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(201.10)	(214.05)	(60.04)	(164.62)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్రఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(198.58)	(212.47)	(57.52)	(163.04)
6	ఈక్విటీ వాటా మూలధనం	105.86	105.86	105.86	105.86
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వ్ మినహాయించి)	-	-	460.20	537.71
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్:	(1.90)	(2.01)	(0.57)	(1.54)
	2. డైల్యూటెడ్:	(1.90)	(2.01)	(0.57)	(1.54)

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఈ సారాంశాన్ని 30.05.2024న నిర్వహించబడిన కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదికల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.ravileela granites.co) మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉంటాయి.
2) గత కాలవ్యవధుల కొరకు అంకెలు అనునవి ప్రస్తుత కాలవ్యవధి యొక్క వర్గీకరణ పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీగ్రూప్ చేయబడినవి.

బోర్డు కొరకు మరియు తరపున
of Ravileela Granites Limited
సం/-
పి. సమంతా రెడ్డి
పూర్తికాలిక డైరెక్టర్ కమ్ సిఎఫ్ఓ
(DIN : 00141961)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

PADMALAYA TELEFILMS LIMITED

Regd.Off : 8-3-222/1/23, Madhura Nagar, Yousuf Guda, Hyderabad - 500 038.

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
	ఆపరేషన్ల నుండి ఆదాయం					
I	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	-	-	-	-	-
II	ఇతర ఆదాయం	2.86	4.30	3.50	12.66	20.55
III	పూర్తి ఆదాయం (1+2)	2.86	4.30	3.50	12.66	20.55
IV	వ్యయాలు					
	ఉద్యోగి ప్రయోజన వ్యయాలు	1.82	1.77	2.11	7.16	6.89
	ఆర్థిక ఖర్చులు	0.01	-	0.00	0.02	-
	ఇతర వ్యయాలు	11.22	3.05	6.02	27.09	25.82
	పూర్తి వ్యయాలు (4)	13.05	4.82	8.13	34.27	32.71
V	పన్ను ముందు లాభం/(నష్టం) (3-4)	(10.19)	(0.52)	(4.63)	(21.61)	(12.16)
VI	కాలవ్యవధి కొరకు లాభం/(నష్టం)	(10.19)	(0.52)	(4.63)	(21.61)	(12.16)
VII	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (13+14) (కంప్రైసింగ్ లాభం(నష్టం) మరియు కాలవ్యవధి కొరకు ఇతర సమగ్ర ఆదాయం)	(10.19)	(0.52)	(4.63)	(21.61)	(12.16)
VII	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడులు (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు) 1) బేసిక్	(0.06)	0.00	(0.03)	(0.13)	(0.07)
	2) డైల్యూటెడ్	(0.06)	0.00	(0.03)	(0.13)	(0.07)
Ix	ఈక్విటీ వాటా ఒక్కింటికిరాబడులు (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1) బేసిక్	(0.06)	0.00	(0.03)	(0.13)	(0.07)
	2) డైల్యూటెడ్	(0.06)	0.00	(0.03)	(0.13)	(0.07)

గమనికలు:
ఎ) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి పై పేర్కొన్న ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & ఆమోదించబడినవి మరియు 30 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
బి) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు & లిస్టెడ్ ఎంటిటీపై లభించును.
సి) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 52(4) యొక్క సబ్-క్లాజులు (ఎ), (బి) (డి) మరియు (ఇ)లో సూచించిన ఐటంల కొరకు సంబంధిత డిస్‌క్లోజర్స్ బిఎస్ఇ లిమిటెడ్‌కు పంపబడినవి మరియు యుఆర్ఎల్-https://www.bseindia.com/stock-share-price/padmalaya-telefilms-ltd/padmalayat/532350/corp-annouenements/ పై అక్సెస్ చేయవచ్చును.
డి) అకౌంటింగ్ పాలసీలలో మార్పుల కారణంగా నికర లాభం/ నష్టం, పూర్తి సమగ్ర ఆదాయం లేదా ఏదేని ఇతర సంబంధిత ఆర్థిక అంశాం(ల)పై ప్రభావం ఫుట్‌నోట్ విధానం ద్వారా డిస్‌క్లోజ్ చేయబడును.
ఇ) ఐఎన్‌డి ఏఎస్ రూల్స్/ ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభనష్టాల నివేదికలో మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలు వర్తింపనట్లుగా సర్దుబాటు చేయబడినవి.

For PADMALAYA TELEFILMS LTD
Sd/-
CFO & COMPLIANCE OFFICER

Place : Hyderabad
Date : 30th May, 2024

BHUDEVI INFRA PROJECTS LIMITED

(Formerly Known as AARV Infratel Limited)
Registered Office: 1-8-303/48/13/202, 302, 3rd Floor, Arya One, Sindhi Colony, S.P. Road, Secunderabad, Hyderabad, Secunderabad, Telangana, India, 500003

మార్చి 31, 2024తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	205.30	-	368.43	62.30
2	కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	220.98	(14.65)	121.71	32.11
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	220.98	(14.65)	121.71	32.11
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	190.82	(14.65)	91.27	32.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	190.82	(14.65)	91.27	32.11
6	ఈక్విటీ వాటా మూలధనం	510	510	510	510
7	ముగిసిన గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	(436.96)	(528.23)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్ :	4.16	(0.32)	1.99	0.70
	2. డైల్యూటెడ్ :	4.16	(0.32)	1.99	0.70

గమనిక:
1) 31.03.2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2024న నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు రికార్డుపై తీసుకోబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ అనగా www.bhudeviprojects.com పై అందుబాటులో ఉంటాయి.
3) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసిక ఫలితాలతోకలిపి ఆర్థిక ఫలితాలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మూడవ త్రైమాసికం వరకు ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు అవి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.

For Bhudevi Infra Projects Limited
(Formerly Known as AARV Infratel Limited)
సం/- భాస్కర్ కె భట్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 09463033

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

RESPONSE INFORMATICS LIMITED

CIN No. L72200TG1996PLC025871
Regd Office:- 3rd Floor, 1-89/3/4, Raghuma Towers, Hi-tech City Road, Madhapur, Hyderabad, Telangana, India-500081.

31 మార్చ్, 2024తో ముగిసిన నాల్గవ త్రైమాసికం& ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం (మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-12-2023 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-03-2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-12-2023 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	251.26	261.82	227.52	1040.85	946.43	571.88	870.92	409.59	3402.59	1128.50
2	కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (పన్ను,మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-17.29	18.79	-26.28	27.39	71.16	-157.66	57.60	-22.55	257.74	74.89
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & లేదా అసాధారణ ఐటంల తరువాత)	-27.29	18.79	-26.28	17.39	71.16	-167.66	57.60	-22.55	247.74	74.89
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1.03	18.75	-23.93	47.11	58.06	-86.04	45.91	-20.20	219.54	61.79
5	కాలవ్యవధి కొరకు పూర్తిసమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1.03	18.75	-23.93	47.11	58.06	-86.04	45.91	-20.20	219.54	61.79
6	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖవిలువ వాటాకు రూ.10/-చొప్పున)	747.64	747.64	747.64	747.64	747.64	747.64	747.64	747.64	747.64	747.64
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి రిజర్వు	0	0	0	-161.36	-208.47	0	0	0	17.89	-204.74
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	ఎ) బేసిక్	0.01	0.25	-0.32	0.63	0.78	-1.15	0.61	-0.27	2.94	0.83
	బి) డైల్యూటెడ్	0.01	0.25	-0.32	0.63	0.78	-1.15	0.61	-0.27	2.94	0.83

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన 31.03.2024తో ముగిసిన 4వ త్రైమాసికం ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు ఎక్ఛేంజి వెబ్‌సైట్లు www.bseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.responseinformaticsltd.com)పై అందుబాటులో ఉంటాయి.
2) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద మరియు విస్తృతంగా వర్తింపు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు పాలసీల క్రింద కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ నివేదిక సిద్ధం చేయబడినది. కంపెనీ మరియు దీని సబ్సిడరీ యొక్క సదరు ఆర్థిక ఫలితాలు ఐఎన్‌డి ఏఎస్ 110 'కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్'ను అనుసరించి సిద్ధం చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైన ఈ స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్కఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు. మార్పులులేని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.
4) పైన పేర్కొన్న స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు గురువారం, 30 మే, 2024న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ద్వారా రికార్డ్ చేయబడింది.
5) కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు దీని సబ్సిడరీ సంస్థల ఆర్థిక ఫలితాలను కలిగి ఉంటాయి: 1) టెక్నాలజియా కార్పొరేషన్, యుఎస్ఏ
6) ఐఎన్‌డి ఏఎస్-108 "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" యొక్క అవసరానికి అనుగుణంగా, కంపెనీ ఒకేఒక రిపోర్టబుల్ సెగ్మెంట్‌ను కలిగిఉంది.
7) నాల్గవ త్రైమాసికం అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం కొరకు ప్రచురించిన సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు. 3వ త్రైమాసికంముగింపు వరకు మాత్రమే సమీక్షించబడినవి & ఆడిట్‌కు లోబడిలేవు.
8) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం/సంవత్సరానికి రూ.10 లక్షల మినహాయింపుగల ఐటంలు ఇన్వెస్ట్‌మెంట్‌పై రిపేర్‌మెంట్ ప్రొవిజన్‌ను సూచిస్తున్నది.
9) ప్రిఫరెన్షియల్ బేసిస్‌పై 15,00,000 ఈక్విటీ వాటాల జారీ, 2,58,000 పూర్తి కన్వర్టబుల్ వారెంట్లు & 15,96,145 ఈక్విటీ స్వాప్ షేర్లను09 ఫిబ్రవరి, 2024 & 11 మార్చ్, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల& వాటాదారులు ఆమోదించారు. సబ్‌స్క్రైబింగ్ ఇష్యూ నుండి ప్రతిపాదిత అలాటీ బెక్సిడ్ 11,69,000 ఈక్విటీ వాటాల జారీ, 2,58,000 పూర్తి కన్వర్టబుల్ వారెంట్లు & 15,96,145 ఈక్విటీ స్వాప్ షేర్లకోసం బిఎస్ఇ లిమిటెడ్ నుండి ఇ-ప్రిన్సిపుల్ (ముందు) ఆమోదం కంపెనీ పొందింది. సెబీ (ఐసిడిఆర్) రెగ్యులేషన్స్, 2018 ప్రకారం, సెక్యూరిటీల కేటాయింపు ఇన్-ప్రిన్సిపుల్ ఆమోదం తేది నుండి 15 (పదిహేను)రోజుల కాలవ్యవధి 31 మే, 2024లోపు పూర్తి చేయబడును.

For RESPONSE INFORMATICS LIMITED
సం/-
సుబ్రమణియం సీతా రామన్
మేనేజింగ్ డైరెక్టర్,
DIN: 06364310

ప్రదేశం: యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
తేది: 30-05-2024

ADITYA ISPAT LIMITED

Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055
Phone: +914023773675, Fax: +914023746169
www.adityaispat.com,email:info@adityaispat.com CIN:L27109TG1990PLC012099

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి లాభనష్టాల యొక్క ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1945.42	1188.41	1936.73	6267.72	5344.76
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(269.28)	0.56	32.35	(266.44)	40.05
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (మినహాయింపుగల ఐటెంల తరువాత)	(233.32)	0.17	17.08	(231.47)	29.59
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(223.76)	0.17	19.39	(221.91)	30.72
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	535	535	535	535	535
6	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	319.85	541.77
7	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (ఎఫ్‌వి రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ వాటా ఒక్కింటికి రూ.లలో	(4.36)	0.00	0.32	(4.33)	0.55
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రూ.లలో	(4.36)	0.00	0.32	(4.33)	0.55

గమనిక:
1) పై ఆడిట్‌చేసిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. పై ఆర్థిక ఫలితాల పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు నిర్వహించారు మరియు మార్పులులేని ఓపీనియన్ ఆడిట్ రిపోర్టును వ్యక్తంచేశారు.
2) ఆర్థిక ఫలితాలలో రిపోర్టుచేసినట్లుగా 31 మార్చ్, 2024 మరియు 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికపు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరపు ఆడిట్‌చేసిన అంకెలు మరియు 31 డిసెంబర్, 2023 మరియు 31 డిసెంబర్, 2022తో ముగిసిన తొమ్మిది నెలలకు ప్రచురించిన అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు. 31 డిసెంబర్, 2023 మరియు 31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉంటాయి.
3) కంపెనీ ఒకే ఒక సెగ్మెంట్‌ను డీల్ చేస్తుంది అనగా., బ్రైట్ స్టీల్ బార్స్ మరియు వైర్స్, ఆ విధంగా కంపెనీ సింగిల్ రిపోర్టబుల్ సెగ్మెంట్‌ను కలిగియుంది, సెగ్మెంట్ వారీగా ఆపరేటింగ్ సెగ్మెంట్ పై ఐఎన్‌డి ఏఎస్ 108 యొక్క అవసర నిమిత్తం డిస్‌క్లోజర్ చేయబడినవి దీనికి వర్తించబడవు.
4) 1 ఏప్రిల్, 2017 నుండి సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్-ఏఎస్)ను కంపెనీ ఆమోదించింది. తదనుగుణంగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) (అమెండ్‌మెంట్స్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
5) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెల ప్రాతిపదికన అవసరమైనచోట ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణకు నిర్ధారణకు రీ-గ్రూప్/రీ అరెంజ్ చేయబడినవి.
6) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన 31.03.24తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన సదరు త్రైమాసికం మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి. అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adityaispat.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For ADITYA ISPAT LIMITED
సం/- (ఆదిత్య రాచన్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN 10349309

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

CES LIMITED

Regd. Office: 7th Floor, Tower A, Ramky Selenium, Nanakramguda, Financial District, Gachibowli, HYDERABAD - 500 032
Phone No. 040 42421122 Fax No. 040 40102456 (రూ.లక్షల్లో)

31మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 Audited	31.12.2023 Un-Audited	31.03.2023 Audited	ముగిసిన సంవత్సరం 31.03.2024 Audited	31.03.2023 Audited	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 Audited	31.12.2023 Un-Audited	31.03.2023 Audited	ముగిసిన సంవత్సరం 31.03.2024 Audited	31.03.2023 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,648.57	11,861.56	10,345.29	47,215.46	43,268.26	6,017.12	5,785.06	4,916.05	23,062.85	20,901.92
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	571.19	1,061.36	(732.00)	3,738.94	2,852.03	625.59	149.51	(137.16)	1,079.51	1,281.04
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	571.19	1,061.36	(732.00)	3,738.94	2,852.03	625.59	149.51	(137.16)	1,079.51	1,281.04
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	540.70	733.94	(369.27)	2,648.11	1,951.43	512.60	95.44	62.48	753.15	894.96
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	410.45	897.31	(192.83)	2,793.17	2,460.89	346.15	223.56	164.28	788.21	1,340.56
6	ఈక్విటీ వాటా మూలధనం	364.00	364.00	364.00	364.00	364.00	364.00	364.00	364.00	364.00	364.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1.బేసిక్	1.49	2.02	(1.01)	7.28	5.36	1.41	0.26	0.17	2.07	2.46
	2.డైల్యూటెడ్	1.49	2.02	(1.01)	7.28	5.36	1.41	0.26	0.17	2.07	2.46

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ముగిసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For CES Limited.
సం/-
శ్రీ మోహన రావు కంచర్ల
పూర్తికాలిక డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

స్పార్క్ గేమింగ్ జోన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని నేతానగర్‌లో గల హై టెన్షన్ రోడ్డులో ఏర్పాటు చేసిన స్పార్క్ గేమింగ్ జోన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గేమ్స్ ఒత్తిడి లేదా ఆందోళనతో బాధపడుతున్న వారికి ఉపయోగపడతాయన్నారు. స్పార్క్ గేమింగ్ జోన్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, గంధం నాగేశ్వర్ రావు, ఇంద్రయ్య, బంక వెంకటేష్, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్‌గౌడ్, కొండల్‌రెడ్డి, జంపాల్‌రెడ్డి, నరేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-కాప్రా

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ పెద్ద కందిగూడకు చెందిన జే. నర్సింగ్‌రావు అనారోగ్యానికి గురయ్యాడు. అతడికి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందించాలని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డికి తెలిపారు. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన ఎల్‌వోసీ రూ. 2,10,000 చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు పరమేశ్వర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాఘవ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, నూతలకంటి రాజు, పవన్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఈసీఐఎల్, ఏఎస్‌రావు నగర్ ప్రాంతంలోని నారాయణ, శ్రీచైతన్య టెక్నో స్కూల్స్, తదితర కాలేజీల్లో విద్యార్థుల నుంచి అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలను హెచ్చరించారు. శుక్రవారం కార్పొరేట్ కళాశాలలు, స్కూళ్లలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నారాయణ, శ్రీచైతన్య కళాశాలలు, టెక్నో స్కూళ్ల ప్రిన్సిపాల్స్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాల దోపిడీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ దృష్టికి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. ఈసీఐఎల్, ఏఎస్‌రావు నగర్ ప్రాంతంలోని కార్పొరేట్ కళాశాలలు, స్కూళ్లలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని గుర్తు చేశారు. ట్యూషన్ ఫీజు, పుస్తకాల ఫీజు, కంప్యూటర్ కోర్సులంటూ వసూలు చేస్తున్న ఫీజు కన్సెషన్ రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసం మైపాల్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, నాగేశ్వరరావు, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జంపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యపై వినతి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఈసీఐఎల్ ఎంప్లాయిస్ హౌజ్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ వీలైనంత త్వరగా అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ బాలగంగాధర్ తిలక్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య ఎర్రం, సెక్రటరీ సోమయ్య చారి, జాయింట్ సెక్రటరీ బసవేశ్వరరావు తదితరులున్నారు.

మహంకాళి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



- నాగారం మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

మహంకాళి ఆలయ రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని నాగారం మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉన్న మహంకాళి ఆలయ రక్షణకు మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్ సీసీ కెమెరాలను ఉచితంగా విరాళం అందజేశారు. ఆ కెమెరాలను నాగారం మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహంకాళి అమ్మవారి ఆలయానికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు పెద్ద ఎత్తున్న వస్తారని తెలిపారు. ఆలయ రక్షణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గండి అంజయ్య గౌడ్‌ను అభినందించారు. అనంతరం దాత గండి అంజయ్యగౌడ్ మాట్లాడుతూ రూ.60వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఎలాసాని భూమయ్య యాదవ్, కౌన్సిలర్లు పంబల్ల సరితా రమేష్, ఎలిజాల నగేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు క్యాసారం అశోక్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డ్రయినేజీకి 12 ఇంచుల పైపులు ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

చిన్న చర్లపల్లి గ్రేవ్ యార్డు నుంచి ఐజీ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న డ్రయినేజీ పొంగడంతో అధికారులు శుక్రవారం 12 ఇంచుల పైపులను అమర్చారు. గత వారం కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి డ్రయినేజీకి ఎనిమిది ఇంచులు పైపులు ఉండడంతో తరచూ సమస్యలు వస్తున్నాయని గుర్తించారు. ఇటీవల కురిసిన వర్షానికి డ్రయినేజీ పొంగడంతో కార్పొరేటర్ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది 12 ఇంచుల పైపులను అమర్చారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, రాజు గౌడ్, బాల్ నరసింహా, పాండు ముదిరాజు తదితరులున్నారు.

హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జవహర్ నగర్

హనుమాన్ జయంతి సందర్భంగా కార్మిక నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మెన్ కన్నయ్య రాజు తెలిపారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా కార్మిక నగర్‌లోని హనుమాన్ ఆలయంలో ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి సేవలో పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించాలన్నారు.

హైకోర్టులో హస్తం పార్టీకి భంగపాటు

- ఈ నెల 5వ తేదీన అవిశ్వాసం పెట్టాల్సిందే
- అవిశ్వాసం ఆపాలని ముగ్గురు కార్పొరేటర్లు వేసిన రిట్ పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు
- ధర్మమే గెలిచిందంటున్న మేయర్ జక్క వర్గం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ఆశలు అడిఆశలే అయ్యాయి. మేయర్ జక్క వెంకట్ రెడ్డిని దించాలని కంకణం కట్టుకున్న ఓ నాయకుడి ఎత్తులు హైకోర్టులో చిత్తయ్యాయి. ఇప్పటికే మేయర్‌ను, అతనికి మద్దతుగా ఉన్న కార్పొరేటర్లను కిడ్నాప్ చేసేందుకు యత్నించి భంగపడటంతో పాటు కిడ్నాప్ కేసుల పాలైన సంగతి విధితమే. అయితే కాంగ్రెస్ వర్గంలో ఉన్న ఓ ఇద్దరు కార్పొరేటర్లు మేయర్‌కు అండగా నిలిచారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగిలినట్లైంది. ఈ క్రమంలోనే చివరి అస్త్రంగా ఓ ముగ్గురు కార్పొరేటర్లను పావుగా వాడి హైకోర్టులో కేసు వేయించారు. కానీ కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానం లోనూ గురువారం చుక్కెదురయ్యింది. వివరాల్లోకి వెళితే.. మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అవిశ్వాస తీర్మానంపై విచారణ నిర్వహించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ జూన్ 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే కలెక్టర్ వద్ద తమ ఫిర్యాదు పెండింగ్‌లో ఉందని, ఈ నెల 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించవద్దని స్టే ఇవ్వాలని కోరుతూ కెతావత్ సుభాష్, తూంకుంట్ల ప్రసన్న లక్ష్మీ, బైటింటి శారదాఈశ్వర్ రెడ్డి అనే ముగ్గురు కార్పొరేటర్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ నిర్వహించి ఇరువురి వాదనలు విన్న తర్వాత హైకోర్టు ఆ ముగ్గురు కార్పొరేటర్లు వేసిన రిట్ పిటిషన్‌ను డిస్పోజ్ చేసింది. అవిశ్వాసంపై కలెక్టర్ జారీ చేసిన ఆర్డర్‌పై కోర్టు జోక్యం చేసుకోదని స్పష్టం చేసింది. అయితే కలెక్టర్ వద్ద ఉన్న ఫిర్యాదుపై కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొంటూ కార్పొరేటర్లు వేసిన రిట్ పిటిషన్‌ను రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం డిస్పోజ్ చేసింది. దీంతో పీర్జాదిగూడలో ఈ నెల 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన అవిశ్వాసం యధావిధిగా కొనసాగనుంది. వరుస షాక్‌లతో కాంగ్రెస్ నాయకుల పరువు రోడ్డున పడ్డట్లు అయ్యింది.

ధర్మమే గెలిచింది..



న్యాయస్థానంలో ధర్మం గెలిచింది, అధర్మం ఓడింది. అనైతిక మార్గాలలో మేయర్ సీటు దక్కించుకోవాలని కాంగ్రెస్ నాయకుల కుట్రలకు కోర్టు బ్రేక్ వేసింది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి మార్చుకుంటే మంచిది. లేదంటే ప్రజలు ఛీ కొడతారు. ప్రజలు, కార్పొరేటర్లు అభివృద్ధి వైపు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు పదవీ కాంక్షతో వెంపర్లాడుతున్నారు.

- రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

కాంగ్రెస్‌ది దిగజారుడుతనం..



మేయర్ జక్క వెంకట్ రెడ్డి మంచితనం ముందు కాంగ్రెస్ దిగజారుడు తనం ఓడింది. సుధీర్‌రెడ్డి, అమర్ సింగ్ వంటి నాయకులు వారి స్వార్థ రాజకీయాల కోసం పీర్జాదిగూడ పాలక వర్గంలో చిచ్చు పెట్టారు. కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు. భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారు.

-నిర్మల, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్.

నిజాయితీగల నాయకత్వం 'వెంకన్న'కే సొంతం..



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సబ్బండ వర్గాల నాయకుడు. కాంగ్రెస్ నాయకులు నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారు. కానీ వాళ్లకు న్యాయస్థానంలో తగిన శాస్తి జరిగింది. సుధీర్‌రెడ్డి కర్ర పెత్తనం పీర్జాదిగూడలో చెల్లదు.

-పైళ్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఏఐఎఫ్‌టీయూ నాయకులు శివ బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్



నవతెలంగాణ - జవహర్ నగర్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న మున్సిపల్ కార్మికులను ఏఐఎఫ్‌టీయూ నాయకులు శివ బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులకు అధైర్యపడవద్దని, మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు కార్మిక సంఘాలు అండగా ఉంటాయని భరోసాను కల్పించారు. మున్సిపల్ అధికారులను కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. యాక్సిడెంట్‌లో రవి కుడి చేతిని శాశ్వతంగా కోల్పోవడం దురదృష్టకరమని వాపోయారు. రవి, నరేష్ త్వరగా కోలుకొని మన మధ్యకు రావాలని కోరుకుంటూన్నామని తెలిపారు.

బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీ లెక్కింపు ఆలయ ఆవరణలో శుక్రవారం లెక్కించారు. దేవాలయ చైర్మెన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ సమక్షంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, ఇన్స్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా రూ.1,11,580/- ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, నీరుడు లింగం, కట్ట శేఖర్, మాజీ సర్పంచ్ నీరుడి గీతా శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నీరుడి పెంటయ్య, నీరుడి వెంకటేష్, గడ్డి నరసింహ, అర్చకుడు వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా

- అమలు కానీ ఆరు గ్యారెంటీలు
- 'గృహజ్యోతి'కి సవాలక్ష నిబంధనలు
- 'మహాలక్ష్మి'కి కొరకరాని కొర్రీలు
- ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తున్నామని గొప్ప ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 15 లక్షల 2 వేల 64 (15,02,064) గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఉండగా, గృహ జ్యోతి ద్వారా లబ్ది పొందుతున్నది కేవలం 2 లక్షల 19 లబ్దిదారులు మాత్రమేనని రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలు అమలుకు ఇప్పుడు లెక్కలు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలకు ఆంక్షలు విధించారని 'గృహజ్యోతి'కి సవాలక్ష నిబంధనలు పెట్టారన్నారు. 'మహాలక్ష్మి'కి కొరకరాని కొర్రీలు ఉన్నాయని పేర్కొన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ప్రజలపై గౌరవం ఉంచి ప్రతి ఒక్క నిరుపేదకు కుటుంబానికి గృహజ్యోతి పథకం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించి ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యుత్ 'గృహ జ్యోతి' పథకం అందించాలని డిమాండ్ చేశారు.

సీబీఐ అసిస్టెంట్ రమేష్‌కు ఘనంగా సత్కారం



నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను బండి రాంరెడ్డి, రాజన్న, సామల నరసింహ, తమటం శ్రవణ్ కుమార్‌లు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రమేష్ ప్రేమ ఆప్యాయత గల వ్యక్తి అని మంచితనానికి మారుపేరుగా గుర్తింపు పొందారని కొనియాడారు.

శ్రీ సాయి పాలీ క్లినిక్‌పై అధికారుల దాడులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రామాంతపూర్‌లోని శ్రీసాయి పాలీ క్లినిక్‌పై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.నారాయణరావు, వెంకట్‌రెడ్డినగర్ వైద్య అధికారిణి డాక్టర్ మంజుల, డాక్టర్ వైశాలి, శారదానగర్ బీడీకే వైద్య అధికారిణి, పి.శ్రీనివాస్, రెవెన్యూ పోలీస్ సిబ్బందితో కలిసి నమోదు కాని పాలీ క్లినిక్‌లపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో శ్రీ సాయి పాలీ క్లినిక్ నిర్వాహకుడు ఎ.సురేష్‌కు ఎంబీబీఎస్ లేదని తేలింది. అదనంగా వైద్య పరికరాల (విధానపమైన పదార్థాలు, ఉన్నత స్థాయి స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, అనస్థీషియా ఇంజెక్షన్లు) తనిఖీ సమయంలో బయటపడ్డాయి. నిర్వాహకుడు సరైన అర్హత లేకుండా, చట్టవిరుద్ధంగా క్లినిక్ నడుపుతున్నట్టు తేలింది. క్లినిక్‌లో పడకలు కూడా ఉన్నట్టు వైద్య అధికారులు గుర్తించారు. ప్రత్యేక ఇన్‌పేషెంట్, నమూనా సేకరణ పాయింట్‌కి ఎదురుగా నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. మత్తుమందు వంటి రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నారు. గ్జైలోకైన్, డిక్లోఫెనాక్, డిసైక్లోమైన్ వంటి ఎన్ఎస్ఏఐడీలు, ఇంజెక్షన్లు, పిరాక్సికామ్ వంటి రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫ్లూరోక్వినోలోన్ యాంటీబయాటిక్స్ వంటివి ఆఫ్లోక్సాసిన్‌ను గుర్తించారు. నిర్వాహకుడు వైద్య నిపుణుడిగా మెడిసిన్ అభ్యసిస్తున్నట్టు తేలింది. క్లినిక్ పక్కనే ఉన్న మెడికల్ షాప్, సృజన మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, పాలీ క్లినిక్‌కు అవసరమైన అన్ని మందులు, ఇంజెక్షన్లు సరఫరా చేస్తుంది. మెడికల్ పెరిఫెరల్స్, సరైన ఫార్మసిస్ట్ లేకుండా కూడా నడుస్తున్నాయని వైద్యులు తేల్చారు. యాజమాన్యం అర్హత గల వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ హాస్పిటల్‌ను నడుపుతున్నారనీ, ఇది ప్రజలకు నష్టం కలుగుతుందని డీఎంఅండ్‌హెచ్‌వో రఘునాథస్వామి తెలిపారు. ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా అర్హత గల వైద్యులతో నమోదు లేకుండా చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాయనీ, అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నట్టు గుర్తించినట్టు తెలిపారు. విషయం తెలుసుకుని తమ బృందం పోలీసు, రెవెన్యూశాఖ అధికారుల సమక్షంలో క్లినిక్లను సీజ్ చేసినట్టు తెలిపారు. జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ హాస్పిటల్‌పైన అయినా కఠిన చర్యలు ఉంటాయని డీఎంఅండ్‌హెచ్‌వో హెచ్చరించారు.



డీఈవోను వెంటనే సస్పెండ్ చేయాలి





- ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్‌ను పెంచి పోషిస్తున్న జిల్లా విద్యాధికారి
- 'మామూళ్ల' మత్తులో డీఈఓ, ఎంఈఓలు
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఈవో విజయకుమారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ, 'మామూళ్లు' తీసుకుంటున్న డీఈవో, ఇన్‌చార్జి ఎంఈవోలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం సంతోష్ ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రవేట్, కార్పొరేట్, సీబీఎస్సీ విద్యాసంస్థల్లో బుక్స్, యూనిఫార్మ్, టై, బెల్టు అమ్ముతూ వ్యాపారం చేస్తున్నా, జిల్లా విద్యాధికారులు నిద్రమత్తులో ఉండి పట్టించుకోవడం లేదన్నారు. బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్టు విద్యాసంస్థల్లో అమ్మొద్దని ఇప్పటి వరకు ఒక్క సర్క్యులర్ కూడా విడుదల చేయకపోవడం విద్యాధికారులు నిర్లక్ష్యంగా భావిస్తున్నట్టు చెప్పారు. పక్క జిల్లా హైదరాబాద్‌లో ప్రయివేటు, కార్పొరేట్, సీబీఎస్సీ స్కూల్స్‌లో బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్టు అమ్మొద్దనీ, అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అక్కడి డీఈవో ప్రయివేటు, కార్పొరేట్, సీబీఎస్సీ విద్యాసంస్థలకు నోటీసు పంపించారని తెలిపారు. ఇలాంటి కఠినమైన నిర్ణయాలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో ఇలాంటి వ్యాపారాన్ని జిల్లా విద్యాధికారులు చూసీ చూడనట్టుగా వదిలేస్తున్నారని చెప్పారు. జిల్లాలో గుర్తింపులేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం లేదనీ, ఓపెన్ పరిమిషన్‌తో సీబీఎస్సీ పేరు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో కార్పొరేట్, ప్రయివేటు, సీబీఎస్సీ విద్యాసంస్థల వ్యాపారాన్ని జిల్లా విద్యాధికారులు పెంచి పోషిస్తున్నట్టు అనుమానాలు వస్తున్నాయన్నారు. ప్రయివేటు స్కూల్స్ ఎలాంటి తప్పులు చేసినా విద్యాధికారులు సమర్థించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రభుత్వ విద్యాధికారుల చేతుల్లో కార్పొరేట్, ప్రయివేటు యజమాన్యం ఉండాలి కానీ.. జిల్లాలో ప్రయివేటు, కార్పొరేట్, సీబీఎస్సీ లాంటి విద్యాసంస్థల యజమాన్యం చేతిలో జిల్లా విద్యాధికారులు ఉండటం విద్యా వ్యవస్థకే సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గదీశ్వర్ గౌడ్ సహకారంతో, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించబడిన, ఉప్పల విద్య కల్పనా ఏకాంత్ గౌడ్‌లు, శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని, ఆయన సతీమణి గడ్డం సీతను కలిశారు. ఈ కార్యక్రమంలో పల్నాటి రవి, వినోద్, శృతి గౌడ్, షాలిని, కళ్యాణి పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఈ నెల 2న తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఎం.సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డితో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల అధ్యక్షులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా కే.ఎస్.ఆర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ 10వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడానికి ఆయా డివిజన్‌ల అధ్యక్షులు ముందుకొచ్చి, సంబరాలు అంబరాన్ని తాకేలా చేయాలని తెలిపారు.
నవతెలంగాణ-దుండిగల్

ఫ్లైఓవర్ కింద అడ్డగోలుగా పార్కింగ్

- గత టెండర్లను రద్దుచేసి, కొత్తగా టెండర్లను పిలవాలి
- ఫ్లైఓవర్ కింద పార్కింగ్ వాహనాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పారిశ్రామికవాడ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేసిన పార్కింగ్ అడ్డగోలుగా తయారైంది. బీఆర్యార్థం రూ.987 కోట్ల నిధులు కేటాయించి, ఎస్ఆర్ఎపీ ప్రాజెక్టులో భాగంగా ఫ్లైఓవర్ నిర్మించిన విషయం తెలిసిందే. 2021 జూలై నెలలో బాలానగర్ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి వచ్చింది. బోయిన్‌పల్లి వైపు ఫ్లైఓవర్ చివరి భాగం పార్కింగ్ కోసం కేటాయించగా కూకట్‌పల్లి వైపు గార్డెన్ గ్రీనరీ ఏర్పాటు చేసి, మధ్యలో యూటర్న్‌లు గ్రీవర్ ప్రయాణీకులకు ఆహ్లాదాన్ని అందనున్నాయి. బోయిన్‌పల్లి వైపు ఫ్లైఓవర్ చివరి భాగంలోని పార్కింగ్ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు రూ.19.50 లక్షలు ఇచ్చి, అదే సంవత్సరం నవంబర్ నెలలో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయా పనుల కాంట్రాక్టర్ పనులు చేయడానికి ముందుకు రాకపోవడం కారణంగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయారైంది. తద్వారా పార్కింగ్ స్థలంలో ఎవరికి వారే యమునా తీరే.. ద్విచక్ర వాహనాలు, రోడ్లు, జేసీబీలు, ఇతర వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారు. అదేవిధంగా పార్కింగ్ స్థలంలో రోడ్డు సైడ్ రోమియోలకు స్థావరంగా మారింది. పార్కింగ్ స్థలంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తిష్ట వేస్తున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రయాణికుల కోసం సదుద్దేశంతో ఆలోచించి, పార్కింగ్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడాన్ని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ కింద పార్కింగ్ ఏర్పాటు చేయడం కోసం రూ. 49.50 లక్షలు వేచ్చించారు అన్నా మాట వాస్తవమే. పాత టెండర్లు రద్దు చేసి, కొత్త టెండర్లను ఆహ్వానించాలని పలువురు కోరుతున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే కాంట్రాక్ట పనులు చేయిస్తామని అన్నారు. ఇప్పటికైనా ఆయా పనులు పొందిన కాంట్రాక్టర్ పనులు చేయడంలో జాప్యం చేయడం వల్ల సమస్యగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి, పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గతంలో వేసినవి రద్దుచేసి కొత్తగా టెండర్లను వేయండి..

కానీ అనుకోని విధంగా ఆయా పనులు పొందిన కాంట్రాక్టర్ పనులు చేయడంలో జాప్యం చేయడం సమస్య మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి, పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

గోవర్ధన్ గౌడ్, కూకట్‌పల్లి సర్కిల్ (ఈఈ)

అభివృద్ధి పరచి పార్కింగ్ సమస్యను పరిష్కరించండి ...



బాలానగర్‌లోని ఫ్లైఓవర్ కింద శంకుస్థాపన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పార్కింగ్ కోసం 2021లో రూ.49.50 లక్షలు మంజూరు చేసి, నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక పోవడంతో షాపింగ్ కి వచ్చే ప్రజలు ఎక్కడ వానాలను ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన వాహనాలను నిలిపితే ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వేస్తున్నారు. దీంతో వ్యాపారస్తులు, షాపింగ్ మాల్ యాజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ కోసమని కేటాయించిన నిధులు తప్పు దోవ పట్టాయాని ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడ విడ్డూరంగా ఉంది.

మట్టె ప్రసన్న కుమార్ (బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్)

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ స్థానిక నాయకులు అబ్దుల్ బాకీ, శైలేష్ యాదవ్ ఆధ్వర్యంలో దీనదయాళ్ నగర్‌కు చెందిన శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య కృష్ణారెడ్డి, రామచంద్ర, రాములు, హరి ప్రసాద్, నరేందర్, రవి తదితర కార్యకర్తలు బాలానగర్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బండి రమేష్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు పరంపర కొనసాగుతుందన్నారు. సేవా భావంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింతగా బలోపేతం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ట్రాఫిక్, 100 పడకల ఆస్పత్రి వంటిని సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మణ్, శేఖర్, రాములు పాల్గొన్నారు.

పొగాకుతో ప్రజారోగ్యానికి ముప్పు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి
- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పొగాకుతో ప్రజారోగ్యానికి ముప్పు కలుగుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ఉప్పల్ పీహెచ్‌సీ మీదుగా ఎక్స్ రోడ్స్ వైపు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎంఅండ్‌హెచ్‌ఓ జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తమ జీవితాల్లో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులను ప్రోత్సహిస్తామనీ, పొగాకు ప్రభావాల నుంచి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉప్పల్ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సభలో డీఎంఅండ్‌హెచ్ రఘునాథస్వామి మాట్లాడుతూ పొగాకు మహమ్మారి అతి పెద్దది అనీ, అయినప్పటికీ నివారించదగినది అనీ, ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది అన్నారు. పొగాకు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులకు మాత్రమే కాకుండా, పొగతాగని వ్యక్తులకు కూడా పొగతాగే ప్రమాదాన్ని కలిగిస్తుందన్నారు. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలుగా తాము నిష్క్రమించడానికి ప్రయత్నిస్తున్న వారికి మద్దతు ఇవ్వాలన్నారు. పొగాకు వినియోగాన్ని నియంత్రించడంలో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యకారమంలో ఉప జిల్లా వైద్యఅధికారి డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సరస్వతి, డాక్టర్ కౌశిక్, ఉప్పల్ వైద్య అధికారి సౌందర్యలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పిలుపు

నవతెలంగాణ-బాలానగర్



తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ కార్యకర్తలకు, ఉద్యమకారులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ ప్రజలకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా హజారు కానున్నారని, ఈనేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభిమానులు, ఉద్యమ కారులు భారీ సంఖ్యలో హాజరై దశాబ్ది వేడుకలను విజయవంతం చేయాలని బండి రమేష్ కోరారు.

ధర్నాకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని నిరసిస్తూ శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ధర్నాకు మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన నేటి కాంగ్రెస్ పాలనలో ఏమి తేడా లేదని లోపాయికారిగా ఒప్పందాలతో పాలిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంతో పాటు,మన రాష్ట్రంలో బీజేపీ అత్యధిక సీట్లు సాధించి చరిత్ర సృష్టించబోతుందని మూడోసారి ప్రధానిగా మోడీ పీఠం ఎక్కనున్నారని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్‌ల అధ్యక్షులు కంది శ్రీరాములు, సాయినాథ్ నేత, దుర్యోధన్ రావు, పులి బలరాం, పరిష వేణు, కేశవ్ జాదవ్, పత్తి సతీష్, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

హనుమాన్ శోభాయాత్రకు ఈటలకు ఆహ్వానం..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగే శోభాయాత్రకు హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఇటీవల అసంబ్లీ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా జెకె.శేఖర్ యాదవ్ బీజేపీ శ్రేణులతో శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి కలిసి, శాలువాతో సత్కరిస్తూ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ శోభయాత్ర సూరారం కట్టమైసమ్మ ఆలయం నుండి ప్రారంభమై షాపూర్ నగర్, చింతల్, ఐడీపీఎల్ చౌరస్తా, జగద్గిరిగుట్ట ప్రాంతం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు,వారాల మహేష్, శివ, నాగరాజు, హన్మంత్ తదితరులు ఉన్నారు.

దశాబ్ది వేడుకల్లో భాగంగా భారీ ర్యాలీ

నవతెలంగాణ-దుండిగల్/కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు ఆదేశానుసరంగా గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమర జ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ జరుగుతుందన్నారు. అలాగే శనివారం సా 04:00 గంటలకు, కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండు వద్దకు ర్యాలీగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ, డివిజన్, వార్డుల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు-సభ్యులు, మహిళా నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం నాయకులు పాల్గొనాలని కోరారు.

దొరల ప్రభుత్వంలో ఘన కార్యాలు గుర్తుతెచ్చుకోండి

- జయశంకర్ సార్, కోదండరాం సార్, అందెశ్రీలను అవమానించింది మీరు కాదా
- ఫక్తు రాజకీయ పార్టీ పేరుతో ఆంధ్రులకు సభ్యులు కట్టింది మీరు కాదా
- ఉద్యమ ద్రోహులను అందలమెక్కించారు
- అయ్యా కేసీఆర్, కేటీఆర్ మీకు ఉద్యమకారులు గుర్తుకు వచ్చారా

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి, అమాయక తెలంగాణ విద్యార్థులు ఆత్మహత్యలకు కారకులు కేసీఆర్ కుటుంబం కాదా అని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షకు కారకులైన ప్రొఫెసర్ జయశంకర్ సార్‌లతోపాటు తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం అంటూ అద్భుత గీతాన్ని రచించిన అందెశ్రీ, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్‌గా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం సార్లను అవమానించిన ఘనత కేసీఆర్ కుటుంబంకే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించిన రేవంత్ రెడ్డిని సంగీత దర్శకుడు కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారని విమర్శలకు తెరలేపిన బీఆర్ఎస్ నేతలు గురువింద చందంగా తయారయ్యారని పేర్కొన్నారు. జాగృతి సంస్థను స్థాపించిన కల్వకుంట్ల కవిత ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పేరుతో కవితమ్మ బతుకమ్మ పాటలు ఏఆర్ రెహమాన్‌తో పాడిస్తే అది ఆంధ్రుడు కాదా అని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన చిన్న జీయర్ స్వామి ట్రస్టుకు ఎకరానికి 12 కోట్ల విలువగల భూమిని రూ.16 లక్షలకు కట్టబెట్టిన ఆయన ఆంధ్ర కాదా.. కాలేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టును మేఘ కృష్ణా రెడ్డికి ఇచ్చినారు. వారు ఆంధ్ర ఆయన కాదా అని ప్రశ్నించారు. యాదగిరిగుట్ట డిజైను ఆనంద్ సాయికి ఇచ్చినారు. వారు ఆంధ్ర ఆయన కాదా.. సినీనటి సమంతని కోట్ల రూపాయలు ఇచ్చి బ్రాండ్ అంబాసిడర్ చేసినారు. వారు ఆంధ్రమే కాదా అని ప్రశ్నించారు. శారదా పీఠానికి రెండు కోట్ల విలువ గల చేసే భూమిని ఒక రూపాయి కట్టబెట్టింది. మీరు వారు ఆంధ్ర కాదా తెలంగాణకు చెందిన గాయకుడు అందెశ్రీ పాడిన గేయానికి సంగీతం ఆస్కార్ అవార్డు కీరవాణి అందిస్తే తప్పింది. గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించకపోవడం మీకు సిగ్గుచేటు దాన్ని రాష్ట్ర గీతంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి, తీసుకోవడం ద్వారా ఆమోదించవలసిన విషయం అన్నారు. దానికి గగ్గోలు పెట్టడం మీకు సిగ్గుగా లేదా, రాజముద్రలో అమరవీరు స్తూపం ఉంటే తప్పేంది అమరవీరుల త్యాగాల ఫలితం రాష్ట్రం వచ్చిందన్నారు. అధికారం కోల్పోయిన విషాదంలో కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ నాయకులు మతితప్పి మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లో వీరికి సరైన బుద్ధి చెబుతారని శేరీ సతీష్ రెడ్డి హెచ్చరించారు.

ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సేకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్, అనేది దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫినాన్స్ సంస్థ. ఇది సూరక్షితమిన బాండ్స్ సామాజిక జారీ ద్వారా రూ.1,000 కోట్లు సేకరించింది. ఈ జారీ జూన్ 3న మొదలై 14వ తేదీతో ముగుస్తుంది. " మా సంస్థ దేశం అంతటా 1,500 బ్రాంచీల్లో భౌతిక స్థిరత్వం ఉంది. ఇది బాగా వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో ద్వారా అండర్‌సర్వ్, అన్‌సర్వ్ జనాభా క్రెడిట్ అవసరాలను అందిస్తుంది. ప్రధానంగా వెనుకబడిన నేపథ్యం నుంచి వచ్చిన మహిళా వ్యవస్థాపకులు సేకరించిన ఫండ్స్ క్రెడిట్ డిమాండ్‌ని, అలాంటి వినియోగదారుల నుంచి వ్యాపార ఎదుగుదలని పెంచడానికి వాడుతున్నారు." అని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఎండీ అండ్ సీఈఓ మిస్టర్ వెంకటేష్ అన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జమ్మిగడ్డ 11కెవి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని ఆర్. రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జమ్మిగడ్డ 11 కేవీ ఫీడర్ పరిధిలోని జై కిషన్ కాలనీ, సాయిలోక్ కాలనీ, భగత్ నగర్, నెహ్రూ నగర్, విరాత్ నగర్, శివ సాయి నగర్, సింగిరెడ్డి స్వామి రెడ్డి నగర్, వివిఎన్ రెడ్డి నగర్, వెంకటసాయి ఎన్‌క్లేవ్, భాగ్యనగర్ కాలనీ, హనుమాన్ నగర్, సాయి మిత్ర టవర్స్, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 'గో కాస్మో' ఆస్ట్రోనోమీ ఫెయిర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో ప్రీమియర్ కె12 ఎడ్యుకేషనల్ చెయిన్, హైదరాబాద్‌లో "గో కాస్మో, యువర్ టికెట్ టు స్పేస్" లాంచ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అన్నా మరియా నొరోన, వి.పి అకాడమిక్స్ ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ తబస్సుమ్ జైది, ప్రిన్సిపాల్ బాచుపల్లి క్యాంపస్, ఆర్కిట్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ హర్ష గుప్తా, విసీ అకాడమిక్స్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ ఎన్ రవి నాయక్ జోనల్ హెడ్ ది ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌తో కలిసి ప్రారంభించారు. మూడు-రోజుల కాస్మిక్ సెలబ్రేషన్, శుక్రవారంతో మొదలు జూన్ 2 వరకూ ఆర్కిడ్స్ హైదరాబాద్ బాచుపల్లి క్యాంపస్ నిర్వహిస్తున్నారు. అన్ని వయసుల స్పేస్ ఎన్థినూస్టులను కాప్టివేట్ అందరినీ మెప్పించే విధంగా ఇన్స్పైర్ చేస్తామనీ విద్యార్థులందరూ వాగ్దానము చేశారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటరాక్టివ్ యాక్టివిటీలు, ఎడ్యుకేషనల్ అనుభవాలు, ఎంటర్టేన్ చేసే లర్నింగ్ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే బెంగళూరు, ముంబై, పూణేలో ఊహించని విజయము, 15,000 విద్యార్థులు పాల్గొని, ఆస్ట్రోనోమీ పట్ల వారి ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఆస్ట్రోనోమీ ఫెయిర్ గో కాస్మోలో పాల్గొనేవారు పలు రకాల యాక్టివిటీలలో ఎంగేజ్ అయ్యే అవకాశమును పొందుతారన్నారు. ఈ యాక్టివిటీలు క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్-సాల్వింగ్ స్పేస్-సంబంధిత కాన్సెప్ట్స్ పట్ల లోతైన అండర్ స్టాండింగుని ప్రోమోట్ చేయడానికి డిజైన్ చేయబడ్డాయి. ఈవెంట్ ఏలియన్ ఎనకౌంటర్, ప్లానెటరీ పాండర్, గ్రావిటేషనల్ జిమ్, కామెట్ క్రాఫ్టింగ్, కాస్మిక్ కొలైడర్, వర్చువల్ వొయాజర్, స్టెల్లార్ స్పెక్టకల్, స్టార్ సీకర్, స్పిన్నింగ్ స్పేస్‌షిప్ వర్క్ షాప్ వంటి యాక్టివిటీలను షో కేస్ చేస్తుంది. ఈ యాక్టివిటీలు చాలా పెద్ద ఇంటరెస్ట్ రేంజుని, వయసు గ్రూపులకు కేటర్ చేస్తాయి. తద్వారా ప్రతీ వారికీ ఇందులో పాల్గొనడానికి ఏదో ఒకటి ఉత్సాహం కలిగిస్తుందని ధృవీకరించుకుంటాయి. తబస్సుమ్ జైదీ, ప్రిన్సిపాల్-బాచుపల్లి కాంపస్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ మాట్లాడుతూ... మేము 5, 6-సంవత్సరాల పిల్లలకి ఆస్ట్రోనోమీ సెషన్లు అందించారు. చిన్న వయసులోనే స్పేస్ సైన్స్ పట్ల పాషనుని వారిలో స్పార్క్ చేస్తాము. పిల్లలకు ఇమర్స్ అయ్యేంత ప్లానెటోరియమ్ అనుభవాలు హండ్స్-ఆన్ యాక్టివిటీలు మా స్పేస్ ల్యాబ్సులో లభిస్తాయి. వాళ్ళు ఆడుకుంటూనే నేర్చుకుంటారు. ఒకసారి వాళ్ళు అప్పర్ ఎలిమెంటరీ దశకి వచ్చాక, ఇది 5వ గ్రేడ్ దగ్గర మొదలవుతుంది. స్పేస్ కాంప్స్‌తో నిజ-జీవితపు ఎక్స్పోజర్ వారిలో మొదలవు తుంది. వారు ఆస్ట్రోనోమీని పూర్తిగా కొత్త పద్ధతిలో ఎక్స్ప్లోర్ చేస్తారు. మా వద్ద ఆస్ట్రోవర్స్ క్లబ్ ఆన్ డిస్కార్డ్ వుంది. ఇది రెగ్యులర్గా ఎంటర్టెయినింగ్ వీడియోలు, డిస్కషన్లు నిర్వహిస్తుంది. మేము పిల్లలకె కాదు.. మేము హ్యాండ్స్-ఆన్ లర్నింగ్ అవకాశాలను సంవత్సరము-అంతటా కాంపిటీషన్లు ఒలింపియార్డుల అందిస్తామని తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలోని కౌసల్య కాలనీలో శ్రీ వేంకటేశ్వర రామాలయం 41వ రోజు మండలి పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ భద్రి, డివిజన్ బీసీ ప్రెసిడెంట్ చందు,స్థానిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు అరెస్ట్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 5లోని ఓ ఇంట్లో డ్రగ్స్ విక్రయం నడుస్తున్నట్టు తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించి షాబాజ్ ఖాన్,మహమ్మద్ అధీల్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి మాదకద్రవ్యాలతోపాటు ఒక ద్విచక్ర వాహనం ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు రియాజ్ కోసం గాలిస్తున్నారు.

అక్రమంగా పార్క్ చేసిన వాహనాల తొలగింపు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో అక్రమంగా రోడ్డుపై వాహనాలు పార్కు చేస్తున్నారని నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, శుక్రవారం ఉదయం సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజును, సిబ్బందిని కాలనీకి పంపించి అక్రమంగా పార్కింగ్ చేసిన కార్లను క్రేన్ సహాయంతో అక్కడి నుంచి తొలగించారు. అదేవిధంగా కొన్ని కార్లకు చలానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా కాలనీ వారు ఎస్సార్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే వచ్చి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎన్నో ఏండ్ల పోరాటాలు, ఉద్యమాలు, మరెందరో త్యాగశీలుల ప్రాణ త్యాగాలకు ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సిద్ధించి రేపటికి పదేండ్లు పూర్తి చేసుకుంటున్నదని తెలిపారు. ఈ సందర్భంగా యావత్ తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం అంగ రంగ వైభవంగా వేడుకలు నిర్వహించి నవ శకానికి నాంది పలక బోతున్నదన్నారు. తెలంగాణ పదేండ్లు పూర్తి చేసుకొని ప్రగతి బాటలోకి పరుగులు పెట్టబోతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న ఆవిర్భావ వేడుకలకు మొట్టమొదటి సారిగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ విచ్చేయడం ఎంతో హర్షదాయకమన్నారు. సోనియా గాంధీ ఆశీస్సులతో, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రగతిని, ఖ్యాతిని ముందుకు తీసుకుపోతున్నారన్నారు. ఆవిర్భావ వేడుక సంబరాల్లో ప్రజలంతా పాల్గొనాలని, ఉద్యమ పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అవుతూ అభివద్ధి బాటలో కొనసాగాలని ఆశిస్తున్నామని అన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- పాఠశాలల ప్రారంభం రోజున నోట్, టెక్ట్స్ బుక్స్ అందించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆలియాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులతో పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ టీచర్లతో ఉత్తమ విద్య అందించడంతో పాటు విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు స్కూళ్లను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్లే గ్రౌండ్స్, క్వాలిఫై టీచర్లు ఉన్నారన్నారు. జిల్లాకు 11.02లక్షల పాఠ్యపుస్తకాలు అవసరం ఉందని, 8.15లక్షల నోట్ బుక్స్ విద్యా శాఖకు చేరుకున్నాయని, అందులో 5.12లక్షలు మండల పాయింట్ నుంచి పంపిణీ చేశామన్నారు. 4.62లక్షలు స్కూల్స్ పాయింట్స్‌కు పంపిణీ చేశామని, 4.47లక్షల నోట్ బుక్స్‌కు 1.59లక్షలు చేరుకున్నాయని తెలిపారు. వీటిలో 17520 నోట్ బుక్స్ మండల్ పాయింట్లకు, 9,875 పాఠశాలలకు పంపిణీ చేశామన్నారు. ఈనెల 4వ తేదీ నాటికి అన్ని పాఠశాలల్లో పాఠ్య, రాత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, జిల్లా కో-ఆర్డినేటర్ రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ విశ్వనాథం గుప్తా, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ కె.రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పరేడ్ మైదానంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- బేగంపేట ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పటిష్టమైన ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు బేగంపేట ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ సాలె రంగారావు తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్రం నుంచి తరలి వస్తున్న వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వాహనాలకు మాత్రమే పరేడ్ మైదానం వద్ద పార్కింగ్ వసతి కల్పిస్తున్నామని తెలిపారు.అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న 300 బస్సులకు పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. జింఖానా మైదానంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, అమర వీరుల కుటుంబ సభ్యుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అలాగే అత్యవసర పరిస్థితులలో ఎస్‌బీఐ, వైఎంసీఏ, సీటీఓ, తాడ్ బండ్ క్రాస్ రోడ్ లలో ట్రాఫిక్ డైవర్షన్ ఇస్తామని తెలియజేశారు. హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో డీసీపీ సుబ్బా రాయుడు, అడిషనల్ డీసీపీ రంగారావులు ట్రాఫిక్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ బందోబస్తు లో నలుగురు ఏసీపీలు, 24 మంది ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు, 450 మంది ట్రా ఫిక్ పోలీసులు తదితరులు పాల్గొం టున్నారనిచెప్పారు. వాహన దారులు ఎవరికీ కేటాయించిన పార్కింగ్‌లో వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

వర్షాలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- కార్పొరేటర్ పి.విజయారెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎర్ర మంజిల్ కాలనీలో గల రామకృష్ణ నగర్ బస్తీ పక్కన జరుగుతున్నటువంటి నిమ్స్ ఎక్స్టెన్షన్ పనుల వల్ల రామకృష్ణ నగర్ బస్తీకి మంచినీటి, మురుగు నీటి రోడ్డు ఇతర వాటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రామకృష్ణ నగర్ బస్తీ వాసుల కార్పొరేటర్ విజయారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి కార్పొ రేటర్ ఇటీవలె వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బీ, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ ,ఎలక్ట్రికల్ ఇతర విభాగాల అధికారులు, కార్పొరేటర్ రామకృష్ణ నగర్ పరిసర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని ఆదేశించారు.



ఓయూ లేనిది ఉద్యమం లేదు..

- ఉద్యమం లేనిదే తెలంగాణ లేదు
- యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ కంచర్ల బద్రి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ లేనిది ఉద్యమం లేదని, ఉద్యమం లేనిదే తెలంగాణ లేదని యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ కంచర్ల బద్రి అన్నారు. అమరవీరుల ఆశయాలను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆశిస్తూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక - ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 2న సాయంత్రం ఐదు గంటలకు జరపబోయే అమరవీరుల సంస్మరణ సభకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఓయూలో ఉద్యమ కారులు ఆవిష్కరించారు.ఉస్మానియా ఉద్యమ కారులు జంపాల రాజేష్,దరువు ఎల్లన్న, మందాల భాస్కర్,దుర్గం బాస్కర్,కోట శ్రీనివాస్,కేతూరి వెంకటేష్, రవీందర్ నాయిక్,కష్ణ లత,పెంచాల సతీష్, పాష విద్యార్థి ఉద్యమ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



శ్రీధర్ బాబుకు వీడ్కోలు కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ గా పదవీ విరమణ చేస్తున్న శ్రీధర్ బాబుకు.. జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఖైరతాబాద్ లో ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎండీ మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనేది జీవితంలో ఒక భాగమన్నారు. మన ఉద్యోగ సమయంలో మనం ఏం చేశామో గుర్తు చేసుకోవడానికి..భవిష్యత్తులో ఏం చేయాలో నిర్ణయించుకునే రోజు అన్నారు. ఇంజినీర్ గా, డైరెక్టర్ గా శ్రీధర్ బాబు జలమండలికి అందించిన సేవల్ని కొనియాడారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జలమండలిలో పనిచేయడం తన అదృష్టమన్నారు. బోర్డు ఉద్యోగులంతా తనకు ఒక కుటుంబంలా మారారన్నారు. రింగ్ మెయిన్ లాంటి పెద్ద ప్రాజెక్టుల రూపకల్పనలో పాలు పంచుకోవడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని తెలిపారు. జలమండలిలో పనిచేయడం ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. పని విషయంలో రాజీ పడకుండా.. నిజాయతీ, అంకిత భావం, వంద శాతం శ్రద్ధ పెట్టడం వల్ల సక్సెస్ అవుతామని వివరించారు. బోర్డు ఉద్యోగులు శ్రీధర్ బాబుతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్ డైరెక్టర్-2 స్వామి, జేఈఏ ప్రతినిధులు, సభ్యులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓయూలో విద్యార్థి నాయకుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో అంబేద్కర్ విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు దివాకర్, ప్రశాంత్ ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వీసి రవీందర్ యాదవ్ ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీలోయూజీసీ 2013 నిబంధనలను పాటిస్తూ విద్యార్థుల ఫిర్యాదులకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. కానీ ఎలాంటి కమిటీని కూడా ఏర్పాటు చేయకపోగా ఇదే రవీందర్ యాదవ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న విద్యార్థి ఫిర్యాదుల కమిటీకి సంబంధించి అంబుడ్స్ మెన్ గా ఎంపిక కావడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఏనాడు కమిటీని ఏర్పాటు చేయకుండా, విద్యార్థుల సమస్యలను వినకుండా ఉన్న మాజీ వీసీ అదే విద్యార్థి సమస్యలను పరిష్కరించేటువంటి స్థాయిలో ఉండే అంబుడ్స్ మెన్‌గా ఎంపిక కావడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఎన్నోసార్లు వివిధ కళాశాలలో వారు తిరిగినప్పుడు విద్యార్థులు ప్రొఫెసర్ల నుంచి లేదా ఇతరత్రా సమస్యలు తెలపటం కోసం ఉండవలసినటువంటి వ్యవస్థ లేదని, యూజీసీని నిబంధనలు పాటిస్తూ కమిటీ ఏర్పాటు చేయాలని తాము చాలాసార్లు కోరామని చెప్పారు. అదేవిధంగా యూనివర్సిటీలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల విషయంలో తప్పనిసరిగా ఉండవలసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ కూడా ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చామని వారు తెలిపారు. కానీ ఇటు విద్యార్థుల విషయంలో అటు ఉద్యోగుల విషయంలో ఉండవలసిన ముఖ్య ఈ రెండు కమిటీలు ఏర్పాటు చేయడంలో మాజీ వీసీ విఫలవయ్యారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో విద్యార్థి ఉద్యోగుల సమస్యలు వినే యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసినటువంటి వీసీగా ఆయన చరిత్రలో మిగిలిపోతారని అభిప్రాయపడ్డారు. అలాంటి వ్యక్తినే నేడు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం కమిటీ అంబుడ్స్‌మాన్ గా వెళ్లడం ఉపయోగంగా ఉండకపోగా అక్కడ విద్యార్థులకు మరింత ఇబ్బందిగానే ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు మేలుకొని అటు విద్యార్థులకు ఇటు ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉండే ఈ రెండు కమిటీలను యుద్ధ ప్రాతిపదిక ఏర్పాటు చేయాలని కోరారు. అంబేద్కర్ విద్యార్థి సంఘం ఓయూ కార్యదర్శి ప్రశాంత్ ఉన్నారు.

యువత మేలుకో.. పొగ దగా చేస్తుంది : మాజీ ఐఏఎస్ అశోక్



నవతెలంగాణ-బంజారాహిల్స్.

ఈ దేశానికి వెన్నుముక యువత మేలుకోకపోతే దేశ భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందని.. పొగను పీల్చడం దరి చేరనివ్వడం మీ భవిష్యత్తుతోపాటు దేశ భవిష్యత్తును ప్రమాదంలో పడవేసినట్టేనని మాజీ ఐఏఎస్ అశోక్ అన్నారు. నో టొబాకో యూస్ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ ఓ నాగేశ్వరరావు ప్రతి ఏటా నిర్వహించే సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏ అశోక్ హాజరయ్యారు. అలాగే ప్రముఖ వైద్యులు సూర్యనారాయణ రాజు,చిట్టిబాబు, దైవజ్ఞ శర్మసాయం ఫౌండేషన్ సుధీర్, గాయకులు మోహన్ యాదవ్, ఓయస్ రావు చారిటబుల్ ట్రస్ట్ కుసుమరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. టొబాకో పండించే వారిని కట్టడి చేయడంతో పాటు వీటి అమ్మకాలను సైతం తగు ముఖం పట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. యువతతో పాటు చిన్న పిల్లలు సైతం ఈ సిగరెట్ వీధి బైనా గుట్కా కారణంగా ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ తంతు ఇలాగే కొనసాగితే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

ప్రయివేటు వసతి గృహాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



- సెక్యూరిటీ గార్డులు ఉండాలి
- ఎస్సార్ నగర్ ఏసీపీ పి. వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రయివేటు వసతి గృహాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులు ఉండాలని ఎస్సార్ నగర్ ఏసీపీ పి. వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి హెచ్చరించారు. ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 1200కు పైగా బాలుర, బాలికల ప్రయివేటు వసతి గహాలు ఉన్నాయి. ఇటీవల వసతి గహాలలో కొన్ని సంఘటనలు జరిగినం దున పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ప్రధానమైన పెద్ద వసతి గహాల యజమానులు 150 మందితో ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వసతి గహంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రిజిస్టర్ ఏర్పాటు చేసి హాస్టల్‌లో ఎంతమంది ఉంటున్నారు, వారి వివరాలు పూర్తిగా ఉండాలని, ప్రతిరోజూ ఎంతమంది హాస్టల్ విద్యార్థులను కలవటానికి వచ్చి వెళ్లారు, తప్పకుండా రిజిస్టర్‌లో వచ్చిన వారి పేరు రాసి సెల్ నెంబర్ తీసుకోవాలన్నారు. సెక్యూరిటీ గార్డులు మూడు షిఫ్టులలో అంటే 24/7 ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకొని ఫైర్ అధికారుల నుంచి అనుమతి పొందాలని సూచించారు. వసతి గహాలలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరిగినా, గొడవలు జరిగినా హాస్టల్ యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం హాస్టల్ నిర్వాహకులు పోలీస్ అధికారుల సూచనల మేరకు వసతి గహాలు నడుపుకుంటామని పోలీసులకు హామీ ఇచ్చారు.

నిమ్స్ ఉద్యోగుల పదవీ విరమణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ హాస్పిటల్‌లో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శుక్రవారం పదవీ విరమణ పొందారు. హాస్పిటల్‌లోని లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ నగరి బీరప్ప వారిని ఘనంగా సత్కరించి వారు హాస్పిటల్‌కు చేసిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో స్టాఫ్‌నర్స్ తిరుపతమ్మ, ఫైనాన్స్ కంట్రోలర్ శ్రీధర్, ల్యాబ్ అసిస్టెంట్ గిరిధర్, ఏసీ మెకానిక్ నాగేశ్వర్‌రావ్, సీనియర్ రేడియోగ్రఫర్ తిరుపతిరావ్, సీనియర్ ఫార్మాసిస్టులు ఉషారాణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డాక్టర్ శాంతీవీర్, డాక్టర్ ఉషా, వివిధ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొని పదవీ విరమణ చేస్తున్న తోటి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న మీడియాపై ఫిర్యాదు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ, ప్రసారం చేసిన వార్త ఛానల్స్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్,గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని తెలిపారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదన్నారు. నిజ నిజాలు నిర్ధారణ చేసుకొని ప్రసారం చేయడం మంచిదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి

- పాల్గొన్న డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తెలుగు సినిమా చరిత్రలో నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన సూపర్ స్టార్ కృష్ణ జన్మదినాన్ని శుక్రవారం పురస్కరించుకొని తార్నాక డివిజన్‌లో ఘట్టమనేని అభిమానుల సమక్షంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డి కేక్ కట్ చేసి, వారి సేవలను, ఖ్యాతిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలన చిత్ర రంగంలో 340 పైచిలుకు సినిమాల్లో ప్రధాన పాత్రలో నటించి, పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న గొప్ప నటులు కృష్ణ అన్నారు. తెలుగు లో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్ళకు మోసగాడు), తొలి ఫుల్‌స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (బకచోడి) వంటివి అందించి నూతన టెక్నాలజీలను పరిచయం చేసిన గొప్ప నటులు, దర్శకుడు అన్నారు.రాజకీయ రంగంలో కాంగ్రెస్ పార్టీలో చేరి, ప్రజా జీవితంలో ఎన్నో గొప్ప సేవలను అందించిన కీర్తిశేషులు కష్ణ నశ్రీవప్రశ్రీనఙ. తెలుగు సినిమా ఉన్నంత వరకు వారి ఖ్యాతి నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కు చెందిన నాయకులు, అభిమానులు ఎంఆర్ ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, ఎంఆర్ వినోద్ కుమార్, జీ.శ్రీనివాస్, జీ.మధు సుధన్ రెడ్డి, వేణు యాదవ్, ఎంఆర్ అనిల్ కుమార్, బీఎం పురుషోత్తం పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్టు




నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో పల్సర్ బైక్ దొంగతనం చేసిన నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మలక్‌పేట్‌లో నివసిస్తూ కూరగాయల వ్యాపారం చేస్తున్న 20 ఏండ్ల అబ్దుల్ రవుఫ్ బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కలర్ పల్సర్ బైక్ (బైక్ నంబర్ TSO8HA9216) దొంగతనం చేశాడు. ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణ, బోరబండ ఎస్‌హెచ్ఓ ఎస్వి శేఖర్, ఆదేశాల మేరకు డీఐ భూపాల్ గౌడ్ ,క్రైమ్ సిబ్బంది సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ సీఐ జాకీర్ హుస్సేన్ సహకారంతో నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేశారు. నేరస్థుడు గతంలో ఎల్బీనగర్, హయత్ నగర్, మీర్‌చౌక్, ఫలక్‌నుమా ,పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలలో నిందితుడిగా ఉన్నట్టు ఆధారాలు సేకరించారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

రైల్వే బెంచ్‌పై మృతదేహం లభ్యం



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో రైల్వే బెంచ్‌పై మృతదేహం లభ్యమైన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తమ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ బెంచ్ పై ఓ గుర్తు తెలియని వృద్ధుడు పడుకొని మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఎవరైనా ఆ మృతుడి సంబంధికులు ఉంటే వెంటనే 040-23202238, 9866357238 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఫోన్ ట్యాపింగ్ ప్రజాస్వామ్యానికి ముప్పు

- నాగభూషణం చారి



నవతెలంగాణ-అంబర్‌పేట

ఫోన్ ట్యాపింగ్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అలాంటివి భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వాలు చూసుకోవాలని బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి అన్నారు. శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ తలపెట్టిన ధర్నాకు మద్దతుగా అంబర్‌పేట లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు యశ్వంత్, రామచందర్ ముదిరాజ్, రామచంద్ర గుప్తా, కృష్ణ, శ్రవణ్, పెంటం రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్
- పరీక్ష నిర్వహణపై అధికారులతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష నిర్వహణపై కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో రీజినల్ కోఆర్డినేటర్స్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, డిపార్టుమెంటల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షను జిల్లా నుంచి 40,569 మంది అభ్యర్థులు రాయనున్నారని, వారికోసం 77 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంత వరకూ నిరంతర నిఘా పెట్టాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంతవరకు రీజినల్ కోఆర్డినేటర్స్, సూపరింటెంట్స్ అప్రమత్తంగా ఉంటూ.. పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జాయింట్ కస్టోడియన్స్ జ్యోతి, టి.రవి, ఎం.సూర్యప్రకాష్, ఎస్.రాజేష్ కుమార్, బి. అపర్ణ, రీజినల్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎన్.చందన, డాక్టర్ లక్ష్మి, శ్రీనివాసరెడ్డి, డాక్టర్ బి.సత్యనారాయణ, డాక్టర్ ఎ.కృష్ణయ్య, డాక్టర్ రాజేందర్ నాయక్, డిపార్టుమెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు పశువులను తరలించాలి



- చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దు
- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బక్రీద్ సందర్భంగా నిబంధనల మేరకు పశువులను తరలించాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బక్రీద్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంత వాతవరణంలో పూర్తి చేసేందుకు పోలీస్ అధికారులు అన్ని చర్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా శుక్రవారం బంజారా హిల్స్‌లోని సీసీసీలో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, రావాణా, పశుసంవర్ధక శాఖ అధికారులతో కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. పశువుల తరలింపు విషయంలో నిబంధనలు పాటించేవిధంగా చర్యలపై దృష్టి సారించారు. నగర వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తామని సీపీ తెలిపారు.

చెక్‌పోస్టుల వద్ద జీహెచ్ఎంసీ, పశుసంవర్ధక శాఖ, పోలీస్ శాఖ అధికారులు విధుల్లో ఉంటారని తెలిపారు. శివారు ప్రాంతాల్లో పశులను తరలించే సమయంలో నిబంధనలు పాటించాలని, సరైన పత్రాలు చూపించాలని సీపీ సూచించారు. అక్రమంగా పశువులను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులను స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలిస్తామని సీపీ స్పష్టం చేశారు. ఎవరూ చట్టన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సీపీ సూచించారు.

అన్ని ఏర్పాటు పూర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడులను పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సీపీ ఈ సందర్భంగా తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశామని, పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించామని తెలిపారు.

ఓయూలో నూతన ఒప్పందం



నవతెలంగాణ-ఓయూ

స్టెప్‌వెల్ పునరుద్ధరణ, బయోగ్యాస్ యూనిట్ కోసం ఓయూ అవగాహన ఒప్పందాలపై శుక్రవారం ఓయూ పరిపాలనా భవన్‌లో సంతకం చేసింది. ఓయూ క్యాంపస్‌లో సుస్థిరత, వారసత్వ సంరక్షణను ప్రోత్సహించడానికి రెండు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు ప్రకటించింది.

చారిత్రక బావుల పునరుద్ధరణ : మొదటి అవగాహన ఒప్పందం అయితే ప్రభుత్వేతర సంస్థ అయిన సొసైటీ ఫర్ ది అడ్వాన్స్మెంట్ ఆఫ్ హ్యూమన్ ఎండీవర్ (ఎస్ఏహెచ్ఈ) తో ఉంది. (ఎన్‌జీఓ) సహకారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న మూడు చారిత్రక స్టెప్‌వెల్‌లను పునరుద్ధరించడంపై దృష్టి పెడుతుంది. మెకానికల్ ఇంజనీరింగ్ బ్లాక్ సమీపంలో ఉన్న స్టెప్వెల్ లోని యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లాక్ సమీపంలో ఉన్న అడిక్మెట్ మెట్ల బావి ఈ భాగస్వామ్యం లక్ష్యాలు : మెట్ల బావుల నిర్మాణ లక్షణాల పునరుద్ధరణ. స్టెప్వెల్స్ పునరుజ్జీవనం.

ఎస్ఏహెచ్ఈ ప్రతిపాదించిన ప్రణాళికల ఆధారంగా చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. పునరుద్ధరణ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను భద్రపరచడం. బయోగ్యాస్ టెక్నాలజీని పరిచయం చేయడం, రెండో అవగాహన ఒప్పందంలో ఘన వ్యర్థాల నిర్వహణకు అంకితమైన మరో స్వచ్ఛంద సంస్థ సాహాస్ మరియు అహుజా ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. లిమిటెడ్. (ఏఈఎస్). ఈ త్రైపాక్షిక ఒప్పందం ఓయూ క్యాంపస్‌లో రోజుకు 2 టన్నుల (టీపీడీ) బయోగ్యాస్ యూనిట్‌ను ఏర్పాటు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. 2001 లో స్థాపించబడిన సాహాస్, ప్రాజెక్ట్ కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులను పొందటానికి దాని నెట్వర్క్‌ను ప్రభావితం చేస్తుంది.

వ్యర్థాల నిర్వహణ ఇంజనీరింగ్ సంస్థ అయిన ఏఈఎస్, బయోగ్యాస్ యూనిట్ సాంకేతికత, పరికరాలను అందిస్తుంది. అదనంగా, వారు యూనిట్ను కమిషన్ చేసి, ఓయూ కి అప్పగించే ముందు ఆరు నెలల పాటు కార్యాచరణ మద్దతును అందిస్తారు. కార్యక్రమంలో ఓయూ బృందం సభ్యులు ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, రిజిస్ట్రార్, ఓయు, ప్రొ. బి. రెడ్డి నాయక్, ఓఎస్డి, విసి, ప్రొ. జిబి రెడ్డి, డైరెక్టర్, సిడిఇ, ప్రొఫెసర్ సి. శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఎ. పాట్రిక్, డాక్టర్ వై. సాహాస్ బృందంలో ఎ. రచనా (సీఈఓ) సునియానా కుంద్రా, మిస్టర్ రాజ్ బాబు ఉన్నారు. దేవేందర్ కె. అహుజా (ఎండీ) డాక్టర్ దిశా అహుజా (డైరెక్టర్) శ్రుతి అహుజా (డైరెక్టర్), డాక్టర్ సందీప్ కె (డైరెక్టర్) అహుజా ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



- ఏఆర్ఓ టీ. వెంకన్న

నవతెలంగాణ - ధూల్ పేట్

జూన్ 4 వ తేదీన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కౌటింగ్ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కమల నెహ్రూ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలోని చార్మినార్ అసెంబ్లీ -66 డిఆర్సి కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ని చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం -66 సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఏ ఆర్ ఓ) జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కౌంటింగ్ హాల్లో 198 ఈ వీ ఎం లకు సంబంధించి 14 టేబుళ్లను ఏర్పాటు చేసి 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చెప్పట్టానున్నామన్నారు. ప్రతి టేబుల్‌కూ ఒక్క మైక్రో అబ్జర్వర్, ఒక్క కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు సహాయకులను ఏర్పాటు చేశామన్నారు.

చార్మినార్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 2,30,298 మంది ఓటర్లు ఉండగా.. 1,11,761 ఓట్లు పోలయ్యాయని, 48.53 శాతం పోలింగ్ నమోదైందన్నారు . కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సంబంధించి ప్రత్యేక పాసులు కలిగి ఉన్న వారిని మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఇస్తామన్నారు. కౌంటింగ్ హాల్ లోకి అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది తో పాటు ఎవరికి మొబైల్ ఫోన్ ల కు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కి సంబంధించి వివరాలను రౌండ్ ల వారిగా సమాచారం అందించేందుకు ప్రత్యేక మీడియా పాయింట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు అవసమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజా సంఘాలను, కుల సంఘాలను గౌరవించాలి

ఉద్యమ లింగంగౌడ్ జాజుల

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, పట్టణాల్లో కుల సంఘాల జేఏసీలు ఏర్పాటు చేసి వాళ్ళ కుల వత్తులను కూడా ఉద్యమంలో భాగం చేశారని అన్నారు. సబ్బండ కులాలు ఉద్యమిస్తేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిపించాలి

- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



నవతెలంగాణ - ముషీరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసు లో సమగ్ర విచారణ జరిపించాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్, విజయ రామారావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ. ఫోన్ టాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. వెంటనే ఈ కేసును సీబీఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని దీని అంతటికి కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆర్ అని విచారణలో తేలింది అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంతవరకు కేసీఆర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయని కేసు వ్యవహారాన్ని పట్టనట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తానని చెప్పిన సీఎం.. ఇన్ని సంచలనాత్మక విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం స్కామ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీక్‌పై చర్యలు ఏవని ప్రశ్నించారు. పోలీసు అధికారులు, కేసీఆర్ ప్రమేయంతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నిందితుడు వాంగ్మూలంలో చెప్పారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఫోన్లు, చివరికి జడ్జీల ఫోన్లూ ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుడిగా ఉన్న రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఒత్తిడికి లొంగిపోయారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదనను తరలించి పోలీస్ వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు పోలీస్ అధికారులు చెప్పారన్నారు. ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని అన్నారు.

బీజేపీ నాయకుడు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కారణంగానే సమంత నాగ చైతన్యలు విడాకులు తీసుకున్నారనే సంచలన ఆరోపణలు చేశారు. అలాగే ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫోన్ కూడా ట్యాప్ చేయించారని, ఓ ఫైల్ కూడా తయారు చేశారని బూర ఆరోపించారు. ఈ ధర్నాలో బీజేపీ కార్పొరేటర్లు రచన శ్రీ, పావని వినయ్ కుమార్, రవి చారి, సీనియర్ నాయకులు వినయ్ కుమార్, సుబ్రహ్మణ్య శర్మ, వెంకటేష్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ మహేందర్, ఆనంద్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

చీఫ్ ఇంజినీర్ కిషన్‌కు ఘనంగా వీడ్కోలు

- సన్మానించిన ఇంజినీర్లు, ఉద్యోగులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో చీఫ్ ఇంజనీర్‌గా పదవీవిరమణ చేసిన కిషన్ కార్తివాడను ఇంజనీర్ విభాగంతోపాటు ఉద్యోగులు, అధికారులు ఘనంగా సన్మానించారు. మే 31, చీఫ్ ఇంజనీర్ కిషన్ కార్తివాడతోపాటు ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్లు పీ.కృష్ణ చైతన్య, డీ.కోటేశ్వర్‌రావులు పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా టీఎస్‌పీహెచ్ అండ్ ఎంఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీలోని పన్వార్ లాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు. ఇంజినీరింగ్ విభాగంలో వారుచేసిన సేవలను కొనియాడారు. జీహెచ్ఎంసీలో వివిధ విభాగాలల్లో పనిచేసి, పేరు ప్రతిష్టలు సంపాదించిన చీఫ్ ఇంజినీర్ కిషన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. కిందిస్థాయి ఉద్యోగులకు కిషన్ అందించిన సలహాలు, సూచనలను ఆయన మంచితనాన్ని గుర్తు చేశారు. రిటైర్మెంట్ అనేది జీవితంలో ఒక భాగమన్నారు. మన ఉద్యోగ సమయంలో మనం ఏం చేశామో గుర్తు చేసుకోవడానికి, భవిష్యత్తులో ఏం చేయాలో నిర్ణయించుకునే రోజు అన్నారు. జీహెచ్ఎంసీకి కిషన్ అందించిన సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పనిచేయడం తన అదృష్టమన్నారు. జీహెచ్ఎంసీ ఉద్యోగులంతా తనకు ఒక కుటుంబంలా మారారన్నారు. ఎస్ఆర్‌డీపీ పెద్ద ప్రాజెక్టుల రూపకల్పనలో పాలు పంచుకోవడం తనకు ఎంతో సంతప్తి ఇచ్చిందని తెలిపారు. జీహెచ్ఎంసీలో పనిచేయడం ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. పని విషయలో రాజీ పడకుండా నిజాయతీ, అంకిత భావం, వంద శాతం శ్రద్ధ పెట్టడం వల్ల సక్సెస్ అవుతామని వివరించారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న ఉద్యోగులు కిషన్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాలల్లో పనిచేసి ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మొత్తం 33మంది పదవీవిరమణ పొందారు. శుక్రవారం సిటీపోలీస్ కోఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నేతృత్వంలో బంజారాహిల్స్‌లోని సీసీసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని అడ్మిన్ పరిమళ హనా నూతన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు, సొసైటీ కార్యదర్శి నల్లా శంకర్‌రెడ్డితోపాటు ఆ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

మానసిక వికాసానికి కళలు

- బాలభవన్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్
- ప్రారంభించిన డైరెక్టర్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మానసిక వికాసానికి కళలు దోహదం చేస్తాయని జవహర్ బాలభవన్ డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జవహర్ బాలభవన్‌లో క్రియేటివ్ ఆర్ట్ ఇన్ స్ట్రక్టర్, ఆర్టిస్ట్ కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చదువు అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదనీ, అంతకు మించి పిల్లల్లో ఉన్న సజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. వివిధ అంశాలపై చిత్రాలు గీసిన చిన్నారులతో ఆమె ముచ్చటించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాలభవన్ లైబ్రేరియన్ వరలక్ష్మి డ్యాన్స్ టీచర్ ఎ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



'చేవెళ్లలో గెలవబోతున్న రంజిత్ రెడ్డి'



నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే మహమ్మద్ జోస్యం చెప్పారు. ఈ మేరకు శుక్రవారం రంజిత్ రెడ్డి గెలుపు కోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీలందరూ రంజిత్ రెడ్డి వైపే ఉన్నారని అన్నారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలని ఆకాక్షిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్‌తోనే యువతకు, మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం దర్గాలో 101 కొబ్బరికాయలు, చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, మొయినుద్దీన్, నాసిర్, హైమధ్ పాషా, ఖాలేదు తదితరులు పాల్గొన్నారు.

'మాజీ సీఎం కేసీఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలి'



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ బోరబండ డివిజన్ నాయకులు మహేష్ కాసుల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను తెలంగాణ జాతీయ చిహ్నాన్ని రూపుదిద్దడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పు చేస్తున్న సమయంలో.. ఈ ఫోన్ టాపింగ్ విషయాన్ని పక్కదోవ పట్టించడానికి తెలంగాణ గీతం, చిహ్నాన్ని పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. గతంలో ఉన్న చిహ్నం రాచరికపు పోకడలకు అనుకూలంగా ఉన్నందున మార్పు చేయడానికి ఈ ప్రజా ప్రభుత్వం పూనుకుందని తెలిపారు.

తెలంగాణ అవతరణ
దినోత్సవ వేడుకల పోస్టర్ విడుదల



నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జూన్ 1వ తేది నుండి 3వ తేదీ వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. 1వ తేది సాయంత్రం 6 గంటలకు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ, 2వ తేదిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకలను సాయంత్రం 6 గంటలకు జిల్లాలగూడ చందన చెరువు కట్టపై అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం, 3వ తేదీన జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించాలని వివరించారు. తర్వాత ఆయా మండల, మున్సిపల్, కార్పొరేషన్, డివిజన్ల పరిధిలోని దావఖానాలు, అనాథ శరణాలయాలలో పండ్లు, స్వీట్లను పంపిణీ చేయాలని సూచించారు. ఈ ఆవిష్కరణలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, మహేశ్వరం పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో
క్రీడా యాజమాన్యం విఫలం



- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి

నవతెలంగాణ - హయత్‌నగర్

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో క్రీడా యాజమాన్యం విఫలమైందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అన్నారు. కార్మికులతోటి వెట్టిచాకిరి చేయించుకుంటుందని హయత్ నగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద చేపట్టిన ధర్నా శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గత 20 ఏండ్లకు పైగా పనిచేస్తున్నా వారి వేతనం గొర్రె తోక బెత్తడు అన్న మాదిరిగా రోజుకు 406 రూపాయల చొప్పున చెల్లిస్తున్నారని అన్నారు. నెలలో 20 రోజులకు మించి పనులు దొరకట్లేదని చెప్పారు. దీంతో నెలకు 7, 8 వేలతో జీవనం సాగించడం కదు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కనీస వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం చేసిన చట్టాలనే ప్రభుత్వ సంస్థలు అమలు చేయకుండా కార్మికులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే కనీస వేతనాలు పెంచి, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మిక వర్గం సమ్మెలోకి వెళ్తుందని.. క్రీడా డైరెక్టర్, హయత్ నగర్, గున్గల్ క్రీడా బాధ్యులే దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. క్రీడ అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు, యాదయ్య, నాగయ్య, రాజు, పి. లావణ్య, రమాదేవి, సుశీల, చంద్రకళ, లక్ష్మీబాయి, అక్షరమ్మలు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీల ప్రకటనలతో మోసపోవద్దు

గుర్తింపు పొందిన విత్తనమే మేలు

విత్తనాలు, ఎరువులు కొనుగోళ్లలో అప్రమత్తత అవసరం

రైతులూ జాగ్రత్త..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సాగు ప్రారంభం కానుంది. విత్తనాలు, ఎరువులు సమాకూర్చుకునే సమయం దగ్గరపడింది. ఈ సమయంలో పలు కంపెనీల విత్తనాల పురుగుల మందుల ప్రచారం జోరుగా ఊపందుకుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేటు కంపెనీలు ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలు సాగిస్తున్నాయి. కంపెనీల యాజమాన్యాలు జిల్లాలోని డీలర్లకు ప్యాకేజీలు, విదేశీ టూర్ల ఆఫర్ చేస్తున్నాయి. పత్తి విత్తనాలకు సంబంధించిన కంపెనీలు ఆయా గ్రామాల్లో రైతులను ఆకట్టుకునేలా వాహనాల్లో వచ్చి కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. మైక్సెట్ ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలు మార్కెట్లకు చేరుతున్నాయి. ఆయా కంపెనీల వలలో రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ఆకర్షణీయ ప్రకటనలకు లోను కావద్దు..

ఆయా కంపెనీల ప్రకటనలు, ప్రచారాలకు లోబడి విత్తనాలు కొనుగోలు చేయరాదు. ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో గుర్తింపు లేని లేబుల్‌తో కొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నాయి. కంపెనీల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్ని సరి చూసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి. విత్తన కంపెనీపై ప్రభుత్వ నిబంధనల వివరాలు ఉన్నాయో..? లేదో..? జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా విత్తనాల్ని ఉత్పత్తి చేసే కంపెనీపై నమ్మకం ఉండాలి.

నాణ్యమైన విత్తనాలు కొనాలి..

ప్రభుత్వ లెసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి. కొన్న విత్తనాల రసీదు తమ వద్దనే ఉంచకోవాలి. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు. దళారులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లా రైతాంగం అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాలు వస్తే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి. అధికారులు అందుబాటులో ఉంటారు.

రేఖమేరీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి

పురుగు మందు కొనే ముందు..

1.వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే పురుగుల మందు కొనుగోలు చేయాలి.
2.పురుగుల మందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగు మందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విష పూరితమైతే ఎరుపు రంగు, విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులుంటాయి.
3.పురుగు మందులు రెండు, మూడు రకాలు కలిపి వాడరాదు.
4.వాడిన డబ్బాలు, సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి.
5.పురుగు మందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించొద్దు.

ఎరువులు కొనే ముందు..

1.అధీకృత డీలర్ల నుంచే ఎరువులను కొనుగోలు చేయాలి.
2.మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి. ఒకవేళ చేతికుట్టు ఉంటే సీసం సీల్ ఉందో లేదో చూసుకోవాలి.
3.ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తి చేసిన సంస్థ, ఉత్పత్తిదారు పేరు ఉంటేనే కొనాలి.
4.చిల్లులు పడిన, బిరిగిన ఎరువుల బస్తాలను కొనొద్దు. అన్య పదార్థాలు కలిస్తే ఆ ఎరువు కల్తీదిగా గుర్తించాలి.
4.కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి. ఎరువుల నాణ్యతపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయ అధికారి సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.

విత్తనాలు కొనేముందు..

1.వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన అధీకృత డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి.
2.బిల్లుపై విక్రయదారు పేరు, కేంద్ర, రాష్ట్ర అమ్మకపు పన్ను నెంబర్, రైతు, గ్రామం పేరు, విక్రయదారు సంతకం తేదీలు, రకం పేరు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీలు, నికర తూకం, నికర ధర, కంపెనీ పేరు ఉన్నాయో..? లేదో..? సరి చూసుకోవాలి.
3.లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనవద్దు.
4.విత్తన ప్యాకెట్ సీసా, సంచి, డబ్బాపై సీల్ ఉందో..? లేదో..? నిర్ధారించుకోవాలి.
5.కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్దే తూకం వేయించాలి.
6.విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రపర్చాలి.
7.మొలకెత్తే దశ, పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలి.



'జాగృతి' ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ - నాగోల్

హనుమాన్ జయంతి సందర్భంగా వానరులు(కోతులకు) భోజనం కోసం బీఎన్‌రెడ్డి నగర్‌లోని సాహెబ్ నగర్‌లో జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి విగ్రహం నుండి కొహెడ గుట్ట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారన్నారు. ఈ ర్యాలీ ఉద్దేశం గుట్ట మీద ఉన్న దాదాపు 200 వానరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ శేషు, నిర్వాహకులు శ్రీనివాస్, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

9.23 నిమిషాలు.. 104 చెక్‌మేట్లు..

- ప్రపంచ రికార్డును సాధించిన ఐదేండ్ల చిన్నారి

నవతెలంగాణ - సిటీబ్యూరో

స్థానిక మై హెూమ్ అబ్రా అపార్ట్‌మెంట్స్‌లో ఐదేండ్ల చెస్ ప్రాడిజీ ఇషాని చక్కిలం కేవలం 9.23 నిమిషాల్లో 104 చెక్‌మేట్-ఇన్-వన్-మూవ్ పజిల్స్‌ను పరిష్కరించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా "బేబి ఇషాని తాత, సిగ్నిటీ టెక్నాలజీ చైర్మెన్ సి.వి.సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ సంఘటన ఇతర పిల్లల్లో చెస్ పట్ల ఆసక్తిని రేకెత్తించాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.

పలువురి అభినందనలు

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, బ్రిటీష్ డిప్యూటీ హై-కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. యువ ప్రతిభను పెంపొందించడం, పిల్లల్లో చెస్‌ను ప్రోత్సహించడంలో రాయ్ చెస్ అకాడమీ యొక్క నిబద్ధతను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో చెస్ క్రీడాకారులు, కోచ్‌లు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.



పిల్లల జీవితాలకు
సెగ పెడుతున్న పొగాకు

- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జి.కృష్ణవేణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పొగాకు పిల్లల జీవితాలకు సెగ పెట్టి కుటుంబానికి ఆవేదన మిగులుస్తుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జి.కృష్ణ వేణి అన్నారు. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్, గోశాల దగ్గర మోతీలాల్ నెహ్రూ నగర్‌లో పిల్లలకు పొగాకు వల్ల నష్టాలపై డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ ఫౌండర్ సెక్రటరీ, కె. సాయిబాబా 2 క్రికెట్ కిట్లు ఇవ్వగా లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జి.కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ కవిత, ఆయా విజయ క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాడ్మింటన్‌లు, పుస్తకాలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ హానికరమైన పొగాకు ఉత్పత్తులతో యువతను లక్ష్యంగా చేసుకోవడం అంతం కావాలనే విషయంపై దృష్టి సారించిందన్నారు. యువతపై పొగాకు హానికరం పైఅవగాహన పెంచడానికే ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఇప్పటికే పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతుంటే ఈ పొగాకు వల్ల మరింత హానికరం పెరుగుతుం దన్నారు. బాలలూ వాటి కోరల్లో చిక్కుకోవడం ఆందోళన పరిచేదేనన్నారు. యువత ఎక్కువగా హుక్కా, ఈ-సిగరెట్ వంటి వాటికి ఆకర్షితులవడం వల్ల వారి ఆరోగ్యాన్ని గుల్లచేస్తాయని హెచ్చరించారు.

పనిచేసే వయసులోని వ్యక్తుల దుర్మరణాల మూలంగా ఇండియా ఏటా రూ.46 వేల కోట్ల మేరకు ఉత్పాదకతను నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా, కనీసం 37 మిలియన్ల మంది యువకులు 13-15 సంవత్సరాల మధ్య పొగాకును ఉపయోగిస్తున్నారని తెలిపారు. 13-15 సంవత్సరాల వయస్సు గల అబ్బాయిలలో 11.5 శాతం, బాలికలలో 10.1 శాతం పొగాకు (4 మిలియన్లు) వాడుతున్నారన్నారు. వ్యాపారాల కోసం పొగాకు పరిశ్రమ యువతను ఎందుకు టార్గెట్ చేస్తోందని హెచ్చరించారు. పొగతాగడం వల్ల వచ్చే సమస్యలు వాసనలనూ గ్రహించలేరని, ఊపిరి సమస్యలు, క్యాన్సర్, గుండె పోటు, ఎముకలూ బలహీనపడే కాళ్లు, వినికిడి సమస్యలు, మగతనమూ దెబ్బతింటుందని తెలిపారు. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అంటారు. పొగ పీల్చడమే కాదు పొగాకు సంబంధిత ఏ పదార్థాలు శరీరంలోకి వెళ్ళినా హానికరమే అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ అని చెప్పారు. అర్ధాంతర మరణాలకు కారణమవుతూ ఎన్నో కుటుంబాల్లో శోకాగ్నులు రగిలిస్తున్న నోటి క్యాన్సర్ వల్ల దేశార్థికానికీ తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ జి.కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ కవిత, ఆయా విజయ పాల్గొన్నారు.



హెల్త్ క్యాంపులను
వినియోగించుకోవాలి : ఎల్లయ్య

నవతెలంగాణ - వనస్థలిపురం



హెల్త్ క్యాంపులను వినియోగించుకోవాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య కార్మికులను కోరారు. వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ లేబర్ అడ్డా దగ్గర శుక్రవారం సిఎస్‌సి హెల్త్ కేర్ సోమాజిగూడ సహకారం, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న కార్మికులకు అందరికీ టెస్టులు చేసినట్టు తెలిపారు. ఈ క్యాంపు కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సిఎస్‌సి హెల్త్ కేర్ సోమాజిగూడ ఆసుపత్రి యజమాన్యానికి, డాక్టర్స్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జూన్ 2వ తేదీన సాహెబ్ నగర్ అంబేద్కర్ బొమ్మ దగ్గర హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ క్యాంపునకు వచ్చే కార్మికులు లేబర్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని ఆలేటి ఎల్లయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి హెల్త్ కేర్ డాక్టర్లు సమీర్, సుజాత, ఆర్. కిరణ్, ఎన్జీవో కాలనీ లేబర్ అడ్డా నాయకులు అంజయ్య, ఆశయ్య మోహన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజానీకానికి
కాంగ్రెస్ ప్రభుత్వంలో విముక్తి

- కాంగ్రెస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు దెంది శశిధర్

నవతెలంగాణ - హస్తినాపురం



తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలంగా రాచరికపు పాలనలో మగ్గుతున్న ప్రజానీకానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో విముక్తి లభించిందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం దశాబ్ది కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అవమానాలను భరిస్తూ వచ్చిందన్నారు. ఉద్యమకారులను మొదలుకొని ఎంతో మంది ప్రజాతంత్ర వాదులను పట్టించుకోని చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని విమర్శించారు. దానికి నిదర్శనం నేటి ఉద్యమకారుల స్థితిగతులేనని మండిపడ్డారు.

తెలంగాణ అస్థిత్వంపై అలుపెరుగని పోరాటాలు చేసిన కాంగ్రెస్ పార్టీ పైన, రాష్ట్ర గీతం, రాష్ట్ర చిహ్నం విషయంలో అనవసరపు రాద్ధాంతం చేయడం హేయమైన చర్య అని అని అన్నారు. తెలంగాణ సమాజం వీటిని సహించబోదని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

తాటి ముంజలతో ఎన్నో లాభాలు..

ఎండాకాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మార్కెట్లో మనకు కనిపిస్తుంటాయి. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి.

వీటలో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ



మొత్తంలో శరీరానికి కావాల్సిన ఎనర్జీ ఉంటాయి. అందుకే వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా మంచిది. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై, శరీరంపై చెమటకాయలు వస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే..

.వేసవికాలంలో ఎన్ని నీళ్లు తాగినా దప్పిక తీరకపోవటం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని రక్షించుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

గర్భిణీలకు కొంత మందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది. అలాంటి సమయంలో ముంజల్ని తినడం వల్ల ఆ సమస్యకు చెక్ పెట్టొచ్చు. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చు.


వేసవిలో వచ్చే తాటిముంజల్ని రోజూ క్రమం తప్పకుండా తినడం ద్వారా లివర్ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది.

ఇది చర్మానికి కావల్సినంత తేమను అందించి వేసవి కాలంలో వచ్చే చెమటకాయల్ని నివారిస్తుంది. అలాగే ఎండ వేడిమి వల్ల ముఖంపై ఏర్పడే మచ్చలను తగ్గిస్తుంది.

శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి.

ఇది నిలబడే బంధం కాదు

చిన్న వయసులోనే పెండ్లి, పిల్లలు, కుటుంబం, బాధ్యతలు... ఇవన్నీ భరించాలంటే ఏ అమ్మాయికైనా కష్టమే. తాను అనుభవించాల్సిన సంతోషం మొత్తం వదిలేసుకున్నామనే భావన కచ్చితంగా వస్తుంది. ఇక భర్త కూడా చనిపోతే అది భరించడం మరీ కష్టం. అయితే ఎన్ని సమస్యలు వచ్చినా కుటుంబం కోసమే బతికే వాళ్లు కొందరుంటారు. మళ్ళీ పెండ్లి చేసుకొని కొత్త జీవితం ప్రారంభించే వారూ ఉంటారు. ఈ రెండూ కాక సమస్యల్లో ఉన్న తనపై ఎవరైనా కాస్త జాలి చూపిస్తే అదే నిజమైన ప్రేమ అనుకొని ఆలోచించకుండా వాళ్ళ వలలో పడిపోతారు. ఇదే ఎన్నో సమస్యలకు దారి తీస్తుంది. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

సుమారు 65 ఏండ్ల బాలమ్మ ఐద్వా ఆఫీసుకు వచ్చింది. ఈ వయసులో ఈమెకు ఏమిటి సమస్య హాయిగా ఇంట్లో మనవళ్ళ, మనవరాళ్లతో ఆడుకోవచ్చు కదా? ఈ వయసులో ఇక్కడికి వచ్చింది ఏంటి? అనుకున్నాం ముందు. ఆమె వస్తూనే 'అమ్మా నా సమస్యను ఎలాగైనా మీరే పరిష్కరించాలి. తెలిసిన వాళ్ళు చెబితే ఎంతో నమ్మకంతో మీ దగ్గరకు వచ్చాను. మీరే ఎలాగైనా ఈ సమస్య నుండి బయటపడేయాలి' అంటూ ఏడుపు ముఖం పెట్టింది.

అసలు సమస్య ఏంటో చెప్పమని ఆమెను కూర్చోబెట్టి మాట్లాడితే 'నాకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు. ఈ మధ్య కాలంలోనే నా పెద్ద కొడుకు చనిపోయాడు. కోడలు, పిల్లలు మాతోనే ఉంటున్నారు. పెద్దోడు చనిపోయిన ఏడాదికి నా భర్త కూడా చనిపోయారు. ఇద్దరు కొడుకులు వేరే చోట ఉంటున్నారు. ఇప్పుడు సమస్య నా పెద్ద కోడలితోనే. మేనరికం అని చేసుకున్నాను. ఆమెకు ముగ్గురు పిల్లలు. నా కొడుకు మెకానిక్‌గా పని చేసేవాడు. కోడలు కూడా ఎనిమిదేండ్ల నుండి ఉద్యోగం



నాకు పదహారేండ్లు ఉన్నప్పుడే పెండ్లి చేశారు. 22 ఏండ్లు వచ్చే సరికి ముగ్గురు పిల్లలు పుట్టారు. నేను నా భర్త చాలా సంతోషంగా ఉండేవాళ్ళం. ఆయనకు చిన్న ఆక్సిడెంట్ జరిగింది. ఆర్థికంగా కొంచెం ఇబ్బందిగా ఉండేది. అప్పటి నుండే నేను ఉద్యోగం చేస్తున్నాను. అందరితో సరదాగా ఉండేదాన్ని, కానీ నాకే తెలియకుండా రాహుల్‌తో చనువుగా మాట్లాడడం, అతన్ని ఇష్టపడడం జరిగిపోయింది

చేస్తుంది. మొదట్లో బాగానే ఉండేది. కానీ ఉద్యోగం చేస్తున్నప్పటి నుండి పూర్తిగా మారిపోయింది. అక్కడ తన కంటే పదేండ్ల చిన్న అబ్బాయితో సంబంధం పెట్టుకుంది. ఆ దిగులుతోనే నా కొడుకు ఆరోగ్యం పాడుచేసుకొని చనిపోయాడు. నా కొడుకు చనిపోయి తర్వాత ఇప్పుడు ఆమెకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. కానీ పిల్లలపై ఈ ప్రభావం ఉంటుంది కదా! నా మనవడికి 20 ఏండ్లు ఉంటాయి. ఒక అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చి ఆమెనే పెండ్లి చేసుకుంటా అంటున్నాడు. 'పెద్ద వాళ్ళతో మాట్లాడి పెండ్లి చేస్తాం, ముందు ఆ అమ్మాయిని వాళ్ల ఇంట్లో వదిలిపెట్టి రా' అన్నా నా మాట వినడం లేదు. 'అమ్మ నాకంటే ఐదేండ్లు పెద్ద అబ్బాయిని ఇంటికి తీసుకొస్తుంటే ఏమీ అనలేదు కానీ, నేను ఈ అమ్మాయిని తీసుకొస్తే మాత్రం తిడుతున్నారు, కొడుతున్నారు' అంటూ ఎదురు మాట్లాడుతున్నాడు.

నా కొడుకు చనిపోయిన తర్వాత వేరే అబ్బాయిని, మంచి వ్యక్తిని చూసి నా కోడలికి మళ్ళీ పెండ్లి చేద్దామనుకున్నాను. చిన్న వయసులో భర్త చనిపోయాడు. నాకూ వయసు అయిపోయింది. ఆమెకూ ఓ తోడు ఉంటుంది అనుకున్నాను. కానీ ఆమె ఇలా చేస్తుంది. తనతో మాట్లాడి ఒక మార్గం చూపించండి' అంది.

అంతా విన్న తర్వాత ఆమె కోడలు దీపికను పిలిచి మాట్లాడితే 'నాకు పదహారేండ్లు ఉన్నప్పుడే పెండ్లి చేశారు. 22 ఏండ్లు వచ్చే సరికి ముగ్గురు పిల్లలు పుట్టారు. నేను నా భర్త చాలా సంతోషంగా ఉండేవాళ్ళం. ఆయనకు చిన్న ఆక్సిడెంట్ జరిగింది. ఆర్థికంగా కొంచెం ఇబ్బందిగా ఉండేది. అప్పటి నుండే నేను ఉద్యోగం చేస్తున్నాను. అందరితో సరదాగా ఉండేదాన్ని. కానీ నాకే తెలియకుండా రాహుల్‌తో చనువుగా మాట్లాడడం, అతన్ని ఇష్టపడడం జరిగిపోయింది. రాహుల్‌కి కూడా నేనంటే చాలా ఇష్టం, నన్ను ప్రేమిస్తున్నాడు. అతను లేకుండా నేను ఉండలేను. నాకు జీవితంలో ఏమీ లేకపోయినా పర్లేదు. రాహుల్ ఉంటే చాలు అనిపిస్తుంది. నా భర్త చనిపోయి నాలుగేండ్లు అవుతుంది. అప్పటి నుండి రాహుల్ నాపై ఇంకా ఎక్కువ ప్రేమ చూపిస్తున్నాడు. మేము కలిసి ఉండాలనుకుంటున్నాం' అంది.

దానికి మేము 'మరి మీ పిల్లల పరిస్థితి ఏంటీ' అంటే 'వాళ్ళూ మాతోనే ఉంటారు. రాహుల్ పిల్లలతో కూడా బాగా మాట్లాడతాడు. పిల్లలకు కూడా రాహుల్ అంటే ఇష్టమే. అందుకే మేమందరం కలిసే ఉంటాము' అంది. 'సరే అయితే మేము రాహుల్‌తో కూడా మాట్లాడతాం' అని చెప్పి అతన్ని పిలిపించాము.

రాహుల్ వాళ్ళ అమ్మానాన్నలతో కలిసి వచ్చాడు. అతని తల్లిదండ్రులు 'దీపికకు పెండ్లయి ముగ్గురు పిల్లలున్నారు. వాళ్ళు కూడా చిన్న పిల్లలేం కాదు. దాదాపుగా రాహుల్ వయసు వాళ్ళే. అలాంటిది దీపిక రాహుల్‌తో ఎలా కలిసి వుంటుంది? పెండ్లి చేసుకోవాలంటే మంచీ చెడూ చూసుకోవాలి కదా!



నేనెందుకు దీపిక బాధ్యతలు తీసుకుంటాను. ఆమె దగ్గరకు అప్పుడప్పుడు వచ్చి వెళతాను. అంతే కానీ ఆమె కుటుంబ బాధ్యతలు నేను తీసుకోలేను. నేనూ మా అమ్మానాన్నలను చూసుకోవాలి, నా చెల్లికి పెండ్లి చేయాలి. నాకు వచ్చే జీతం తక్కువ. అది మాకే సరిపోదు. అలాంటిది దీపిక కుటుంబ బాధ్యతలు నేనెలా చూడగలను. నా అవసరాలే ఆమె తీరుస్తుంది. కాబట్టి నేను ఆమెపై ప్రేమ చూపిస్తున్నాను అంతే.

రాహులైనా తన కంటే 15,20 ఏండ్లు పెద్ద ఆవిడతో ఎలా కలిసి ఉంటాడు. మావాడి జీవితం నాశనం అవుతుంది. జీవితంపై ఒక అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు' అంటూ బాధపడ్డారు.

రాహుల్ మాత్రం 'దీపిక అంటే నాకు చాలా ఇష్టం. నేను ఆమెతో కలిసి ఉంటాను' అన్నాడు. దానికి మేము 'వాళ్ళ పిల్లలు, వాళ్ళ అత్తయ్య ఒప్పుకోవాలి కదా? నీ వయసు ఎంత. ఆమెకు ముగ్గురు పెద్ద పెద్ద పిల్లలున్నారు. రెండు మూడేండ్లల్లో వాళ్ళకు పెండ్లి చేయాలి. మరో రెండేండ్లలో దీపిక అమ్మమ్మ అయిపోయింది. ఆమెతో కలిసి ఉండడం, పెండ్లి చేసుకోవడం అంటే కేవలం శారీక సంబంధం మాత్రమే కాదు. తన కుటుంబ బాధ్యతలన్నీ పంచుకోవాలి' అని మేము అంటే...

'నేనెందుకు దీపిక బాధ్యతలు తీసుకుంటాను. ఆమె దగ్గరకు అప్పుడప్పుడు వచ్చి వెళతాను. అంతే కానీ ఆమె కుటుంబ బాధ్యతలు నేను తీసుకోలేను. నేనూ మా అమ్మానాన్నలను చూసుకోవాలి, నా చెల్లికి పెండ్లి చేయాలి. నాకు వచ్చే జీతం తక్కువ. అది మాకే సరిపోదు. అలాంటిది దీపిక కుటుంబ బాధ్యతలు నేనెలా చూడగలను. నా అవసరాలే ఆమె తీరుస్తుంది. కాబట్టి నేను ఆమెపై ప్రేమ చూపిస్తున్నాను అంతే' అన్నాడు.

ఇదంతా వింటున్న దీపికతో 'చూడు దీపికా నువ్వు చిన్న పిల్లవు కావు. కానీ చిన్న వయసులోనే పెండ్లయింది, భర్తను పోగొట్టుకున్నావు. ఇదంతా బాధాకరమైన విషయమే. కానీ ఇప్పుడు నీ పిల్లల్ని చూసుకోవల్సిన బాధ్యత నీకు ఉంది. పైగా నీ పెద్ద కొడుకు నీ ప్రవర్తనను అలుసుగా తీసుకొని ఓ అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చాడు. ఇదంతా నీ కుటుంబానికి మంచిది కాదు. నీకంటే అంత చిన్న వ్యక్తితో కలిసి జీవించడం అంటే అది ఎక్కువ రోజులు నిలబడే సంబంధం కాదు. పైగా రాహుల్ ఏమంటున్నాడో విన్నావు కదా? మీ అత్తయ్య నీకు పెండ్లి చేయాలనుకుంటుంది. వచ్చే వ్యక్తి నీకు అండగా నిలబడతాడు. ఆమె చెప్పినట్టు విను. నీ జీవితం బాగుంటుంది. మేము కూడా నీకు కావల్సిన సహకారం చేస్తాం. కాస్త బుర్రపెట్టి ఆలోచించు. నీకే అర్థమవుతుంది. నీ పిచ్చి ఆలోచనలతో నీ వాళ్ళందరికీ దూరం కావొద్దు. రేపు నీకేమైనా కష్టం వస్తే అండగా నిలబడేది వీళ్ళే. రాహుల్ ఎట్టి పరిస్థితుల్లోనూ నీకు సరిపోడు. ఆలోచించి మంచి నిర్ణయం తీసుకో అని చెప్పి పంపించాము.

- వై వరలక్ష్మి,
9948794051

(మొదటిపేజీ తరువాయి)

పీఎంఓ అధికారి మాట్లాడుతూ.. " ఆయన న్యూక్లియర్ కమాండ్‌కు ఏకైక అధిపతి కాబట్టి తాత్కాలిక ప్రధాని పేరును సూచించాలి. ఇన్‌చార్జిగా ఒకరిని నియమించక పోవటం చాలా బాధ్యతారాహిత్యం"

అని అన్నారు. ఒక మాజీ క్యాబినెట్ సెక్రెటరీ మాట్లాడుతూ.. " పాకిస్తాన్‌తో తీవ్రమైన సరిహద్దు పరిస్థితి వంటి చాలా అత్యవసర విషయాలపై ప్రధాని పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్ళలేరు. అలాంటి పరిస్థితుల్లో ఆయన తన ధ్యానం నుంచి మేల్కొనవలసి ఉంటుంది. అయితే సాధారణ విషయాలను ఆయన క్యాబినెట్, సీనియర్ మంత్రులు నిర్వహించగలరు" అని చెప్పారు. మరో విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి మాట్లాడుతూ.. "ఈ విషయంలో స్పష్టమైన సమాధానాలు లేవు. కానీ మూడు విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. మొదటిది, ప్రభుత్వం బహుశా స్వయంగా నడుస్తున్నది. చుట్టూ మంత్రులు లేకుండా మెరుగైన పని చేస్తున్నది. అయితే, ప్రధాని నిర్ణయం అవసరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు, పీఎంఓ ఆయనకు అంతరాయం కలిగించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ఒక ప్రధాని ఇలా పూర్తిగా అజ్ఞాతంలో ఉండటం ఆశ్చర్యకరం. ఇది సాధారణంగా జరగదు" అని చెప్పారు.

న్యూక్లియర్ ప్రోటోకాల్‌తో చాలా ప్రావీణ్యం ఉన్న ఒక సీనియర్ మాజీ అధికారి మాట్లాడుతూ.. "పీఎం లేదా కమాండ్ చైన్‌లో ఎవరైనా అసమర్థమైనా లేదా చంపబడినా లేదా గైర్హాజరైనప్పుడు అణు పక్షానికి స్పష్టమైన అధికారం మరియు వారసత్వం ఉంటుంది. రక్షణ విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. మిగిలిన, పౌర పక్షం గురించి, రాజ్యాంగ స్థానం గురించి ఖచ్చితంగా తెలియదు" అని చెప్పారు. పీఎంఓ మాజీ అధికారి ఒకరు మాట్లాడుతూ.. "సాంకేతికంగా, ఎవరూ బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఆయన ధ్యానంలో ఉన్నాడు కానీ అసమర్థుడు కాదు. ఏ రకమైన మెడికల్ కోమాలో కూడా లేదు. ఇది స్వీయంగా విధించుకున్న ఐసోలేషన్. కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో ఉల్లంఘించవచ్చు. మన పొరుగున అణు కార్యకలాపాలు జరగగల ఏకైక అనూహ్య పరిస్థితి ఉన్నది. కాబట్టి, మతపరమైన నిబంధనలను అధిగమిస్తూ ప్రధాని అప్రమత్తం చేయాలని ప్రోటోకాల్ డిమాండ్ చేస్తుంది" అని చెప్పారు.

దేశం వదిలి..ధ్యానం

2019 ఎన్నికల తర్వాత అలా..

2019లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ కేదార్‌నాథ్‌లోని రుద్ర ధ్యాన గుహలో "ధ్యానం" చేశారు. ఆ సమయంలో ఆయన ధ్యానంలో ఉన్న ఫోటోలు ప్రధాన స్రవంతి మీడియాతో పాటు సోషల్ మీడియాలోనూ విపరీతంగా ప్రచారారానికి దారి తీశాయి. అయితే 17వ సాధారణ ఎన్నికల చివరి రోజున ఆయన అందులో కేవలం 17 గంటలు మాత్రమే గడిపారు. ఇప్పుడు దాదాపు రెండ్రోజులు 45 గంటల పాటు కన్యాకుమారిలో ధ్యానంలో ఉంటున్నారు. అయితే ఎన్నికల కోడ్, సైలెంట్ పీరియడ్ అమలులో ఉన్నప్పటికీ మోడీ ధ్యానం కోసం వెళ్లటం, మీడియా ప్రచారం కల్పించటం పట్ల గతంలోనూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)కు ఫిర్యాదులు అందాయి. ఈ సారి కూడా కాంగ్రెస్ మోడీ ధ్యానం విషయంలో విపరీత ప్రచారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ, ఈసీఐ నుంచి ఎలాంటి స్పందనా లేకపోవటం గమనార్హం.

కన్యాకుమారిలో ధ్యానం దేనికి?

కన్యాకుమారిలో ధ్యానం చేయాలనే ప్రధాని నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడున్న శిలకు.. స్వామి వివేకానంద జ్ఞానోదయం పొందిన శిలగా పేరున్నది. దీనికి వివేకానంద రాక్ అనేది పేరు. ఇది హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతం సంగమం వద్ద కన్యాకుమారి వావతురై బీచ్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న రాతి ద్వీపం. అయితే, 1892లో, స్వామి వివేకానంద ధ్యానం చేయటానికి కన్యాకుమారి తీరం నుంచి రాతి ద్వీపానికి ఈదాడు. ఆయన అక్కడ మూడు పగళ్ళు, మూడు రాత్రులు తపస్సు చేసి జ్ఞానోదయం పొందారని ఆయన శిష్యుల నమ్మకం.

ప్రధాని నిర్ణయం వెనుక కారణమేంటి?

మోడీ చాలా కాలంగా స్వామి వివేకానందను రోల్ మోడల్‌గా ఆరాధిస్తుండటంతోనే ఆయన ఇక్కడ ధ్యాన నిర్ణయం తీసుకున్నట్టు ఆయన గురించి తెలిసినవారు చెప్తున్నారు. అయితే, ఆయన ధ్యాన నిర్ణయం ప్రచారార్భాటం తప్పిదే మరొకటి కాదని మరికొందరు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా, దక్షిణాదిలో బీజేపీకి బలం లేదనీ, తమిళనాడులో ఆయన పర్యటనలు ఎన్నికల ముందు నుంచి ఎక్కువగానే జరిగాయనీ, ఇక్కడ 'ఆధ్యాత్మికత' పేరుతో ప్రచారం కల్పించుకోవటమే మోడీ నిర్ణయంలో ఉన్న నిఘూడార్థమని అంటున్నారు. ధ్యాన స్థలంగా వివేకానంద శిలా స్మారకాన్ని ఎంపిక చేయటంం కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. 2024లోనే తమిళనాడులో ఏడు సార్లు పర్యటించిన మోడీ.. గత మూడేండ్లలో తన దక్షిణాది పర్యటనల్లో మూడో వంతుకు పైగా ఇక్కడే జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ఐదు దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో.. 131 లోక్‌సభ సీట్లు(543 లోక్‌సభ స్థానాలకు గానూ) ఉన్నాయి. ఒక్క తమిళనాడు నుంచే అధికంగా 39 స్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని మోడీ అంచనా వేశారు. మే 20న పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇదే వెల్లడించారు.

మీడియా దృష్టిని ఆకర్షించేందుకే..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలుపు కోసం మోడీ ఎన్నో ప్రయత్నాలు చేశారని చివరి అస్త్రంగా ధ్యానం పేరుతో మౌన ముద్రను తెరపైకి తీసుకొచ్చారని తెలిపారు. ఇది నూతన ప్రచార పోకడ అని.. , కానీ చాలా ఆలస్యంగా జరిగిందని శత్రుఘ్న సిన్హా పేర్కొన్నారు. మోడీ టెలిఫోన్స్, కమ్యూనికేషన్స్, మీడియా ప్రతినిధులతో సహా అన్ని ఏర్పాట్లతో ధ్యాన కేంద్రానికి వెళ్లారని తెలిపారు.

మీ ఇంట్లో చేయండి..

(మొదటిపేజీ తరువాయి)

మోడీ ధ్యానాన్ని ఉద్దేశించి మల్లికార్జున ఖర్గే ఈ విధంగా మాట్లాడారు. 'రాజకీయాలు, మతాలు ఎప్పుడూ కలిసి ఉండకూడదు. ఈ రెండింటినీ వేరుగా ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండవచ్చు. లేక మరొక మతానికి చెందిన వ్యక్తి మీకు వ్యతిరేకంగానూ ఉండవచ్చు. ఎన్నికలతో మతపరమైన భావాలను ముడిపెట్టడం సరికాదు. మోడీ కన్యాకుమారికి వెళ్లి నాటకం ప్రదర్శిస్తున్నాడు. ఈయన వేస్తున్న నాటకానికి ఇంతమంది పోలీసు అధికారులను నియమించి దేశంలో ఎంత డబ్బు వధా చేస్తున్నారు? అక్కడికి వెళ్లి మీరు చేస్తున్న "షో" దేశానికి హాని కలిగించడమే. మీకు దేవుడిపై నమ్మకం ఉంటే మీ ఇంట్లోనే ధ్యానం చేయండి' అని ఆయన అన్నారు.



నేడే తుది సార్వత్రిక సమరం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా 172 మంది పరిశీలకులు ఉన్నారు. అందులో 64 సాధారణ, 32 మంది పోలీసు, 76 వ్యయ పరిశీలకులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2,707మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2,799 మంది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 1,080 వీడియో సర్వేలెన్స్ టీమ్స్, 560 వీడియో వ్యూవింగ్ టీమ్స్ ఎన్నికల పనుల్లో ఉన్నాయి. 201 అంతరాష్ట్ర, 906 అంతర్జాతీయ సరిహద్దుల చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ఏర్పాటు చేశారు. 13 ప్రత్యేక రైళ్లు, 8 హెలికాప్టర్లు ఏర్పాటు చేసినట్లు ఈసీ తెలిపింది. ఇప్పటి వరకు ఆరు దశల్లో 28 రాష్టాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 486 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తైంది.

ఖజానాకు లక్ష కిలోల పసిడి

(మొదటిపేజీ తరువాయి)

అనిశ్చిత్తులు పెరగడంతో గత కొన్నేళ్ళుగా ఆర్‌బీఐ పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. గతేడాది 27.5 టన్నుల పసిడిని కొనుగోలు చేయగా.. ఈ ఏడాది దీన్ని మరింత పెంచుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో విదేశాల్లో ఆర్‌బీఐ బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించిందని సమాచారం.

అనేక దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. భారత్ కూడా అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగింపు నాటికి భారత్ వద్ద 822.1 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు ఆర్‌బీఐ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. తాజా తరలింపునతో ఆర్‌బీఐకి కొంత నిర్వహణ వ్యయాలు తగ్గనున్నాయి.

బడిబాటను ప్రారంభించనున్న సీఎం?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించే అవకాశమున్నది. ఈనెల మూడు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశముండడంతో ఆ షెడ్యూల్‌లో మార్పులుంటాయని అధికారికంగా తెలుస్తున్నది. సవరణ షెడ్యూల్‌తో ప్రతిపాదనలను రూపొందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి విద్యాశాఖ పంపించినట్టు విశ్వసనీయ సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదించగానే బడిబాట కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశమున్నది. ఈనెల ఆరో తేదీ వరకు పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఆ తర్వాతే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశమున్నది. ఇంకోవైపు ఈనెల నాలుగో తేదీ వరకు ఉష్ణోగ్రతలు 45 నుంచి 55 డిగ్రీల వరకు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు బయటకు రావొద్దంటూ కోరింది. ఎండల తీవ్రత నేపథ్యంలో ఈనెల మూడు నుంచి ప్రారంభించే బడిబాటను వాయిదా వేయాలంటూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం ఈనెల 12 నుంచి ప్రారంభం కానుంది. అదేరోజు నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా బడిబాట షెడ్యూల్‌ను విద్యాశాఖ ప్రకటించే అవకాశమున్నది.

నిప్పుల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరు మరణించినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 24 జిల్లాలోనూ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. దల్తోంగంజ్, గర్హ్వా ప్రాంతాల్లో అత్యధికంగా 47 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని హజారీబాగ్, రాంచీ, గర్వా, పాలము వంటి ప్రాంతాల్లో గబ్బిలాలు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగానే గబ్బిలాలు మరణిస్తున్నాయని వైద్యులు చెప్పారు.

ఒడిశాలో 10 మంది మృతి

ఒడిశాలో రూర్కెలాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 10 మంది వడదెబ్బ కారణంగా మరణించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 11 గంటల నంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ బహిరంగ ప్రదేశాల్లో తిరగవద్దని ప్రజలకు ప్రభుత్వం సూచించింది.

యూపీలో రెండు రోజుల్లో 166మంది మృతి - కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు..!

ఉత్తరప్రదేశ్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. గత రెండు రోజుల్లోనే 166 మంది మృతి చెందారు. భారీ ఉష్ణోగ్రతలకు రాష్ట్రంలో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు పేలి కరెంటు కోతతో ప్రజలు విలవిల్లాడిపోయారు. మధ్య ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలుల కారణంగా 47 మంది చనిపోయారు. వారణాసి, పరిసర జిల్లాల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లో 11 మంది, కౌశాంబిలో తొమ్మిది మంది, ప్రతాప్‌గఢ్‌లో ఒకరు, గోరఖ్‌పూర్‌లో ఒక బాలికతో సహా ముగ్గురు మరణించారు. అంబేద్కర్ నగర్‌లో నలుగురు, శ్రావస్తి, గోండాలో ఒక్కొక్కరు వడదెబ్బకు మృతి చెందారు. ఝాన్సీలో వడదెబ్బ తగిలి ఆరుగురు చనిపోయారు.

ఘజియాబాద్‌లో ఒక శిశువుతో సహా నలుగురు, ఆగ్రాలో ముగ్గురు, రాంపూర్, లఖింపూర్ ఖేరీ, పిలిభిత్, షాజహాన్‌పూర్‌లో ఒక్కొక్కరు మరణించారు. అయితే మరణాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. మిర్జాపూర్‌లో ఎన్నికల విధుల కోసం నియమించిన ఏడుగురు భద్రతా సిబ్బంది వడగాల్పులతో మరణించారని ఒక విలేకరి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సహరాన్‌పూర్‌లోని శివాలిక్ కొండల్లో కార్చిచ్చు రేగింది.

ఘాజీపూర్‌లో ఎండ వేడిమి కారణంగా పవర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ చల్లబరుస్తున్నారు. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఆ ప్రాంతంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదే సమయంలో రాష్ట్రంలో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆసుపత్రుల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో శీతలీకరణ ఏర్పాట్లు చేయాలని, వడదెబ్బకు సంబంధించిన అన్ని మందులను సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచనలు చేశారు.

రాష్ట్రంలోని పలు చోట్ల కరెంటు కోతలతో గందరగోళం నెలకొంది. కరెంటు కోత కారణంగా విద్యుత్ శాఖపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నో, ఝాన్సీ, లఖింపూర్, రాయ్‌బరేలీలో కరెంటు కోతతో ప్రజలు, వ్యాపారులు ఆందోళనకు దిగారు. అయోధ్య, గోండాలో కూడా అలజడి చెలరేగింది.

మరో 2 రోజుల పాటు వడగాల్పులు

దేశంలోని ఉత్తర, వాయువ్య, మధ్య ప్రాంతాల్లో కొనసాగుతున్న భారీ ఉష్ణోగ్రతలు మరో రెండు రోజుల పాటు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. తరువాత క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని తెలిపింది. దేశంలో అనేక ప్రాంతాలు అధిక ఉష్ణోగ్రతలతో బాధపడుతుండగా, మణిపూర్, అసోంలు రెమాల్ తుపాను కారణంతో భారీ వర్షాలకు గురవుతున్నాయి. శుక్రవారం అనేక ప్రాంతాలు జలమయ్యాయి.

అలాగే రాబోయే ఐదు రోజుల్లో అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. అదేవిధంగా మే 31 నుంచి జూన్ 2 వరకూ కేరళ, అండమాన్ నికోబార్ దీవులు, తమిళనాడు, కర్నాటకలోనూ భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.

ఇజ్రాయిల్ దారుణాలను వ్యతిరేకిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

క్రాస్‌రోడ్స్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు తమ్మినేని వీరభద్రం (సీపీఐ(ఎం)), కూనంనేని సాంబశివరావు (సీపీఐ), పోటు రంగారావు (సీపీఐఎంఎల్ మాస్‌లైన్), వేములపల్లి వెంకట్రామయ్య (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), కె గోవర్ధన్ (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), గాదగోని రవి (ఎంసీపీఐయూ), సిహెచ్ మురహరి (ఎస్‌యూసీఐసీ), ప్రసాదన్న (సీపీఐఎంఎల్), జానకి రాములు (ఆరెస్పీ), బి సురేందర్‌రెడ్డి (ఫార్వర్డ్‌బ్లాక్), రమేష్ రాజా (సీపీఐఎంఎల్ లిబరేషన్) సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలస్తీనా జాతిని హననం చేయాలనే కుట్రతో ఇజ్రాయిల్ వైమానిక, రాకెట్ దాడులు చేస్తున్నదని విమర్శించారు. ఈ దాడుల్లో 36 వేల మంది మరణించారని వివరించారు. పాలస్తీనాలోని రఫా ప్రాంతంలో తాత్కాలిక నిర్వాసిత శిబిరంపై ఇటీవల ఇజ్రాయిల్ చేసిన దాడిలో పిల్లలు, వృద్ధులు, మహిళలు 45 మంది సజీవ దహనమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ దాడులను ఆపాలని అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇజ్రాయిల్ వాటిని నిలిపేయకుండా కొనసాగిస్తున్నదని విమర్శించారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దారుణాలు, అఘాయిత్యాలను నిలిపేయాలనీ, కాల్పుల విరమణను తక్షణమే అమల్లోకి తేవాలనీ, ఇజ్రాయిల్‌కు మోడీ ప్రభుత్వం ఆయుధ సరఫరాను, మిలటరీ సంబంధాలను ఆపాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజాస్వామ్యవాదులు, శాంతికాముకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిశాంత్ 'పారిస్' పంచ్

- 2024 ఒలింపిక్స్‌కు అర్హత

న్యూఢిల్లీ : భారత బాక్సర్ నిశాంత్ దేవ్ 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన నిశాంత్ దేవ్ పారిస్ పంచ్ విసిరాడు. పురుషుల 71 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్లో 5-0తో ఏకపక్ష విజయం సాధించిన నిశాంత్ దేవ్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యాడు. నిఖత్ జరీన్ (మహిళల 50 కేజీలు), ప్రీతీ (మహిళల 54 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (మహిళల 75 కేజీలు) తర్వాత పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన నాల్గో భారత బాక్సర్ నిశాంత్ దేవ్. ప్రస్తుతం పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన ఏకైక భారత పురుష బాక్సర్ నిశాంత్. అరుంధతి చౌదరి, అమిత్ పంఘాల్, సచిన్ , సంజీత్‌లు సైతం పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌పై కన్నేసి వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్ బరిలో నిలిచారు.





సెమీస్‌లో గాయత్రి జోడీ

- క్వార్టర్స్‌లో వరల్డ్ నం.6పై గెలుపు
- భారత యువ జంట సంచలన జోరు

సింగపూర్ ఓపెన్ సూపర్ 750

సింగపూర్ : భారత వర్ధమాన షట్లర్లు, వరల్డ్ నం.30 పుల్లెల గాయత్రి, ట్రెసా జాలి సంచలనాల జోరు కొనసాగుతుంది. సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో తొలుత వరల్డ్ నం.2 బేక్, లీ (దక్షిణ కొరియా)లను చిత్తు చేసిన గాయత్రి, ట్రెసాలు తాజాగా మరో మెరుపు విజయం నమోదు చేశారు. వరల్డ్ నం.6, దక్షిణ కొరియా జోడీ కిమ్, యాంగ్‌లపై మూడు గేముల ఉత్కంఠ పోరులో మట్టికరిపించారు. ఒక గంట 19 నిమిషాల పాటు సాగిన మారథాన్ మ్యాచ్‌లో ట్రెసా, గాయత్రి జంట 18-21, 21-19, 24-22తో ఉత్కంఠ విజయం సాధించింది. ఆసియా క్రీడల్లో ఎదురైన ఓటమికి సింగపూర్ ఓపెన్‌లో ప్రతీకారం తీర్చుకుంది. వరల్డ్ నం.6 కొరియన్ షట్లర్లపై ట్రెసా, గాయత్రిలకు ఇదే తొలి విజయం కావటం విశేషం. సింగిల్స్ సర్క్యూట్‌లో పి.వి సింధు, హెచ్.ఎస్ ప్రణయ్ సహా డబుల్స్ స్టార్స్ సాత్విక్, చిరాగ్‌లు ఇప్పటికే నిష్క్రమించారు. సింగపూర్ ఓపెన్ టైటిల్ వేటలో ఇప్పుడు భారత్ నుంచి ట్రెసా, గాయత్రి జోడీ మాత్రమే నిలిచింది.

వెనుకంజ వేసినా.. : మహిళల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో ట్రెసా, గాయత్రిలకు తొలి గేమ్‌లో కలిసి రాలేదు. ఆఖరు వరకు పోరాడినా నిరాశే ఎదురైంది. 6-6 తర్వాత వెనక్కి తగ్గినా.. 12-12తో స్కోరు సమం చేసి రేసులో నిలిచారు. కానీ ద్వితీయార్థంలో పాయింట్లు కోల్పోవటం దెబ్బతీసింది. 18-21తో తొలి గేమ్‌లో మనోళ్లు వెనక్కి తగ్గారు. కీలక రెండో గేమ్‌లో గాయత్రి, ట్రెసా గొప్పగా పుంజుకున్నారు. నువ్వా నేనా అన్నట్టు సాగిన గేమ్‌లో విరామ సమయానికి 9-11తో వెనకడుగు వేశారు. ఆ తర్వాత సైతం కొరియన్ జోడీ వరుస పాయింట్లతో చెలరేగింది. 12-17తో ట్రెసా, గాయత్రి దాదాపుగా మ్యాచ్‌పై ఆశలు కోల్పోయిన పరిస్థితి. ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. వరుసగా ఐదు పాయింట్లు గెల్చుకున్న మనోళ్లు 19-19తో స్కోరు సమం చేశారు. వరల్డ్ నం.6 జోడీని నిలువరించి 21-19తో రెండో గేమ్‌ను ఖాతాలో వేసుకున్నారు. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు. డిసైడర్ గేమ్ సైతం ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. కానీ ఈ గేమ్‌లో గాయత్రి, ట్రెసా ఆరంభం నుంచీ ముందంజలో నిలిచారు. 5-5 తర్వాత వరుస పాయింట్లతో 9-5తో ముందంజ వేశారు. విరామ సమయానికి 11-9తో ఆధిక్యం నిలుపుకున్నారు. కొరియన్ షట్లర్లు వెంబడించినా.. 18-17తో ఆధిక్యం నిలుపుకున్నారు. 19-19 వద్ద స్కోరు సమం చేసిన వరల్డ్ నం.6 జోడీ.. ఉత్కంఠను తారాస్థాయికి తీసుకెళ్లింది. ఒత్తిడిలో ఏమాత్రం పొరపాటు చేయని గాయత్రి, ట్రెసాలు అద్భుతంగా ఆడారు. 22-22తో సూపర్ టైబ్రేకర్‌కు వెళ్లిన గేమ్‌లో 24-22తో మెరుపు విజయం సాధించారు. వరల్డ్ నం.6పై విజయంతో మహిళల డబుల్స్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు.

అమెరికాలో తొలి ఆట!



2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్. కరీబియన్లతో కలిసి అమెరికా సంయుక్త ఆతిథ్యం. కరీబియన్ పిచ్‌లతో పాటు గతంలో ఫ్లోరిడాలో టీ20 మ్యాచులు ఆడిన అనుభవం రోహిత్‌సేన సొంతం. తొలిసారి భారత జట్టు న్యూయార్క్‌లో సమరానికి సై అంటోంది. వైట్‌బాల్ ఫార్మాట్ మ్యాచులను ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఆడే టీమ్ ఇండియాకు అమెరికాలో ఉదయం మ్యాచుల్లో వాతావరణ పరిస్థితులే తొలి ప్రత్యర్థిగా నిలువనున్నాయి. బంగ్లాదేశ్‌తో భారత్ ఏకైక వార్మప్ మ్యాచ్ నేడు.

- నేడు బంగ్లాదేశ్‌తో భారత్ వార్మప్ పోరు
- వాతావరణ పరిస్థితులే తొలి ప్రత్యర్థి!
- రాత్రి 8 గంటలకు స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-న్యూయార్క్



ఐపీఎల్ 17వ సీజన్‌ను ముగించుకుని అమెరికా చేరుకున్న భారత క్రికెట్ జట్టు.. ఇప్పటి వరకు పూర్తి స్థాయి ప్రాక్టీస్ సెషన్‌లో సాధన చేయలేదు!. అందుకు కారణంగా, ఆటగాళ్లు తొలుత వాతావరణ పరిస్థితులకు అలవాటు పడేందుకు అవసరమైన సెషన్లు మాత్రమే సహాయక సిబ్బంది ప్రణాళిక చేసింది. గ్రూప్ దశలో టీమ్ ఇండియాకు పెద్దగా పోటీ లేదు. జూన్ 9న పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను మినహాయిస్తే రోహిత్‌సేనకు సవాల్ విసిరే ప్రత్యర్థి కనిపించదు. దీంతో బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్‌ను సద్వినియోగం చేసుకునేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతుంది. ఆటగాళ్ల వ్యక్తిగత ప్రదర్శన కంటే.. ఉదయం వేళల్లో వైట్‌బాల్ ఫార్మాట్‌కు మనోళ్లు ఏ విధంగా అలవాటు పడతారనేది కీలకం కానుంది.

కోహ్లి అనుమానం : స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి నేడు వార్మప్ మ్యాచ్‌లో ఆడేది అనుమానంగానే ఉంది. కెప్టెన్ రోహిత్ శర్మ సహా ఇతర క్రికెటర్లు మే 25న అమెరికా బయల్దేరారు. ఐపీఎల్ ఫైనల్ అనంతరం రింకూ సింగ్ వంటి క్రికెటర్లు నేరుగా యుఎస్ఏ పయనం అయ్యారు. కానీ వ్యక్తిగత కారణాలతో విరాట్ కోహ్లి స్వదేశంలోనే ఉండియాడు. శుక్రవారమే అమెరికా చేరుకున్న విరాట్ కోహ్లి.. నేడు వార్మప్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండే అవకాశం లేదు. దీంతో యశస్వి జైస్వాల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనర్‌గా రానున్నాడు. సూర్యకుమార్ యాదవ్, సంజు శాంసన్, రిషబ్ పంత్‌లు బ్యాటింగ్ ప్రాక్టీస్‌పై దృష్టి పెట్టనున్నారు. శివం దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజాలు బ్యాట్‌తో, బంతితో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఎదురుచూస్తున్నారు. పేసర్లు జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్‌లకు తోడు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లు పిచ్ స్వభావం అర్థం చేసుకునే ఆలోచనలో ఉన్నారు.

ఇక్కడే మూడు మ్యాచులు! : న్యూయార్క్‌లోని కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్ గ్రూప్ దశలో ఏకంగా మూడు మ్యాచులు ఆడనుంది. వార్మప్ మ్యాచ్ సైతం ఇదే గ్రౌండ్‌లో ఉండటం టీమ్ ఇండియాకు అనుకూలం. పిచ్ స్వభావం, వాతావరణ పరిస్థితులు సహా ఉదయం వేళల్లో మ్యాచ్‌కు అలవాటు పడేందుకు వార్మప్ మ్యాచ్ ఉపయుక్తంగా ఉండనుంది. గ్రూప్-ఏలో తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడనున్న భారత్.. ఆ తర్వాత జూన్ 9న పాకిస్థాన్‌తో, జూన్ 12న యుఎస్ఏతో ఆడనుంది. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌ను లాడర్‌హిల్ గ్రౌండ్‌లో కెనడాతో ఆడనుంది.

పటిష్ట భద్రత : భారత జట్టు ఆడనున్న న్యూయార్క్ క్రికెట్ స్టేడియానికి పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు. ఇక్కడే భారత్, పాకిస్థాన్ షెడ్యూల్ చేయగా.. న్యూయార్క్ పోలీసులకు ఉగ్రదాడి హెచ్చరికలు అందాయి. ఇంటెలిజెన్స్ నుంచి కచ్చితమైన సమాచారం లేకపోయినా.. క్రికెట్ మ్యాచులకు, క్రికెటర్లకు, అభిమానులకు భద్రత కల్పించటం మా తొలి ప్రాధాన్యమని గవర్నర్ సైతం ప్రకటించారు.

సఫారీతో తీన్‌మార్!

- టెస్టు, వన్డే, టీ20 జట్ల ప్రకటన



ముంబయి : సుమారు దశాబ్దం తర్వాత దక్షిణాఫ్రికాతో మూడు ఫార్మాట్ల సిరీస్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 16 నుంచి జులై 9 వరకు సాగే మూడు ఫార్మాట్ల మహిళల క్రికెట్ సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ మహిళల సెలక్షన్ కమిటీ ప్రకటించింది. మహిళల క్రికెట్ వేదిక ముంబయి నుంచి చెన్నై, బెంగళూర్‌కు మారింది. జూన్ 13న బెంగళూర్‌లో వన్డే వార్మప్‌తో భారత పర్యటనను సఫారీ అమ్మాయిలు మొదలెట్టనున్నారు. జూన్ 16, 19, 23న బెంగళూర్ వేదికగా వన్డే సిరీస్ జరుగనుంది. జూన్ 28-జులై 1 వరకు చెన్నైలో ఏకైక టెస్టు షెడ్యూల్ చేశారు. జులై 5, 7, 9న చెపాక్ వేదికగానే టీ20 సిరీస్ ఆడనున్నారు. ఈ మేరకు బీసీసీఐ మూడు ఫార్మాట్ల సిరీస్ షెడ్యూల్, జట్లను ప్రకటించింది. మూడు ఫార్మాట్లలో హర్మన్‌ప్రీత్ కౌర్ భారత్‌కు నాయకత్వం వహించనుండగా.. స్మృతీ మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. తెలంగాణ అమ్మాయి, పేస్ బౌలర్ అరుంధతి రెడ్డి మూడు జట్లలోనూ చోటు దక్కించుకుంది.

ప్రీ క్వార్టర్స్‌లో గాఫ్

- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్ (ఫ్రాన్స్) : ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో మూడో సీడ్ కొకొ గాఫ (అమెరికా) ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో గాఫ వరుస సెట్లలో విజయం సాధించింది. 6-2, 6-4తో డయానను చిత్తు చేసింది. మూడు ఏస్‌లు, ఐదు బ్రేక్ పాయింట్లతో మెరిసిన గాఫ.. పాయింట్ల పరంగా 75-61తో పైచేయి సాధించింది. సెర్బియా అమ్మాయి డానిలోవిచ్ సైతం ప్రీ క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. మూడో రౌండ్లో తొలి సెట్‌ను క్రోయేషియా క్రీడాకారిణి వేకిక్‌కు 0-6తో కోల్పోయినా.. వరుసగా తర్వాతి సెట్లను 7-5, 7-6(10-8)తో సొంతం చేసుకుంది. అన్‌సీడెడ్ ఎలిసబెటా 7-6(7-4), 6-2తో 17వ సీడ్ సమ్సోనోవపై మెరుపు విజయం సాధించి ప్రీ క్వార్టర్స్‌కు చేరుకుంది.

ఐబీఏకు బైబై!

- వరల్డ్ బాక్సింగ్‌తో దోస్తీ
- భారత బాక్సింగ్ సమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ : భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ ఒలింపిక్ కౌన్సిల్ (ఐఓసీ) సస్పెన్షన్ ఎదుర్కొంటున్న ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ (ఐబీఏ)కు బైబై చెప్పేసింది. ఐఓసీ అండతో నూతనంగా ఏర్పాటైన వరల్డ్ బాక్సింగ్ (డబ్ల్యూబీ)తో దోస్తీకి సిద్ధమైంది. ఈ మేరకు బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ శుక్రవారం వరల్డ్ బాక్సింగ్ ప్రెసిడెంట్ బోరిస్‌ను కలిశారు. 'బాక్సింగ్ ఎదుగుదలకు ఒలింపిక్ గేమ్ ముద్ర అవశ్యం. అందుకే వరల్డ్ బాక్సింగ్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నాం. బీఎఫ్ఐలో జనరల అసెంబ్లీ సభ్యత్వ దరఖాస్తును ఆమోదించింది. రానున్న వరల్డ్ బాక్సింగ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో భారత సభ్యత్వంపై ఆమోద ముద్ర పడనుంది' అని అజయ్ సింగ్ తెలిపారు. ఆర్థిక, సమగ్రత, పరిపాలన పరమైన విభేదాలతో ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్‌పై ఐఓసీ 2019లో నిషేధం విధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో బాక్సింగ్ బౌట్లను ఐఓసీ స్వయంగా పర్యవేక్షించింది. పారిస్ ఒలింపిక్స్‌లోనూ బాక్సింగ్ పోటీల నిర్వహణలో ఐబీఏకు ఎటువంటి పాత్ర లేదు. మెజార్టీ జాతీయ బాక్సింగ్ సమాఖ్యలు వరల్డ్ బాక్సింగ్‌లో చేరితే.. త్వరలోనే ఐఓసీ నుంచి వరల్డ్ బాక్సింగ్‌కు అధికారిక గుర్తింపు సైతం లభించనుంది.



అద్భుతమైన పెళ్ళి పాట..



శర్వానంద్, కృతిశెట్టి

శర్వానంద్ నటించిన చిత్రం 'మనమే'. ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. తాజాగా మూడవ సింగిల్ 'టప్పా టప్పా' పాటని మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను ఈ సంవత్సరం పెళ్లి పాటగా ప్రమోట్ చేస్తున్నారు. ఈ అందమైన పాటను విని, కలర్ విజువల్స్ చూసిన తర్వాత అందరూ దీనిని అంగీకరిస్తున్నారు. హేషామ్ అబ్దుల్ వహాబ్ అందరూ ఎంజాయ్ చేసే పర్ఫెక్ట్ వెడ్డింగ్ సాంగ్‌ని అందించారు. రామ్ మిరియాల, హేషామ్ తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేయగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం గుర్తుండిపోతుంది. శర్వానంద్‌తోపాటు ఈ పాటలో కృతి శెట్టి, కిడ్ విక్రమ్ ఆదిత్య కూడా కనిపిస్తారు. శివ కందుకూరి, అయేషా ఖాన్ పెళ్లి జంటగా కనిపించి అలరించారు అని చిత్ర బృందం తెలిపింది.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఈ సినిమా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

నవచిత్రం

బుజ్జి అండ్ భైరవ
యానిమేషన్ సిరీస్ ట్రైలర్ రిలీజ్



నాగ్ అశ్విన్

ప్రభాస్ నటిస్తున్న చిత్రం 'కల్కి 2898 ఏ.డి'. డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన కల్కి వరల్డ్‌ని, బుజ్జి అండ్ భైరవ బ్యాక్ స్టోరీని సినిమా థియేటర్‌లలో విడుదల చేయడానికి ముందు యానిమేషన్ సిరీస్ ట్రైలర్‌తో పరిచయం చేయనున్నారు. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్‌ని విడుదల చేశారు. ఫ్యూచర్ వరల్డ్‌లో భైరవ ఒక మోటర్‌బైక్‌ను కొనుగోలు చేసి టాప్ బౌంటీ హంటర్‌గా మారాలని ప్లాన్ చేస్తాడు. తన లక్ష్యాన్ని సాధించడానికి బుజ్జి అనే రోబోతో స్నేహం చేస్తాడు. వారు కలిసి ఆటోమొబైల్స్‌లోని అన్ని వేస్ట్ పార్ట్‌ని రీసైకిల్ చేస్తారు. వారి డ్రీమ్‌ని సాధించడానికి 6-టన్నుల బీస్ట్ కార్‌ని నిర్మిస్తారు. ట్రైలర్ హ్యూమర్స్, అడ్వంచరస్‌గా ఉంది. యానిమేషన్ వర్క్ అద్భుతంగా ఆకట్టుకుంది. వైజయంతీ మూవీస్ ఈ సిరీస్ కోసం గ్రీన్ గోల్డ్ యానిమేషన్‌తో కలిసి పనిచేసింది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, 'సినిమా కంటే ముందే యానిమేషన్ సిరీస్‌ను విడుదల చేయడం మా ప్రొడక్షన్ హౌస్‌కి బోల్డ్ అండ్ డేరింగ్ ఎక్స్‌పెరిమెంట్ థింగ్. మీడియా, కిడ్స్ కోసం స్క్రీన్ చేసిన మొదటి ఎపిసోడ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. జూన్ 27న ఈ సినిమాని విడుదల చేస్తున్నాం' అని చెప్పారు.



ట్రెండ్‌ని క్రియేట్ చేసే వెపన్

మిలియన్ స్టూడియో బ్యానర్ మీద ఎం ఎస్ మన్జూర్ సమర్పణలో గుహన్ సెన్నియప్పన్ తెరకెక్కించిన చిత్రం 'వెపన్'. ఈ చిత్రంలో సత్యరాజ్, వసంత్ రవి, తాన్యా హోప్ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీ ఈనెల 7న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు.

సత్య రాజ్ మాట్లాడుతూ, 'పెన్, మైక్, మీడియా అనేది రియల్ వెపన్. ఓటు అనేది మరో గొప్ప వెపన్. ఇదొక కొత్త ట్రెండ్ కాబోతోంది. గుహన్ మంచి కథను రాసుకున్నారు' అని చెప్పారు.

'ఫాంటసీ యాక్షన్, సూపర్ హీరో ఎలిమెంట్స్ అంటూ ఇలా ఇంట్రెస్టింగ్‌గా గుహన్ ఈ కథను కామిక్ స్టైల్లో ఈ మూవీని రాసుకున్నారు. అది చాలా గొప్పగా వచ్చింది. ఈ మూవీలో ఎంతో సీజీ వర్క్ ఉంది. కట్టప్ప పాత్ర తరువాత సత్య రాజ్ మళ్లీ అలాంటి ఓ యాక్షన్ క్యారెక్టర్‌లో కనిపించబోతోన్నారు. సూపర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్‌లా మా సినిమా ఒక సూపర్ హీరో మూవీగా నిలిచిపోతుంది' అని వసంత్ రవి అన్నారు.

తాన్యా హోప్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలోని నా పాత్ర గురించి ఎక్కువగా చెప్పలేను. ఇదొక యూనిక్ మూవీ' అని తెలిపారు.

గుహన్ సెన్నియప్పన్ మాట్లాడుతూ, 'ఇదొక సైఫై థ్రిల్లర్, యాక్షన్ మూవీ. సత్యరాజ్ అద్భుతమైన పాత్రను పోషించారు. ఈ చిత్రాన్ని రెండో వరల్డ్ వార్‌ను బేస్ చేసుకుని రాసుకున్నాను. ఈ సినిమా కోసం కొన్ని చోట్ల ఏఐ టూల్స్ వాడాం' అని తెలిపారు.

సత్యభామతో కొత్త ప్రయత్నం చేశా..




కాజల్

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈనెల 7న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.

శశికిరణ్ తిక్క మాట్లాడుతూ, "గూఢచారి' సినిమా చేస్తున్న టైమ్‌లో నా ఫ్రెండ్ రమేష్ ప్రశాంత్ ఈ కథను చెప్పారు. ఈ కథ వినగానే ప్రేక్షకులు చెప్పాల్సిన స్టోరీ అనిపించింది. ఈ సినిమా పూర్తిగా హైదరాబాద్ బేస్డ్‌గా జరుగుతుంది. లోకల్ కథ. మన నేటివిటీ ఉంటుంది' అని తెలిపారు.

దర్శకుడు సుమన్ చిక్కాల మాట్లాడుతూ, 'ఈ కథలో యాక్షన్‌తో పాటు ఎమోషన్ ఉంటుంది. పోలీస్ ఆఫీసర్ అంటే కేవలం ఒక యూనిఫామ్ వేసుకుని యాక్షన్ చేయడం కాదు కాజల్ క్యారెక్టర్‌లో ఎమోషన్ ఉంటుంది' అని అన్నారు. 'ఈ సినిమాతో నా కెరీర్‌లో కొత్త ప్రయత్నం చేశా. ఇలాంటి క్యారెక్టర్, మూవీ చేయడం ఇదే తొలిసారి. లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తున్నప్పుడు నా మీద ప్రెజర్ ఉంది అనుకోవడం కంటే రెస్పాన్సిబిలిటీ ఉందని అనుకుంటా. ఈ సినిమాలో చాలా కొత్త ఎమోషన్స్ ఉన్నాయి. ఫస్ట్ టైమ్ నా కెరీర్ లో యాక్షన్, భారీ స్టంట్స్ చేశాను' అని కాజల్ అగర్వాల్ చెప్పారు.

జై బోలో కృష్ణ..



అశోక్ గల్లా

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకెండ్ సింగిల్ 'జై బోలో కృష్ణ..' పాటతో ముందుకొచ్చారు. డివైన్ వైబ్స్‌గల ఈ పాటని సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు 'జై బోలో కృష్ణ..' జన్మాష్టమి స్పెషల్ సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్‌లతో ఆకట్టుకునే ఫుట్-ట్యాపింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. రఘురామ్ అడ్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్‌తో పాటకు మరింత ఎనర్జీని అందించాడు. యష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసారు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్‌గా ఉంది. విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్‌గా ఉన్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్‌బస్టర్ సాంగ్ కానుంది అని చిత్ర బృందం తెలిపింది.

'గుణ 369' ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం స్పిరిచువల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్. రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందించగా, హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ఆర్ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు. అశోక్ గల్లా, వారణాసి మానస జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి కథ: ప్రశాంత్ వర్మ, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీఓపీ: ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్, ఎడిటర్: తమ్మిరాజు.

పక్కా యాక్షన్ సినిమా



హీరో విజయ్ ఆంటోనీ 'తుఫాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా 'రాఘవన్, హత్య' సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో ఈ సినిమాను దర్శకుడు విజయ్ మిల్టన్ రూపొందిస్తున్నారు. ప్రస్తుతం తుఫాన్ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈనెలలోనే ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో రిలీజ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ, "తుఫాన్" మూవీ కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ మాత్రమే కాదు ఇందులో ఎమోషన్, రిలేషన్ షిప్‌తో పాటు అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలంటే కొత్త లోకేషన్‌లో మూవీ చేయాలని మా డైరెక్టర్ విజయ్ మిల్టన్ అండమాన్, డయ్యూ డామన్ వంటి ప్లేసెస్‌లో షూటింగ్ జరిపారు. ఇందులో భారీ కాస్టింగ్ ఉంది. వాళ్లంతా మంచి రోల్స్ చేశారు. విజయ్ ఆంటోనీ 'లవ్ గురు' సినిమాని ఓటీటీలో పది లక్షల మంది చూశారు. ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతున్నాం' అని అన్నారు.

'తెలుగులో ఒక సూపర్ హిట్ సినిమా రూపొందించాలనేది నా కల. విజయ్ ఆంటోనీతో నాకు ఇరవై ఏళ్ల స్నేహం ఉంది. ఈ సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడ్డాం. ఒక దీవిలో జరిగే కథ ఇది. ఒక అపరిచిత వ్యక్తి అపరిచిత సమాజంలోకి అడుగుపెట్టాక మొదలయ్యే స్టోరీ ఇది. తుఫాన్ వచ్చే ముందు ఎలా ప్రశాంతంగా ఉంటుందో కథలో హీరో క్యారెక్టర్ అలా ఉంటుంది. ఈ టైటిల్ సజెస్ట్ చేసిన భాష్యశ్రీకి థ్యాంక్స్' అని డైరెక్టర్ విజయ్ మిల్టన్ చెప్పారు.

హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, 'ఇది యాక్షన్ ప్యాక్డ్ మూవీ. అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చుతుంది. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. మా డైరెక్టర్ విజయ్ మిల్టన్ సినిమాటోగ్రాఫర్‌గా చాలా సినిమాలు చేశారు. తెలుగులో వచ్చిన 'ప్రేమిస్తే' చిత్రానికి ఆయనే సినిమాటోగ్రాఫర్. నిర్మాత వంశీ నందిపాటి నాతో 'బిచ్చగాడు 2' సినిమాకు అసోసియేట్ కాబోతున్నారు' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'గొర్రె' వెనక్కి..!

- స్కీం నుంచి నగదు ఉపసంహరించుకుంటున్న గొల్లకుర్మలు
- రాష్ట్రవ్యాప్తంగా బీ లిస్టులోని 3.54 లక్షల మంది పరిస్థితి అధోగతి
- అప్పుల పాలైన పేదలు.. ఒక్కొక్కరిపై రూ.25వేల వడ్డీ భారం



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'కుల వృత్తులకు జీవం పోయాలె.. గొల్ల కురుమల జీవితాలు మారాలె.. బతుకు దెరువుకు వలసెళ్లినోళ్లు వాపస్ రావాలె.. ఉన్న ఊళ్లెనే పని జేయాలె.. ఆర్థికంగా ఎదగాలె.. ఇంటిల్లిపాదీ మెతుకు తినాలె..' అని మాటలు చెప్పి 75 శాతం రాయితీపై గొర్రెల యూనిట్ పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. 'ఏ' లిస్టులో లబ్దిదారులకు కొంతమేరకు న్యాయం చేసింది. కానీ రెండేండ్ల క్రితం నగదు చెల్లించిన 'బీ' లిస్టులోని గొల్ల కురుమలకు తీరని అన్యాయం జరిగింది. ఒక్కరంటే ఒక్కరికి కూడా యూనిట్ మంజూరు చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 3,54,791 మంది గొల్ల, కురుమల సొసైటీ సభ్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఒక్కొక్కరు తమ వాటాధనంగా రూ. 43,750 చెల్లించారు. రెండేండ్లుగా తమకు రావాల్సిన రూ.1.75 లక్షల విలువైన ఒక్కో యూనిట్ (20 గొర్రెలు + 1 పొట్టేలు) కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ. రెండు లక్షలు ఈ పథకం దరఖాస్తుదారులకు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ మొన్నటి బడ్జెట్లో ఈ పథకం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదు. దీని మీద ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ స్కీంలో అవినీతి చోటు చేసుకున్నట్టు 'కాగ్' నివేదిక ఇవ్వడం, అప్పు చేసి డీడీలు తీసిన రూ. 43,750కి రెండేండ్లుగా వడ్డీ చెల్లించడం భారం కావడంతో లబ్దిదారులు డీడీలు వాపస్ తీసుకుంటున్నారు.

డీడీల వాపస్..

డీడీలను పశుసంవర్ధక శాఖ అధికారులు వెనక్కి ఇచ్చేస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేక దరఖాస్తును కూడా రూపొందించిన ప్రభుత్వం.. ఆ దరఖాస్తు పెట్టుకున్న గొల్లకుర్మల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. గత నెలరోజులుగా ఈ డీడీల వాపస్ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాల వారీగా డీడీలు వెనక్కు ఇచ్చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఫిబ్రవరి నుంచే దరఖాస్తుదారులు డీడీలు వెనక్కి తీసుకుంటున్నారు. జిల్లాలోని పెనుబల్లి మండలంలో ఒక్క కారాయిగూడెం లోనే 80 మంది నగదు వెనక్కు తీసుకున్నారు. కొన్ని జిల్లాల్లో వారం రోజుల కిందట వాపస్ ప్రక్రియ ప్రారంభించినట్టు పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం కింద ఇప్పటివరకు 4 లక్షల మందికి గొర్రెలు పంపిణీ చేశారు. మరో 3,37,816 మంది గొల్లకుర్మలకు రెండో విడతలో గొర్రెలు ఇవ్వాల్సి ఉండగా, గత ఎన్నికల కంటే ముందు సుమారు 80 వేల మంది రూ.43,750 చొప్పున డీడీలు తీసి ఎదురుచూస్తుండగా ప్రభుత్వం ఆకస్మికంగా డీడీలు వాపస్ చేస్తుండటం గమనార్హం. ఈ కారణంగా ఒక్కో దరఖాస్తుదారుపై రూ. 25 వేలకు పైగా వడ్డీ భారం పడుతోంది.

వెనక్కు ఇచ్చేయడంపై విమర్శలు..

వాస్తవానికి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రస్తావించింది. తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని కొనసాగిస్తామని, 90 రోజుల్లో రెండో విడత పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. కానీ దీనికి విరుద్ధంగా ప్రత్యేక దరఖాస్తు రూపొందించి మరీ గొల్లకుర్మలు కట్టిన డీడీలను వారికి వెనక్కు ఇచ్చేస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పశుసంవర్ధక శాఖ.. సీఎం దగ్గర ఉన్నా..

మంత్రివర్గ విస్తరణ జరగకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోనే పశుసంవర్ధక శాఖ ఉంది. అధికారులూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేకపోతున్నారని తెలిసింది. అసలు గొర్రెల పథకం గురించి చర్చ జరిగింది ఒక్కసారేనని అంటున్నారు. మూడు, నాలుగు నెలల క్రితం కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన అధికారులు ఈ పథకం విషయంలో అవినీతికి పాల్పడి ఏసీబీకి పట్టుపడడం కూడా ఈ స్కీం పై గొల్ల కురుమలకు విశ్వాసం సడలేలా చేసింది. గొర్రెల పంపిణీ స్కామ్‌లో రూ.2.10కోట్ల ప్రభుత్వ నిధులకు పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆరోపణలు రావడం, దీనికి సంబంధించి 10మంది అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. అయితే గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన ప్రస్తుత ప్రభుత్వం.. దానికి భిన్నంగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి.

నగదు వెనక్కి తీసుకున్నా లబ్ది చేకూర్చాలి..

- చింతలచెర్వు కోటేశ్వరరావు, తుషాకుల లింగయ్య, తెలంగాణ గొర్రెల, మేకల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ఆర్థిక ఇబ్బందులతో నగదు వెనక్కు తీసుకుంటున్న సభ్యులకు కూడా లబ్ది చేకూరేలా ప్రభుత్వం చూడాలి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలు సభ్యులందరికీ ఇవ్వాలి. గతంలో మాదిరి కాకుండా అవినీతికి తావు లేకుండా నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలి. డీడీలను వాపస్ చేయడాన్ని వెంటనే నిలిపివేసి ఈ పథకాన్ని కొనసాగిస్తారా లేదా అన్నదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

సర్క్యులర్‌కే పరిమితం కావొద్దు

- క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండాలి
- డీఈవో నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీ అమ్మకాలను నిషేధిస్తూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ డీఈవో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నేతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేవలం సర్క్యులర్‌కే పరిమితం కాకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. ప్రతియేటా ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో యూనిఫాం, స్టేషనరీ పేరుతో కోట్ల రూపాయల దందా నడుస్తోందని, దీనికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే డీఈవో నిర్ణయమని హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి తెలిపారు. ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో వాళ్లు చెప్పిన దగ్గరే యూనిఫామ్స్, బుక్స్ కొనుక్కోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావొద్దని, ఇలాంటి వాటిపై అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న తరుణంలో ప్రభుత్వం స్కూల్ ఫీజుల పెంపుపై ఎలాంటి నిర్ణయం ప్రకటించకముందే.. 10 నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచుతున్నారని చెప్పారు. ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తరపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ గమనం

ఉక్రెయిన్‌పై బైడెన్ నూతన విధానం ప్రపంచాన్ని 'కొత్త వాస్తవికత'లో ఉంచుతుంది

- న్యూయార్క్ టైమ్స్



ఉక్రేనియన్ దళాలు ఈ వారం రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని లక్ష్యాలపై అమెరికా అందించిన ఆయుధా లను ఉపయోగించే అవకాశముంది. వాటిని ఎక్కడ ఉపయోగించవచ్చనే దానిపై పరిమితులను అమెరికా సడలించినట్టు పాశ్చాత్య పత్రికలు రిపోర్ట్ చేస్తున్నాయి. అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ గతంలో "మూడవ ప్రపంచ యుద్ధం" నుంచి తప్పించుకోవడానికి ఉక్రెయిన్‌కు పంపిన అమెరికన్ ఆయుధాలను రష్యా భూభాగంగా భావించే వాటిని లక్ష్యంగా చేసుకోలేవని పేర్కొన్నాడు. రష్యా లోని బెల్గోరోడ్ ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న, ఈ నెలలో తీవ్రమైన పోరాటాన్ని చూసే ఖార్కోవ్ ప్రాంతానికి ప్రత్యక్ష ముప్పు కలిగించే ప్రత్యేక సైనిక లక్ష్యాలపై దాడి చేయడానికి అమెరికా ఉక్రెయిన్‌ను అనుమతిస్తుంది. రష్యన్ దళాలు ఈ ప్రాంతంలో గణనీయంగా పురోగమించాయి.

అణ్వాయుధ దేశంపై దాడులకు అధికారం ఇచ్చిన మొదటి అమెరికా అధ్యక్షుడిగా బైడెన్ కనిపిస్తారని వార్తాపత్రిక గురువారం పేర్కొంది. "ఇది ఒక కొత్త వాస్తవికత" అని ఒక సీనియర్ అమెరికా అధికారి న్యూయార్క్ టైమ్స్‌తో అన్నాడు. ఉక్రెయిన్ వివాదంలో బహుశా ఇది ఒక నూతన శకం. మే 15న జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఈ విషయంపై అధికారిక సిఫార్సులను అందించినప్పుడు అమెరికా అధ్యక్షుడు మొదట మార్పు చేయడానికి మొగ్గు చూపాడని, గత వారం చివరిలో బైడెన్ జాతీయ భద్రతా 'ప్రిన్సిపల్స్'ని కలిసి ఈ చర్య నష్టాలను చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోబడిందని అధికార వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ రాసింది.

ఈ విషయం గురించి రోజుల తరబడి కిందిస్థాయి అధికారులకు ఎటువంటి సమాచారం అందించలేదు. మంగళవారం మీడియా సమావేశంలో పెంటగాన్ అధికార ప్రతినిధి సబ్రీనా సింగ్ పాత విధానాన్ని సమర్థించింది. అప్పటికే డిఫెన్స్ సెక్రటరీ లాయిడ్ ఆస్టింగ్ సంబంధిత ఉత్తర్వులను జారీ చేశాడు. అయితే ఈ విషయాన్ని "ఎవరూ ఆమెకు చెప్పలేదు" అని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

మాస్కో దాని ప్రావిన్షియల్ రాజధానితో సహా బెల్గోరోడ్ ప్రాంతంపై నిరంతర ఉక్రేనియన్ షెల్లింగ్, డ్రోన్ దాడులకు ప్రతిస్పందనగా ఖార్కోవ్ ప్రాంతంలో దాడిని ప్రారంభించిందని చెప్పారు. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పరిస్థితిని వివరించడంలో పశ్చిమ దేశాలు ఆ భాగాన్ని విస్మరిస్తున్నాయని చెప్పాడు. రష్యాలో లోతుగా పాశ్చాత్య ఆయుధాలతో దాడులను చేస్తే సంఘర్షణ మరింతగా పెరుగుతుంది. ఈ స్థిరమైన పెరుగుదల తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు. ఐరోపాలో ఆ పరిణామాలు జరిగితే, వ్యూహాత్మక ఆయుధాలలో రష్యా సమానత్వాన్ని పరిగణనలోకి తీసుకుని అమెరికా ఎలా వ్యవహరిస్తుంది? అని పుతిన్ ప్రశ్నించాడు.

పాలస్తీనాను గుర్తించిన స్లోవేనియన్ ప్రభుత్వం

పాలస్తీనా దేశాన్ని గుర్తించే నిర్ణయాన్ని స్లోవేనియా ప్రభుత్వం గురువారం ఆమోదించిందని ప్రధాని రాబర్ట్ గోలోబ్ ప్రకటించాడు. స్పెయిన్, నార్వే, ఐర్లాండ్‌లతో పాటు అలా చేసిన నాల్గవ యూరోపియన్ దేశంగా స్లోవేనియా అవతరించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని దేశ పార్లమెంట్ తప్పనిసరిగా ఆమోదించాలి. అయితే 90 సీట్ల జాతీయ అసెంబ్లీలోని పార్టీలు ఏవీ వ్యతిరేకించనందున ఇది ఒక లాంఛనప్రాయంగా పరిగణిస్తారు. స్లోవేనియన్ పార్లమెంట్ సభ్యులు మంగళవారం ఓటు వేయనున్నట్లు పార్లమెంట్ స్పీకర్ ఉర్స్కా క్లాకోకర్ జుపాన్సిక్ ప్రకటించాడు.



"1967 నుంచి వున్న సరిహద్దుల లోపల పాలస్తీనా దేశాన్ని స్వతంత్ర, సార్వభౌమ రాజ్యంగా గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది లేదా భవిష్యత్తులో శాంతి ఒప్పందంలో పాల్గొనే పార్టీలు అంగీకరించే సరిహద్దులు గల పాలస్తీనా" అని గోలోబ్ విలేకరులతో అన్నాడు.

ఈ తీర్మానం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఉద్దేశించినది కాదని, ఇది "శాంతి సందేశం" అని ప్రధాని ఉద్ఘాటించాడు. పాలస్తీనా 'గుర్తింపు' ప్రశ్న గురువారం స్లోవేనియా ప్రభుత్వ ఎజెండాలో లేనప్పటికీ, గత కొన్ని రోజులుగా గజాన్ నగరమైన రఫాపై ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న ఘోరమైన దాడుల కారణంగా తాను వేగంగా నిర్ణయం తీసుకున్నట్లు గోలోబ్ చెప్పాడు. స్లోవేనియన్ ప్రెసిడెంట్ నటాసా పిర్క్ ముసార్, విదేశాంగ మంత్రి తంజా ఫాజోన్ ఈ నిర్ణయానికి మద్దతు తెలిపి మరిక ఆలస్యానికి "కారణం లేదు" అని చెప్పారు.

గత కొన్ని వారాలుగా ఇజ్రాయిలీ దాడుల ఫలితంగా పెరుగుతున్న మరణాల సంఖ్య కారణంగా ఇజ్రాయెల్ అధికారులు పాశ్చాత్య దేశాల మద్దతులో స్థిరమైన క్షీణతను చూశారు. గత ఏడాది అక్టోబరు 7న పాలస్తీనా మిలిటెంట్లు హమాస్‌పై ఆకస్మిక దాడి చేసి 1,100 మందిని చంపి, 200 మందికి పైగా బందీలుగా చేసిన తర్వాత ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించింది. పాలస్తీనా ఆరోగ్య అధికారుల ప్రకారం, ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న దాడులలో ఇప్పటివరకు కనీసం 36,224 మంది మరణించారు.

హైదరాబాద్‌లో స్టైల్ అప్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్ : ఆదిత్యా బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌లో భాగమైన 'స్టైల్ అప్' హైదరాబాద్‌లో 7వ స్టోర్‌ను ఏర్పాటు చేసింది. నల్లగండ్ల వద్ద కొత్తగా ప్రారంభించిన అపర్ణ నియో మాల్‌లో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఇది దేశంలో తమకు 30వ స్టోర్ అని వెల్లడించింది. 8,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త స్టోర్‌ను ఏర్పాటు చేశామని పాంటలూన్స్ సీఈఓ సంగీత పేర్కొన్నారు.

లావా నుంచి యువ 5జి స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ తయారీ బ్రాండ్ లావా మార్కెట్లోకి కొత్తగా యువ 5జి ఫోన్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ మేడ్ ఇన్ ఇండియా ఫోన్ ధరను రూ.9,499గా నిర్ణయించినట్లు తెలిపింది. 4.జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ సామర్థ్యంతో ఆవిష్కరించినట్లు పేర్కొంది. 128 జీబీ వేరియంట్ ధరను రూ.9,999గా ప్రకటించింది. 50ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరా, 8ఎంపీ సెల్ఫీ కెమెరా, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ దీని ప్రధాన ఫీచర్లుగా ఉన్నాయి. జూన్ 5 నుంచి అమెజాన్‌లో లభ్యం కానుందని తెలిపింది.

నేటినుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో శనివారం నుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి. అదేరోజు నుంచి జూనియర్ కాలేజీలకు కొత్త విద్యాసంవత్సరం (2024-25) ప్రారంభమవుతుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు శుక్రవారంతో వేసవి సెలవులు ముగిసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఇప్పటికే అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించింది.

జూన్ 7,8 తేదీల్లో హైదరాబాద్‌లో 'ప్రపంచ వరి' సదస్సు

- మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జూన్ 7,8 తేదీల్లో హైదరాబాద్ నగరంలో 'ప్రపంచ వరి' సదస్సు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యే ఈ సదస్సుకు సన్నాహాలు ముమ్మరం చేసినట్టు పేర్కొన్నారు. సదస్సు నిర్వాహకులు, అంతర్జాతీయ పంటల సంస్థ ఇంటర్నెషనల్ డైరెక్టర్ మెర్సీడేజ్ జోన్స్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అల్లాస్ జానయ్య శుక్రవారం సచివాలయంలో మంత్రి తుమ్మలతో సమావేశమయ్యారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా 150 మంది వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతోపాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, విత్తన కంపెనీల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, రైస్‌మిల్లర్లు తదితరులు పాల్గొంటారని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా తెలిపారు. ఏయే దేశాల్లో ఏరకం వరికి డిమాండ్ ఉన్నదో ఈ సదస్సులో తెలుసుకునేందుకే అత్యుత్తమ యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

ఉత్తమ పనితీరు కనబరిచిన విద్యాసంస్థల వివరాలు పంపాలి

- విద్యాశాఖను కోరిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పిల్లలు వేసవిలో విత్తనాలు సేకరించి, వాటిని రుతుపవనాల రాకకు ముందు నాటడంలో పిల్లలకు సహకరించి ఉత్తమ పనితీరు కనబరిచిన విద్యాసంస్థల వివ రాలు పంపించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కోరింది. ఆ కమిషన్ చైర్ పర్సన్ జె.శ్రీనివాసరావు పాఠశాల విద్యా కమిషనర్‌కు లేఖ రాశారు. జిల్లా కు 10 విద్యా సంస్థ లను ప్రశంసా పత్రంతో సత్కరించనున్నట్టు తెలిపారు. వేసవిలో పిల్లలు విత్తనాలను సేకరించి వాటిని పాఠశాలలో నాటడం ద్వారా పర్యావరణం పట్ల బాధ్యత కలిగిన వారిగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు.

పొత్తిళ్లలోని పసికందు మృతి

తల్లడిల్లిన తల్లి హృదయం

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన
- మెదక్ మాత శిశు ఆస్పత్రిలో ఘటన
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న పోలీసులు, సూపరింటెండెంట్



నవతెలంగాణ-మెదక్

తొమ్మిది నెలలు ఊపిరి బిగ పట్టుకొని ఎన్నో కలలతో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి ఆశలు ఆవిరయ్యాయి. తల్లి పొత్తిళ్లలో హాయిగా పడుకోవాల్సిన పసికందు బాహ్య ప్రపంచంలోకి వచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పసికందు మృతి చెందిందంటూ బాధిత కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం కుచన్‌పల్లి గ్రామానికి చెందిన నామ భవానీ.. మెదక్ పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ప్రభుత్వ ఆస్పత్రిలో మూడు రోజుల క్రితం ప్రసవించగా, మగ శిశువుకు జన్మనిచ్చింది. శుక్రవారం డిశ్చార్జి చేసి ఇంటికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో పసి బిడ్డకు వైద్య సిబ్బంది టీకా ఇచ్చినట్టు తెలిపారు. ఆ తర్వాత శిశువుకు ఇన్ఫెక్షన్ అయి మృతి చెందినట్టు చెప్పారు. పండంటి మగ శిశువు మృతి చెందడంతో తల్లి హృదయం తల్లడిల్లింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పసికందు మృతి చెందిందంటూ బాధిత కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట బైటాయించి ఆందోళన నిర్వహించారు. ఇందుకు కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.చంద్రశేఖర్, పట్టణ సీఐ పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. పసికందు మృతికి గల కారణాలపై విచారణ జరుపుతామని, ఈ ఘటనలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం జరిగినట్టు తేలితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దాంతో బాధితులు ఆందోళన విరమించారు.

టెస్కాబ్ చైర్మెన్ పదవికి రవీందర్‌రావు రాజీనామా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సహకార ఎపెక్స్ బ్యాంకు చైర్మెన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు కొండూరి రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం హైదరాబాద్ ఆబిడ్స్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈవిషయాన్ని వెల్లడించారు. తాము పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బ్యాంకులో ఎన్నో సంస్కరణలు చేపట్టామన్నారు. వ్యాపార రీత్యా రూ. 30 వేల కోట్ల వృద్ధిని సాధించామన్నారు. 33 లక్షల ఖాతాదారులతో ముందుకు సాగుతున్నదని తెలిపారు. అన్ని సహకార బ్యాంకులను కంప్యూటీకరణ చేసి, రాష్ట్ర ఎపెక్స్‌తో అనుసంధానం చేసినట్టు పేర్కొన్నారు. నిపుణుల సహకారంతో సైబర్ సెక్యూరిటీ విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా సహకార బ్యాంకుల్లో 3385 మంది సిబ్బందిని నియమించామన్నారు. వ్యాపార విస్తరణలో భాగంగా గోదాములు, పెట్రోల్ బంకులు, విత్తన శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. లోను రికవరీ వంద శాతం ఉందనీ, ఇది బ్యాంకు పురోగమనంలో మైలురాయి అన్నారు. కరోనా సమయంలోనూ పేదలకు సేవలు అందించామని గుర్తు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రిజర్వు బ్యాంకు నిబంధనమేరకే బ్యాంక్ ఎంపీగా రిటైర్డ్ అయిన వ్యక్తిని నియమించామన్నారు. వాణి బాల చేసిన రూ 200 కోట్ల కుంభకోణంలో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ఇవ్వాల్సిన వడ్డీ బకాయిలు ఇప్పటికీ రావడం లేదని వాపోయారు. సమావేశంలో కరీంనగర్ డీసీసీబీ చైర్మెన్ రమేష్, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, పలువురు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

మోజార్టీ ప్రజల అభిప్రాయం మేరకే అధికార చిహ్నం ఎంపిక

- మహేష్‌కుమార్ గౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోజార్టీ ప్రజల అభిప్రాయం మేరకే అధికార చిహ్నాన్ని ఎంపిక చేస్తామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ఎన్నికలకు ముందుగానే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని కవులు, కళాకారులు, ప్రజాసంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే తమ మ్యానిఫెస్టోలో పొందుపరించినట్టు తెలిపారు. ఆ ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి మల్లు రవి, టీపీసీసీ ఆదివాసీ సెల్ చైర్మెన్ బెల్లయ్య నాయక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాలు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆలోచనల ప్రకారం నిర్ణయం తీసుకోలేదనీ, ప్రజల నుంచి వచ్చిన అకాంక్ష మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సెంటిమెంట్ రాజేసేందుకు ఆంధ్ర అనే పదంపై విషం కక్కారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే దాన్ని ఆయన స్వలాభం కోసం వాడుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతి కార్యక్రమం, ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ చిహ్నంలో ఉద్యమకారులు అభిప్రాయం మేరకు అమరవీరుల స్థూపాన్ని పెడితే మీకున్న కడుపునొప్పి ఏంటని ప్రశ్నించారు. అమర వీరుల చిహ్నాన్ని ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.100 కోట్లు వెచ్చించి నిర్మించిన అమరవీరుల స్మారక భవనంలో ఒక్క అమరవీరుడి పేరైనా చెక్కించారా? అని ప్రశ్నించారు. అందరితో సంప్రదించి, అతి త్వరలో ప్రజల అకాంక్షలకు చిహ్నంగా తీసుకువస్తామన్నారు. 'చిన జీయర్ స్వామి ముందు సాగిలా పడినప్పుడు ఏ సెంటిమెంట్ గుర్తురా లేదా? అందేశ్రీ రాసిన గీతాన్ని తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన రామకృష్ణతో పాడించలేదా? అయినా కీరవాణితో పాడించాలనే ఆలోచన కాంగ్రెస్‌ది కాదు... అది అందే శ్రీ ఆలోచన. యాదగిరిగుట్టను యాదాద్రిగా మార్చిన ఆనందసాయి ఆంధ్రవాడు కాదా? రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మి, పుల్లెల గోపిచంద్ ఏ ప్రాంతానికి చెందిన వారు? వారిని బ్రాండ్ అంబాసిడర్‌లుగా నియమించలేదా? ఆంధ్ర బిర్యానీ అంటే పనికి రాదన్న కేసీఆర్ మంత్రి ఆర్‌కే రోజా ఇంటికెళ్లి తిన్నపుడు గుర్తుకు రాలేదా? కీరవాణి విషయంలో ఆస్కార్ గెలిచినప్పుడు మీరిద్దరూ కేసీఆర్, కేటీఆర్ ట్వీట్ చేయలేదా? శారద పీఠానికి తెలంగాణ భూములు ఇచ్చినపుడు మీకు గుర్తుకు రాలేదా? పెద్ద పెద్ద కాంట్రాక్టులు ఎవరికి ఇచ్చారు' వీటన్నింటికి బీఆర్ఎస్, బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌ను రక్షించేందుకు బీజేపీ తాపత్రయం

- కాళేశ్వరంపై సీబీఐ విచారణ అడగటంలో అంతర్యమిదే..: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మాజీ సీఎం కేసీఆర్ పేరు బయటకు రాకుండా ఆయన్ను రక్షించేందుకు బీజేపీ తాపత్రయ పడుతున్నదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. ఒకవైపు కాళేశ్వరంపై జ్యూడీషియల్ విచారణ జరుగుతుండగా, మరోవైపు ఆ పార్టీ సీబీఐ విచారణ అడుగుతన్నదని తెలిపారు. ఫోన్ ట్యాంపరింగ్ కేసు సీబీఐ అప్పగించాలంటూ బీజేపీ ఇందిరాపార్కు వద్ద మరో డ్రామాకు తెరలేపిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ ఆదివాసీ సెల్ చైర్మెన్ బెల్లయ్య నాయక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ ఎలా కొమ్ముకాసిందో అందరికీ తెలుసనన్నారు. అందుకు ప్రతిఫలంగా కేసిఆర్‌ను కాపాడేందుకు కమలనాథులు నిశ్చహించు కున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల పాలనలో కాళేశ్వరం మీద కేంద్ర బృందాలతో నివేదిక తెప్పించుకుంటున్నట్టు తెలిపారు. బీజేపీ ఇప్పటికే ఈడీ, ఐటీ, సీబీఐ కేసులు పెట్టించి పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నదని చెప్పారు. కేసిఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి రక్షించడం ఎవరి తరం కాదన్నారు. బీఎల్ సంతోష్ కుమార్‌ను ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలో ఇరికించారనీ, దాన్ని ఎందుకు బీజేపీ నేతలు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను బీజేపీ అనుబంధ సంస్థగా మార్చుకుంటున్నారని ఆరోపించారు.

బిజినెస్

2023-24లో జీడీపీ 8.2 శాతం వృద్ధి

- క్యూ4లో 7.8 శాతంగా నమోదు



న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగం పెరుగుదల, పెట్టుబడుల్లో స్తబ్దత, ప్రజల ఆదాయాలు పడిపోతున్నప్పటికీ ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆశ్చర్యకరంగా పరుగులు పెట్టింది. నిపుణుల అంచనాలు మించి గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 8.2 శాతం వృద్ధి చెందింది. 2022-23లోని 7 శాతంతో పోల్చితే మెరుగైన వృద్ధి చోటు చేసుకుందని శుక్రవారం గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర గణంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులకు గురైనప్పటికీ భారత్ మంచి జీడీపీని సాధించిందని తెలిపింది. తయారీ రంగం ప్రోత్సాహకర వృద్ధి నమోదు చేయడంతో మెరుగైన జీడీపీ గణాంకాలు సాధ్యమయ్యాయని పేర్కొంది.

2023-24లో తయారీ రంగం ఏకంగా 9.9 శాతం పెరిగింది. గనుల రంగం 7.4 శాతం, విద్యుత్ 7.5 శాతం, నిర్మాణ రంగం 9.9 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయని గణంకాల శాఖ వెల్లడించింది.

2023-24లో జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ 7.8 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఎన్ఎస్ఓ పేర్కొంది. ఆర్‌బీఐ అంచనా వేసిన 7 శాతం కంటే వృద్ధి ఎక్కువగా ఉండటం విశేషం. 2023-24లో వ్యవసాయ రంగం వృద్ధి 1.4 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం 4.7 శాతం వృద్ధిని కనబర్చింది.

ఏప్రిల్‌లో కీలక రంగాలు 6.2 శాతం వృద్ధి

ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో కీలక రంగాలు 6.2 శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విద్యుత్, నాచురల్ గ్యాస్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ, ముడి చమురు, సిమెంట్ తదితర ఎనిమిది కీలక రంగాలు మార్చిలో 6 శాతం పెరిగాయి. 2023 ఏప్రిల్‌లో ఈ రంగాల్లో 4.6 శాతం పెరుగుదల ఉంది.

క్లిక్స్ కాపిటల్ లాభాల్లో 125 శాతం వృద్ధి

హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ క్లిక్స్ కాపిటల్ 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 125 శాతం వృద్ధితో రూ.63 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ప్రకటించింది.

ఈ ఎంఎస్ఎంఈ రుణాలపై అధికంగా దృష్టి సారించే ఈ సంస్థ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) 31 శాతం పెరిగి రూ.5,872 కోట్లకు చేరింది. ఇది 2022-23లో రూ.4431 కోట్లుగా ఉంది. స్థూల నిరర్థక ఆస్తులు 2.48 శాతం నుంచి 1.91 శాతానికి దిగివచ్చినట్లు ఆ సంస్థ తెలిపింది.